పాఠకుల సేవలో నేటికి 15 సంవత్సరములు..
website : www.yagnopaveetham.com e-mail : yagnopaveetham@gmail.com



# యజ్ఞోపవీతం

బ్రాహ్మణ చైతన్య మాస పత్రిక

సంపాదకులు :
"సమాజ సేవారత్న" ఓరుగంటి మల్లిక్
విడిప్రతి : రూ. 15/-
జూన్ 2017 పేజీలు : 40 జీవితచందా : రూ. 2000/- వార్షికచందా : రూ 200/-




## ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పోరేషన్, గొల్లపూడి, అమరావతి నూతన భవనం ప్రారంభోత్సవ సందర్భంగా

వార్త లోపలి పేజీల్లో...



శ్రీ ఐ.వై.ఆర్. కృష్ణారావుగారు
బ్రాహ్మణ సంక్షేమ కార్పోరేషన్ చైర్మన్



శ్రీ చెంగవల్లి వెంకట్‌గారు
బ్రాహ్మణ సంక్షేమ కార్పోరేషన్ మేనేజింగ్ డైరెక్టర్



బ్రాహ్మణ సంక్షేమ కార్పోరేషన్ భవన్‌ను ప్రారంభిస్తున్న రాష్ట్ర నీటిపారుదల శాఖామాత్యులు శ్రీ దేవినేని ఉమ గారు



పుష్పగుచ్ఛం అందుకుంటున్న రాష్ట్ర దేవాదాయ శాఖమంత్రి శ్రీ పైడికొండల మాణిక్యాలరావుగారు



సృష్టి - 2017 బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఏపీ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ చైర్మన్ ఐ.వై.ఆర్. కృష్ణారావు, దేవాదాయశాఖామంత్రి పైడికొండల మాణిక్యాలరావు, సంక్షేమ సంఘం నేతలు



# యజ్ఞోపవీతం వివాహ బంధంలో ప్రకటన ఇచ్చుకోండి ! గృహస్థులు కండి !!



' యజ్ఞోపవీతం వివాహ బంధం ' అను పేరుతో ప్రత్యేక పేజీ ప్రతి నెలా ప్రచురించబడుతుంది. ఈ పేజీలో ఫోటోతో నెలకు రూ. 200/-లు, 6 నెలలకు రూ. 1000/- ఫోటో లేకుండా నెలకు రూ. 100/-లు చొప్పున 6 నెలలకు రూ. 500/- లు చెల్లించిన 6 నెలల పాటు ప్రచురించబడుతుంది. ఈ అద్భుత అవకాశాన్ని పెళ్ళి కావలసిన వధూవరులు వినియోగించుకోగలరు.

వివరాలకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం-523 316. ప్రకాశం జిల్లా. ఆంధ్రప్రదేశ్. సెల్ : 99662 50595 ను సంప్రదించవచ్చు.
పైకం M.O. / D.D. / చెక్కు / నెట్ ద్వారా పంపవచ్చు.

# బ్రాహ్మణ యువతకు / రిటైర్డ్ అయిన వారికి / పురోహితులకు యజ్ఞోపవీతం కల్పిస్తున్న అద్భుత ఆదాయ అవకాశం.

ఆశక్తి గలవారు తమ బయోడేటా, ఫోటోతో పంపండి.
బ్రాహ్మణ ప్రముఖులతో పరిచయం, మీకో గుర్తింపు కల్గించబడుతుంది.
తద్వారా మీకు ఆదాయ అవసరాలు ఏర్పడుతాయి. ఇంకెందుకు ఆలశ్యం, వెంటనే సంప్రదించండి.

వివరాలకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి,
మార్కాపురం-523 316. ప్రకాశం జిల్లా. ఆంధ్రప్రదేశ్.
సెల్ : 99662 50595 ను సంప్రదించవచ్చు.

## ఈ పత్రిక ముఖ్యోద్ధేశ్యం

పురాణ ఇతిహాసాలు వెల్లడించినట్లు బ్రాహ్మణుడు ఆదర్శవంతుడుగా ఉండాలి. అపుడే సమాజం బాగుంటుంది. "సర్వేజనా సుఖినోభవంతు" అని కోరుకునే బ్రాహ్మణుడు తాను ఆచరించాల్సిన బాధ్యతలను గుర్తుచేసి, తద్వారా సమాజంలో మంచి ఆదర్శవంతమైన మార్పు తేవడానికే ఈపత్రిక కృషిచేస్తుంది.

ఈ పత్రికలోని ప్రతి అంశం ప్రతి మనిషీ ఆచరిస్తే **"స్వర్గధామమే"** అవుతుంది.

**ఇది ఒక కులపత్రిక కాదు. ఇది ప్రజాహిత**

### యజ్ఞోపవీతం పత్రిక చందా వివరాలు

**వార్షిక చందా రు. 200/-**
**3సం॥లకు రు. 580/-**
**5సం॥లకు రు. 950/-**
**జీవితచందా రు. 2,000/-**

గమనిక:- పైకం యం.ఓ. లేదా ఆన్‌లైన్ ద్వారా పంపగలరు. చిరునామా :-యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి, మార్కాపురం- 523316కు పంపండి.

S.B.I.ఆన్‌లైన్‌లో నగదుగా చెల్లించేవారు అదనంగా రు.50/- చెల్లించవలెను. S.B.I.Online A/C No: నెం:30186257961 For NETT BANKING I.F.S.Code: S.B.I.N0012918

SYNDICATE BANK.Online A/C No: నెం:36673070001720, I.F.S.Code: Sy.NB.00013667,నెట్‌బ్యాంకింగ్/చెక్కుట్రాన్స్ఫర్ చేసేవారికి అదనపు ఖర్చులేదు.

డి.డి.లు యజ్ఞోపవీతం,మార్కాపురం పేరుతో పంపవచ్చు. యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా.

### ప్రతి బ్రాహ్మణుడిపై వున్న బాధ్యతలు :

1.దేశభక్తి
2.హిందుత్వం
3.ఆస్తికత్వం
4.సదాచారాల సంరక్షణ
5.వేదాల పరిరక్షణ
6.శీలత

ఇత్యాది గుణాలు కలిగి, సంఘంలో ఆదర్శపాత్రుడై వుండాలని 'యజ్ఞోపవీతం' అభిలషిస్తుంది.


### యజ్ఞోపవీతం పత్రిక ప్రకటనల టారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ పేజి కలర్ 220M.M.X163 M.M | =రు.10,000 |
| కవర్ కలర్ పేజి స్ట్రిప్ 33M.M.X163 M.M. | =రు. 2,000 |
| 2వ కవర్ పేజికలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 9,000 |
| 39వ కవర్ పేజి కలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 8,000 |
| హాఫ్ పేజి కలర్(39వపేజి) 110M.M X163 M.M | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) ఫుల్‌పేజి (220X163 M.M) | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) హాఫ్ పేజి (110X163 M.M) | = రు. 2,500 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) క్వార్టర్ పేజి (55X163 M.M) | = రు. 1,500 |

మినిమమ్ సైజు = రు.250,క్లాసిఫైడ్ మినిమమ్ = రు.100

ప్రతి నెలా ఆఖరువారంలో (ముందు నెలది) పత్రిక వెలువడును. పత్రికకు సంబంధించి ప్రకటనలు P.D.F లేదా COLADRA లో చేసి లేదా PAGEMAKER (6.5), ANU (7)లో C.D. ని 20వతేదీలోగా పంపాలి. C.D.తో పాటు D.D.లేదా CHEQUE ను 'యజ్ఞోప వీతం',మార్కాపురం పేరుతో పంపుతూ, కవర్‌పై యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం -523316చిరునామాకు పంపాలి.

మేనేజర్, యజ్ఞోపవీతం, పక్రటనల విభాగం.



ప్రారంభం: అక్టోబర్-2004

# యజ్ఞోపవీతం



5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా
సెల్: 9966250595, ఫ్యాక్స్: 08596-222325.




### గాయత్రి మంత్రం

ఓం భూర్భువ స్సువ: । ఓం తత్సవితు ర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి । ధియో యోన:ప్రచోదయాత్




సంపుటి : 15(9) జూన్ -2017 సంచిక : 3


నీవు ప్రచురించే పత్రిక చౌకబారుదికాక స్థిరమైనదిగా,ఉదాత్త మైనదిగా ఉండాలి. శాశ్వత మైన విలువలున్న రచనలు చేయగల రచయితలను సంపాదించాలి.అలాంటి వారిని సమీకరించు కోవాలి.(15-9-1895న బ్రహ్మవాదిన్ అనే ఆంగ్ల పత్రికలో మొదటి వాక్యమిది). అలసింగ పెరుమాళ్ ఆపత్రిక సంపాదకులు.సేవకు,వినమ్రతకు ప్రతిరూపమై విరాజిల్లిన అలసింగ ధన్యుడు.

*పత్రిక అంటే: ఇష్టదేవతగా ఉండాలి.-స్వామి వివేకానంద.*

## విషయసూచిక


| | |
|---|---|
| లేఖలు | : 4 |
| సంపాదకీయం | : 5 |
| ఆగష్టు నెల ముహూర్తాలు,పండుగలు,సెలవులు | : 6 |
| కార్పొరేషన్ వార్తలు | : 7,8 |
| బ్రాహ్మణజనాభా సర్వే ఎప్పటికి పూర్తయ్యేను? | : 9 |
| **ధారావాహికం:**బ్రాహ్మణౌన్నత్వము -శ్రీమేరికపూడి సీతాపతిరావు | : 10 |
| ఇద్మెడి చోద్యం? భద్రాద్రిలో రామనారాయణ గోల ఏమిటి? | : 11 |
| **ధారావాహికం:**ఉపనిష్కథలు -అమరుడెవరు? | : 12,13, |
| వార్తలు | : 14 |
| **ధారావాహికం:** వ్యక్తిత్వ వికాసం- సహనానికి సత్ఫలితం | : 15,16 |
| **ధారావాహికం:** ఆధ్యాత్మరామాయణం | : 17,18 |
| ఆఫీసు రాజకీయాలకు చాణక్యుడు చెప్పిన సూత్రాలు | : 19 |
| గోదావరిలో వేద పాఠశాల | : 20 |
| **ధారావాహికం:** వికాసమంత్రాలు-6 | : 21 |
| ధర్మసందేహాలకు సమాధానాలు | : 21 |
| లక్ష్మీగవ్వల గురించి తెలుసుకుందాం | : 22 |
| త్రిపురాంతక క్షేత్రంలో జరిగే పూజా కార్యక్రమ వివరాలు | : 23 |
| **ధారావాహికం:** రామాయణంలో వివిధ పాత్రలు- శ్రీలక్కరాజు | : 24 |
| పూజల్లో పుష్పాలు ఎందుకు వినియోగిస్తారు | : 25 |
| జపం అంటే ఏమిటి? అవి ఎన్ని రకాలు | : 26 |
| రోజూ ఉదయాన్నే ఈ నాలుగు పనులు చేస్తే విజయాలు మీ వెంటే. | : 27 |
| **ధారావాహికం:** పురాణ మీమాంస -శ్రీకప్పగంస్తుల | : 28 |
| **ధారావాహికం:** మహిళాపేజినిర్భయ చట్టం గురించి తెలుసుకుందాం | : 29 |
| **ధారావాహికం:** ఆరోగ్య యజ్ఞం-పచ్చని దంతాలు తెల్లగా మారేందుకు చిట్కాలు | : 30 |
| **ధారావాహికం:**విద్యా,ఉద్యోగ సమాచారం | : 31 |
| **ధారావాహికం:** చిన్నారుల పేజి-శివస్వామి పుణ్యగాథ | : 32,33 |
| జూన్ రాశిఫలాలు | : 34,35 |
| యజ్ఞోపవీతం-వివాహబంధం,వధూవరుల సమాచారం | : 36 |
| గుంటూరు వివాహ సమాచారం | : 37 |
| వార్తలు | : 38 |



email : yagnopaveetham@gmail.com
Website : www.yagnopaveetham.com

## మా స్వచ్ఛంద ప్రతినిధులు

శ్రీఏ.సుదర్శనరావు,మియాపూర్,హైదరాబాద్,సెల్: 8985748012.
శ్రీదోర్భాల కాశీనాథ్‌శర్మ,ఫత్తేనగర్,హైదరాబాద్,సెల్: 9441674418.
శ్రీకొండూరి వెంకట సుబ్రహ్మణ్యం,ఉండి,సెల్:9292659347,8816276614.
శ్రీచీమలమట్టి వెంకట సుబ్బారావు,ఒంగోలు, ఫోన్: 08592-237035.
శ్రీముప్పాళ్ళ శివప్రసాదరావు,నరసరావుపేట,సెల్:9247332807,08647-231580.
శ్రీ యం.సుబ్రహ్మణ్యశర్మ,రైల్వేకోడూరు,కడపజిల్లా,సెల్:7702632655.

### విలేకరులు

శ్రీ వంకా శ్రీహరిప్రసాదరావు,నెల్లూరు,సెల్: 8019979039.
శ్రీ గుదె అనంతరామయ్య,దుర్గి,గుంటూరుజిల్లా,సెల్: 9959147854.
శ్రీమతి కంభాలూరు వాణీమూర్తి(భాగ్యలక్ష్మి),సోమశిల,నెల్లూరుజిల్లా,
శ్రీ ద్వారకా శ్రీనివాస్,విజయనగరం,సెల్: 9849434509/7396560574.
శ్రీ కె.కృష్ణకిషోర్,ధర్మవరం,అనంతపురం జిల్లా,సెల్:9246865655.
శ్రీ నిట్టూరు జగదీష్‌బాబు,కానాల,కర్నూలుజిల్లా,సెల్:8978328266.
శ్రీవి.రమేష్‌శర్మ,విజయపురం,చిత్తూరుజిల్లా,సెల్:8096875111.
శ్రీసోమయాజుల రవీంద్రశర్మ,తోఫ్రాన్,మెదక్‌జిల్లా,సెల్:9440324181.
శ్రీలోకా రమేష్ చంద్ర,కనిగిరి,ప్రకాశంజిల్లా,సెల్: 9912309893.

**గమనిక:ప్రాతినిధ్యంలేనిప్రాంతాల్లో విలేకరులను తీసుకొనబడుతుంది. ఆసక్తి ఉన్నవారు సెల్:9966250595 ను సంప్రదించగలరు.2పాస్ పోర్టుసైజు ఫోటోలు,బయోడేటా, రూ.200/- పంపిన, వారికి ఐడెంటిటి కార్డు, ఒక బ్యానర్,రసీదు పుస్తకము పంపబడును. నియమితులైనవారు వార్తలుపంపుతూ,యజ్ఞోపవీతంపత్రిక చందాలు బుక్‌చేయ వచ్చును.**

### పాఠకులకు ముఖ్య గమనిక

యజ్ఞోపవీతం చందా చెల్లించడానికి లేదా యజ్ఞోపవీతం వారి వివాహబంధం పుస్తకము కొరకు లేదా సంధ్యావం దనం వి.సి.డి లేదా జాతకం, ఇతరత్రా పుస్తకాల కోసం మీరు డబ్బు పంపేవారు ఈ జాగ్రత్తలు గమనించగలరు-

**1.** మీకు స్టేట్‌బ్యాంకు లేదా ఇతర బ్యాంకుల్లో అకౌంట్ వుంటే దానిద్వారా మా అకౌంట్ యస్.బి.ఐ కి లేదా సిండికేట్ బ్యాంకు అకౌంట్‌కు మీచెక్కును ఆయా బ్యాంకుల్లో మా అకౌంట్‌నెంబరు వ్రాసి ఇస్తే మా అకౌంట్‌లో ఎలాంటి అదనపు ఖర్చులేకుండా ఎంతమొత్తమైతే అంతమొత్తం మాకు అందగలదు.

**2.** మీకు నెట్ బ్యాంకింగు సౌకర్యం వుంటే మా అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్‌కు ఎలాంటి అదనపు ఖర్చులేకుండా పంపవచ్చు.

**3.** నగదుగా బ్యాంకులో మా ఖాతాకు జమచేస్తే మీరు **బ్యాంకు సర్వీసు చార్జీలు రూ. 57.50అదనంగా చెల్లించాలి.** అలా చెల్లించక పోతే మీరు మాకు పంపే పైకంలో కట్ అవుతుంది. గమనించగలరు.

**4.** పోస్టాఫీసుద్వారా కూడా ఈ.యం.ఓ సదుపాయంతో కూడా పంప వచ్చు.

**5.** సిండికేట్‌బ్యాంకు మా అకౌంట్‌కు మీరు నేరుగా ఎలాంటి అదనపు ఖర్చు లేకుండా పైకం పంపవచ్చు.

***మరోముఖ్యవిషయం:*** మీరు బ్యాంకు లేదా యం.ఓ పంపగానే ఎందు కోసం పైకం పంపింది తెలుపుతూ సెల్**9966250595**కు మెసేజ్ పంపండి.మేము చెక్‌చేసి తిరిగి మీకు ఫోన్ చేసి కన్‌ఫర్మ్ చేయగలము.

– సంపాదకులు.

## లేఖలు

**య**జ్ఞోపవీతం సంపాదకులు అభినందనలు మేనెల యజ్ఞోపవీతం నేడే అందింది,(13-5-17) దీనిలో భౌద్ధావతారమును గురించి -బుద్ధుడు విష్ణువు అవతారమే. అయితే శాక్యవంశరాజైన శుద్ధోద నునకు మనోమాయకు పుట్టినవాడు. **బౌద్ధమతమును వ్యాపింపచేసిన బుద్ధుడితడే గాని, దశావతార బుద్ధుడితడు గాదు.** నామ(పేరు) **సామ్యాన్ని పేరు పోలికను బట్టి బౌద్ధం వ్యాపింపచేసిన బుద్ధుని దశావతార బుద్ధుడుగా భావిస్తున్నారు, ఇది సరికాదు.** పురాణాల ప్రకారం రాక్షసులు వేద మార్గాన్ననుసరిస్తూ యజ్ఞయాగాలాచరించి పుణ్యం సంపాదించినందువల్ల వాళ్లు దేవతలకు జయింపశక్యంకాని వాళ్ళయినారు. దేవతలు విష్ణువుతో మొరపెట్టుకొన్నారు.ఆయన ఓపని నేను సులభం చేస్తాను రాక్షసులను చంపటంలో సహకరి స్తాను బుద్ధుడుగా అవతరించి రాక్షసులకున్న వీరవిశ్వాసాన్ని పోగొట్టి నాస్తికత్వం వ్యాపింపచేస్తానన్నాడు.అన్నమాట ప్రకారం బుద్ధుడుగా జన్మించి రాక్షసులకు వేదాలమీదున్న నమ్మకాన్ని పోగొట్టి,నాస్తికం వ్యాపింపజేసి రాక్షసులను పాపాలు చేసి,వాళ్ల మరణం సులభం చేశాడు. ఇది పురాణాల కథ.**శాక్యబుద్ధుడి దశావతార బుద్ధుడికి సంబంధంలేదు.అమరకోశంలో అమరసింహుడు బుద్ధుడిని దశా వతారాల్లో పేర్కోలేదు.చాలామంది ఈవిషయం గ్రహించటం లేదు.**

***-మేరికపూడి సీతాపతిరావు. గుంటూరు.13-5-2015.***


**గమనిక:** యజ్ఞోపవీతం పత్రికపై మీ అభిప్రాయాలను ఒక పోస్టు కార్డుమీద అర్ధయ్యేలా వ్రాసి పంపండి.ప్రచురిస్తాం!
-సంపాదకులు

### యం.ఓ పంపే చందాదారులకు సులువైన మార్గం

మీరు పోస్టాఫీసులో ఈ.యం.ఓ పంపుతున్నారు. అలాగాక మీ ఊరిలోని పోస్టాఫీస్ **ఆన్‌లైన్** సదుపాయం వున్నవారు ఈ విధంగా చేయవచ్చు. **ఓరుగంటి అశ్వర్థ మల్లికార్జున్ పేరుతోగల పోస్టల్ సేవింగ్ ఖాతా నెం.3038427696,మార్కాపురం శాఖకు మీ ఊరి నుండి ఈ ఖాతాకు జమ చేయవచ్చును.** మీరు ఈ. యం.ఓ కు అయ్యే రూ.100/-లకు రూ.5/- పోస్టల్ కమీషన్ **ఖర్చు కూడా లేకుండా** నేరుగా మాఖాతాకు జమచేయవచ్చు. అయితే మీరు ఏరోజు, ఎంత మొత్తం, ఎందుకోసం జమచేసింది ***మాసెల్:9966 250 595/ 9440458966కు యస్.యమ్.యస్ తప్పక పంపాలి.*** అలాచేయలేని వారు పోస్టాఫీసులో **0.50** పైసల కార్డు తీసుకుని మీరు పైకం కట్టిన తేది, ఎందు కోసం, ఎంత మొత్తం పంపింది మా కార్యాలయానికి తప్పక తెలియపర్చాలి. ***అలా చేయకపోతే మాకు వివరాలు తెలియక మీరు కోరుకున్నది పంపడానికి వీలు పడదని గమనించగలరు.***

**యజ్ఞోపవీతం,శివాలయంవీధి, మార్కాపురం-523316,**
**ప్రకాశంజిల్లా,ఆంధ్రప్రదేశ్**

గాయత్రి యంత్రం






## సంపాదకీయం

# జూలు విదిల్చిన సింహం ఐ.వై.ఆర్ ప్రభుత్వంపై విమర్శ!

బ్రాహ్మణలకి ఓర్పు,నేర్పు,కరుణ,నిజాయితి,స్వామిభక్తి అన్యులకంటే ఎక్కువే. దీనికి ఉదాహరణ ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ ఐ.వై.ఆర్ .కృష్ణారావు. అందుకే ఆయన ఎంతో ఓర్పును ప్రదర్శిస్తూ,తనను నియమించిన తెలుగుదేశం పార్టీకి మరియు చంద్రబాబు పట్ల స్వామిభక్తి ప్రదర్శిస్తూ ఆయన ఏ సమావేశాల్లోనైనా తెలుగుదేశంపార్టీ పట్ల మన కర్తవ్యాన్ని ప్రభోధిస్తూ వచ్చారు.

బ్రాహ్మకార్పొరేషన్‌కు చంద్రబాబు నిధులు మంజూరు చేయడంపై తీవ్ర అసంతృప్తికి లోనైన ఐ.వై.ఆర్ ఒక్కసారిగా ఆయన జూలుని విదిల్చారు. ప్రభుత్వంపై విమర్శాస్త్రాలు సంధించారు. ఆయన సాక్షాత్తు రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి మాణిక్యాలరావు, నీటిపారుల శాఖామంత్రి దేవినేని ఉమా సమక్షంలో ఆయన విమర్శలు చేయడం టంగులూరి ప్రకాశంపంతులు బ్రిటీష్‌వారిని కాల్చురా అంటూ ఎదురొడ్డిన ధైర్యసాహసాలు కనిపించాయి. ఎందుకంటే అధికారపార్టీలోని ఒక కార్పొరేషన్ స్ధాయి నాయకుడు అదే ప్రభుత్వపై ఐ.వై.ఆర్ విమర్శలుఎందుకుచేశారా? అనేది అందరూ ఆలోచించాలి. తాను ప్రశాంతంగా ప్రభుత్వ సర్వీసును సమర్ధవంతంగా నిర్వహించిన ఒక ఐ.ఏ.యస్ స్ధాయి వ్యక్తి,తన సామాజికవర్గం వారికి సేవ చేయాలన్న తలంపుతో,ఎంతో ఉత్సాహంగా ఛైర్మన్ పదవి తీసుకున్నారు. ఛైర్మన్ పదవి చేజిక్కున్న వీరు డబ్బును దుబారా చేయకుండా అత్యంత పొదుపుతో,టెక్నాలజితో ఆన్‌లైన్ దరకాస్తుల ప్వీకరణ నుండి డబ్బును లబ్ధిదారునికి నేరుగా వారి వారి బ్యాంకు అకౌంట్లకు పంపడం వంటి సమర్ధవంతమైన,అభినందనీయంగా వ్యవహరిస్తున్నారు. బ్రాహమణ కార్పొరేషన్ పనితీరును గతంలో సాక్షాత్తు చంద్రబాబు,ఇపుడు దేవాదాయమంత్రి మాణిక్యాలరావు ప్రశంసించారు.

అయితే ...కార్పొరేషన్‌కు తగిన నిధులు రాల్చకపోవడంతో ఐ.వై.ఆర్.నిరాశకు గురయ్యారు.ఎన్నికలప్పుడు రూ.500కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానన్న చంద్రబాబు, ఇప్పటికి మూడేళ్ళయినా కేవలం రూ.150కోట్లను కూడా మంజూరుచేయలేదని,అన్యుల కార్పొరేషన్‌కు ఏడాదికి వెయ్యికోట్లు కేటాయించబడడం జరుగుతున్నదని ఐ.వై.ఆర్.ఆవేదన చెందుతున్నారు. అంతేకాదు తమ సామాజికవర్గంలోని వారికి చిన్నా చితకా నామినేట్ పోస్టులు కూడా చంద్రబాబు ఇవ్వలేదని ఆయన బాహాటంగానే ఆవేదన చెందారు. ఐ.వై.ఆర్. విమర్శించారని కాకుండా ఆయన ఆవేదనను చంద్రబాబు గుర్తించి తగిన నిధులు కార్పొరేషన్‌కు మంజూరుచేయగలిగితే తెలుగుదేశం ప్రభుత్వానికి ఈ సామాజిక వర్గ ఓట్లను ఎక్కువశాతం పొందగలరన్నది గుర్తించడం మంచిది.లేకపోతే. . ..ఇంతే సంగతులు.



- ఓరుగంటి మల్లిక్,
సంపాదకులు

సంపాదకీయంపై మీ అభిప్రాయాలు నిర్మోహమాటంగా తెలుపవచ్చు.email: yagnopaveetham@gmail.com



# ఆగష్టు ముహుర్తాలు,పండుగలు,

## ఆగష్టు నెల ముహూర్తాలు:-

3వతేది గురువారం శ్రావణ శుద్ధ ద్వాదశి మూల మేష లగ్నం రాత్రి 11.55ని॥లకు వివాహం.
4వ తేది శుక్రవారం శ్రావణ శుద్ధ ద్వాదశి మూల కన్య లగ్నం ఉద॥ 10గంటలకు వివాహం.వ్యాపార,గృహారంభం,గృహప్రవేశం.
5వతేది శనివారం శ్రావణ శుద్ధ చతుర్దశి ఉత్తరాషాఢ మేష రాత్రి.1148లకు వివాహం.
6వతేది ఆదివారం శ్రావణ పౌర్ణమి శ్రవణ మిధున లగ్నం తెల్లవారుజామున 4.05కు వివాహం.
7వతేది సోమవారం శ్రావణ పౌర్ణమి శ్రవణ కన్యలగ్నం ఉద॥ 9.48లకు వ్యాపారం,గృహారంభ:.
9వతేది బుధవారం శ్రావణ బహుళ తదియ శతభిషం మిధునలగ్నం తెల్ల॥ 3.54లకు వివాహం.
శ్రావణ బహుళ విదియ శతభిషం కన్యాలగ్నం ఉద॥ 9.40కి వివాహం,వ్యాపారం, గృహారంభం,గృహప్రవేశం
11వతేది శుక్రవారం శ్రావణ బహుళ చవితి ఉత్తరాభాద్ర మేష లగ్నం రాత్రి 11.24కు వివాహం.
శ్రావణ బహుళ పంచమి ఉత్తరాభాద్ర మిధున లగ్నం తెల్ల॥ 3.46కు వివాహం.
శ్రావణ బహుళ చవితి ఉత్తరాభాద్ర కన్యాలగ్నం ఉద॥ 9.33కు వ్యాపారం,గృహారంభం, గృహప్రవేశం
శ్రావణ బహుళ చవితి ఉత్తరాభాద్ర తులాలగ్నం మధ్యా॥ 12.24లకు వివాహం,గృహారంభం, గృహప్రవేశం
12వతేది శనివారం శ్రావణ బహుళ షష్ఠి రేవతి మేషం రాత్రి.11.20కి వివాహం.
శ్రావణ బహుళ షష్ఠి రేవతి మిధున లగ్నం తెల్ల॥ 3.42లకు వివాహం.
శ్రావణ బహుళ రేవతి తుల మధ్యా॥ 12.20కి వివాహం,గృహారంభం,గృహప్రవేశం.
13వతేది ఆదివారం శ్రావణ బహుళ సప్తమి అశ్వని మేషం లగ్నం రాత్రి.11.16కు వివాహం.
శ్రావణ బహుళ షష్ఠి అశ్వని తుల లగ్నం మధ్యా॥ 12.16కు గృహారంభం.
16వతేది బుధవారం శ్రావణ బహుళ దశమి రోహిణి మస్త్రష లగ్నం రాత్రి.11.04లకు వివాహం.
శ్రావణ బహుళ దశమి మృగశిర మిధున లగ్నం తెల్ల॥ 3.26కు వివాహం.
శ్రావణ బహుళ నవమి రోహిణీ కన్య లగ్నం ఉద॥ 9.13కు వివాహం,వ్యాపారం.
17వతేది గురువారం శ్రావణ బహుళ దశమి మృగశిర కన్య లగ్నం ఉద॥ +.09కి వివాహం,వ్యాపారం.
శ్రావణ బహుళ దశమి మృగశిర తుల లగ్నం మధ్యా॥ 12.01కి వివాహం.
18వతేదీ శుక్రవారం శ్రావణ బహుళ ద్వాదశి పునర్వసు మూష లగ్నం రాత్రి. 10.57కు వివాహం.
శ్రావణ బహుళ ద్వాదశి పునర్వసు మిధునలగ్నం తెల్ల॥ 3.18కి వివాహం.
19వతేదీ శనివారం శ్రావణ బహుళ త్రయోదశి పునర్వసు తులా లగ్నం ఉద॥ 11.53కి వివాహం.
బాద్రపదమాసం 22-8-2017 నుండి 20-9-2017వరకు
26వతేదీ శనివారం భాద్రపద శుద్ధ పంచమి చిత్తా కన్యాలగ్నం ఉద॥ 8.34కు వ్యాపారం,అన్న ప్రాసన.
31వతేదీ గురువారం భాద్రపద శుద్ధ దశమి మూలా మీన లగ్నం రాత్రి.7.43కు వ్యాపారం.

## ఆగష్టునెల పండుగలు,సెలవులు

**4వతేది వరలక్ష్మీవ్రతం** | **7వతేది శ్రావణ పౌర్ణమి**
**11వతేది సంకటహర చతుర్ధశి.** | **14వతేది శ్రీకృష్ణాష్టమి**

# ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పరేషన్ నూతన భవన ప్రారంభోత్సవం



బ్రాహ్మిణ్ కార్పొరేషన్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి దేవినేని ఉమా, కార్పొరేషన్ చైర్మన్ కృష్ణారావు

గొల్లపూడి: (అమరావతి) పేద బ్రాహ్మణుల సంక్షేమానికి ఏర్పాటైన ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంఘానికి ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్న తీరుపై కార్పొరేషన్ చైర్మన్ ఐ.వై.ఆర్.కృష్ణారావు తీవ్ర అసంతృప్తి చేశారు. కార్పొరేషన్‌కు ఈ ఏడాది కేటాయించిన నిధులు ఏమాత్రం సరిపోవని ఆయన వ్యాఖ్యానిచారు. **విజయవాడ లోని గొల్లపూడి ప్రాంతంతలో కొత్తగా నిర్మించిన బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయ భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్‌కు ఐదేళ్ళ కాలంలో రూ.500కోట్లు కేటాయిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలోనే పేర్కొన్నారని,మిగిలిన రెండేళ్ళ వ్యవధిలో రూ.350కోట్ల రూపాయల వరకు కేటాయించాల్సి వుండగా, ప్రభుత్వం ఈ ఏడాది రూ.75కోట్లను మాత్రమే కేటాయించిందని అన్నారు. ఆఖరి ఏడాదిలో ఎక్కువ నిధులిచ్చినా బ్రాహ్మణులకు అనుకున్నంత ప్రయోజనం చేకూరదన్నారు.** పథకాల కొనసాగింపు దశలో ఈ కేటాయింపులు సరిపోవని అన్నారు. ఈ ఏడాది కేటాయించిన రూ.75కోట్లకు తోడు మరో రూ.150కోట్లు ఆఖరి ఏడాది ఇంకొక రూ.150కోట్లు కేటాయింపులు జరిగితే అనుకున్న లక్ష్యాలు నెరవేరతాయని ఆయన అన్నారు.

**పొలిటికల్ మైలేజి రావడం లేదు:-** బ్రాహ్మణ కార్పొరేషన్ ఇచ్చిన నిధులకు పొలిటికల్ మైలేజి రావడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయని ,అందులో నిజం లేదన్నారు. **యం.యల్.ఏలు చెప్పినవారికి పథకాలు అందజేస్తే ప్రభుత్వానికి తాత్కాలికంగా కొంత పేరు రావచ్చుగానీ,అర్హులకే పథకాలను అందజేయడం వల్ల దీర్ఘకాలికంగా ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని అన్నారు. నామినేటెడ్ పదవుల విషయంలోనూ బ్రాహ్మణులకు న్యాయం జరుగలేదని కృష్ణారావు అన్నారు.** ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ పడే స్థాయి ఉన్నవారికే నామినేటెడ్ పదవులు ఇస్తే,బ్రాహ్మణులకు రాజకీయ అవకాశాలు దక్కేపరిస్థితి ఉండవని చెప్పారు.

**కార్పొరేషన్ పనితీరు భేష్:-** ప్రభుత్వ ఇచ్చే నిధులతో సంక్షేమ పథకాలు అమలు చేయడంలో బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ పనితీరును రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి మాణిక్యాలరావు ప్రశంసించారు.గొల్లపూడిలో నిర్మించిన బ్రాహ్మణ సంక్షేమ సంఘం నూతన భవనాలను మంత్రి మాణిక్యాలరావు,దేవినేని ఉమామహేశ్వరరావు ప్రారంభించారు. **ఈ సందర్భంగా జరిగిన సభలో మాణిక్యాలరావు మాట్లాడుతూ కాపు కార్పొరేషన్‌తో పాటే బ్రాహ్మణ కార్పొరేషన్ ప్రారంభమైనప్పటికీ దీని పనితీరు ఎంతో మెరుగ్గా ఉందన్నారు. కాపు కార్పొరేషన్ పథకాలలో లబ్దిదారులు జన్మభూమి కమిటీల చుట్టూ తిరగాల్సి వస్తుండగా,బ్రాహ్మణ కార్పొరేషన్ మాత్రం లబ్దిదారులను ఆన్‌లైన్ ద్వారా పారదర్శకంగా ఎంపిక చేస్తున్నారని ప్రశంసించారు.** ఆర్థిక ఇబ్బందులు కారణంగా ప్రభుత్వం నుంచి నిధుల విడుదలకు ఆలశ్యం కావచ్చుకానీ,బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మంత్రి దేవినేని ఉమా మాట్లాడుతూ చంద్రబాబు అమలు చేస్తున్న కార్యక్రమాలను అధికారులు ప్రజల్లోకి తీసుకెళ్ళాలని కోరారు.

## బ్రాహ్మణ యువతకు సృష్టి-2017 పథకం:-



సృష్టి–2017 బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఏపీ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ ఛైర్మన్ ఐవైఆర్ కృష్ణారావు, దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు, సంక్షేమ సంఘం నేతలు

బ్రాహ్మణ యువతను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని సంక్షేమ కార్పొరేషన్ కొత్తపథ కాన్ని ప్రారంభించింది. సృష్టి–2017 పేరుతో యువతలోని వినూత్న ఆలోచలను వెలిక తీయనున్నారు. కొత్త వ్యాపారాన్ని ప్రారంభించే అద్భుత ఆలోచన ఉండి ఆర్థిక అండదండలు కోరుకొనేవారు బ్రాహ్మణ కార్పొరేషన్ వెబ్‌సైట్‌లో లాగిన్ అయి, నిర్ణీత నమూనాలో ప్రతిపాదన సమర్పించాల్స ఉంటుంది. రాష్ట్రంలోని విజయవాడ, కర్నూలు, తిరుపతి, రాజమండ్రి, విశాఖపట్టణం కేంద్రాలలో ఏదో ఒక దానిని ఎంచుకోవాలి. ఏ.పి లో నివసిస్తున్న బ్రాహ్మణ కుటుంబాలలో 18ఏళ్లు నిండిన యువత దీనికి అర్హులని,. **మే 18వతేదీ నుంచి ప్రారంభమైన రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆగష్టు 1వతేదీ వరకు ఉంటుందని, నిపుణుల కమిటీ ఆగష్టు 25వతేదీవరకు విస్తృతంగా పరిశీలిస్తుంది. సెప్టెబరు 1నుంచి 15 వరకు యువత ఎంపిక చేసుకున్న కేంద్రాలలో వారి ఆలోచనల గురించి నిపుణుల కమిటీకి పూర్తి స్థాయిలో నివేదించాల్సి ఉంటుంది. వీటిలో అత్యుత్తమమైన ఆలో చనలను కార్పొరేషన్ నిపుణుల బృందం ఎంపికచేసి,వారికి ఆర్థికంగా,శిక్షణపరంగా నిర్వహణ విషయాల్లో సాంకేతికంగా పరిశోధనాపరంగా అవసరమైన అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తూ విజయవంతం అయ్యేందుకు అండగా నిలుస్తుంది.**

**మనిషి ఎప్పటికప్పుడు కొత్త విషయాలను నేర్చుకుంటూ ఉండాలి. అలా నేర్చుకోవాలనే తపన లేకపోవడం వృద్ధాప్యంతో సమానం.**

# జాట్లు,బ్రాహ్మణులకు రిజర్వేషన్లు కల్పించాలి.



ఢిల్లీ:అణగారిన వర్గాలకు రిజర్వేషన్ ఫలాలు పూర్తిస్థాయిలో అందినపుడే అంబేద్కర్ ఆశయాలు నెరవేరినట్లుగా భావించాలని కేంద్ర సామాజిక న్యాయం సాధికార శాఖ సహాయ మంత్రి రాందాస్ అధావలే పేర్కొన్నారు. దేశంలో రిజర్వేషన్లకోసం ఉద్యమిస్తున్న జాట్లు,పటీదార్లు,రాజ్‌పుట్‌లు,బ్రాహ్మణులకు రిజర్వేషన్లు కల్పించడానికి కేంద్రం చొరవ చూపాలన్నారు. అందుకు అనుగుణంగా రాజ్యాంగ సవరణకు ఉపక్రమించాలని ఆయన అభిప్రాయపడ్డారు.మే14వతేదీన ఢిల్లీలోని ఆంధ్రభవన్‌లో యస్.సి,యస్.టి ఉద్యోగుల సంక్షేమం కోసం ఏ.పిభవన్ ఉద్యోగుల సంఘం చేస్తున్న సేవలను శ్లాఘించారు. వివిధ రంగాలలో ప్రతిభ కనపర్చిన రచయిత తరెళ్ల వెంకటరత్నం,రైల్వే ఉద్యోగుల సంఘం డివిజనల్ కార్యదర్శి,వై.కొండలరావు సమాంతర బుక్ హౌస్ వ్యవస్థాపకులు యస్.వర్ణ కుమార్,నేషనల్ బుక్ ట్రస్టు ఆఫ్ ఇండియా తెలుగు సంపాదకులు పత్తిపాక మోహన్,గాయకుడు రంగాకృష్ణ తదితరులను ఈ సందర్భంగా రాంమ్‌దాస్ అధావలే సత్కరించారు.

# పల్స్ సర్వే ఆధారంగా పేద బ్రాహ్మణులకు సాయం



అమరావతి: పల్స్ సర్వేలో పేద బ్రాహ్మణులుగా గుర్తింపు పొందిన వారికి ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ ద్వారా ఆర్థిక సహాయం చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు కార్పొరేషన్ చైర్మన్ ఐ.వై.ఇర్.కృష్ణారావు తెలిపారు.రాష్ట్రంలో పేద బ్రాహ్మణులులను గుర్తించేందుకు ప్రత్యేకంగా బ్రాహ్మణ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సర్వే కార్యక్రమం జరుగుతుంద,అది పూర్తవ్వగానే సర్వే ప్రాతిపదికగా కార్యక్రమాలు నిర్వహించాలని అనుకుంటున్నామన్నారు.



# ఆంధ్రప్రదేశ్ సచివాలాయానికి టంగుటూరి ప్రకాశం పంతులు పేరు పెట్టాలి

నెల్లూరులో ప్రకాశంపంతులు 60వ వర్ధంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అధ్యక్షులు వెల్లంచేటి చంద్రమౌళి నెల్లూరు నగరంలోని మద్రసు బస్టాండ్ వద్దనున్న ప్రకాశంపంతులు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సచివాలాయానికి “టంగుటూరి ప్రకాశం పంతులు” పేరు పెట్టాలని కోరారు.

## వేటపాలెంలో వైభవంగా శ్రీచెన్నకేశవస్వామి ఉత్సవం

స్థానిక శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి దేవస్థానంలో మేనెల 4వతేదీ నుండి 8వతేదీ వరకు శ్రీవైఖానస ఆగమం ప్రకారం పంచాగింనక దీక్షతో స్వామివారి ఉత్సవాలు ఆలయ అర్చకులు శ్రీనివాసుల హనుమాచార్యులు నారియణం అనంత పద్మనాభాచార్యుల ఆధ్వర్యంలో జరిగాయి.ఈ కార్యక్రమంలో స్వర్ణప్రయాగ రావు,(రిటైర్డ్ ఆర్.జె.డి),నాగరాజకుమారి దంపతులు, విశాఖపట్టణం స్టీలు ప్లాంటు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అయ్యగారి సుబ్రహ్మణ్యశర్మ,శోభారాణి దంపతులు కార్యక్రమాలు నిర్వహించారు.



# రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ సంఘ కార్యదర్శిగా ఇసుకపల్లి కామేశ్వరప్రసాద్

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఇటీవల జరిగిన ఎన్నికల్లో నెల్లూరుకు చెందిన ఇసుకపల్లి కామేశ్వరప్రసాద్‌నుఏకగ్రీవంగా ఎన్నికచేసినట్లు ప్రకటించారు. నెల్లూరుజిల్లాలోనే గాక రాష్ట్రంలోని బ్రాహ్మణుల సంక్షేమం కోసం,పేద బ్రాహ్మణులకు సహాయం చేయటం,ఇటీవల బ్రాహ్మణ కార్పొరేషన్ నుంచి లబ్దిదారులకు చేయూత చేయడంగా ఆయన కృషిచేస్తున్నారు.(వంకా శ్రీహరి ప్రసాదరావు)



# యం.సెట్‌లో ఐదవ ర్యాంకు లభించిన చి॥ ఫణిశ్రీలాస్య

నెల్లూరుకు చెందిన ప్రముఖ కార్డియాలజిస్టు కుమార్తె డా॥ఫణికృష్ణ కుమార్తె ఫణిశ్రీలాస్యకు ఇటీవల వెలువడిన యం.సెట్‌లో ఐదవర్యాంకు లభించింది. బ్రాహ్మణ ప్రముఖులు ఆ విద్యార్తిని అభినందించారు.




**విజ్ఞానం పెరిగేకొద్ది మన మెదళ్ళు పెరగాలి.**

# బ్రాహ్మణ జనాభా సర్వే ఎప్పటికి పూర్తయ్యేను?

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జనాభా సేకరణ ప్రారంభించి ఏడాదిపైగా అయ్యింది. ఇప్పటికి 13జిల్లాల్లో బ్రాహ్మణ జనాభా సర్వేకొరకు నాలుగు పేజీల ఫారం తయారు చేశారు. ఆఫారాలను జిల్లాల్లోని కార్పొరేషన్ కోఆర్డినేటర్లకు పంపించారు. 13.జిల్లాల్లో కేవలం 2జిల్లాల్లో కూడా ఈ సర్వే పూర్తికాలేదు. నియోజకవర్గ స్థాయిలో అప్పటికి కోఆర్డినేటర్లను నియమించని కారణంగా జిల్లా స్థాయి కోఆర్డినేటర్లు ప్రతి నియోజకవర్గంలో అక్కడ గల బ్రాహ్మణ సంఘాలవారికి,కొన్ని చోట్ల తెలుగుదేశంపార్టీకి చెందిన బ్రాహ్మణులకు అందజేశారు. అదేదో పార్టీ కార్యక్రమంగా బాధ్యత లేకుండా ఆ ఫారాలను కొన్నిచోట్ల ఇళ్ళకు పంపడం ,అవి తిరిగి కలెక్టు చేయని పరిస్థితి.మరికొన్ని చోట్ల కలెక్టుచేసి అవి కార్పొరేషన్‌కు అందజేయని పరిస్థితి. దీనికితోడు కార్పరేషన్‌వారు ఒక్కో ఇంటికి రూ.20/-వంతున ఇస్తామని ప్రచారం చేశారు. అవి కొందరికి పైకం ఇచ్చారు. కొందరు స్వచ్ఛంధంగా చేసి కార్పొరేషన్‌కు అప్పగించారు. కొన్ని చోట్ల ఆ ఫారాలు తిరిగి పంపలేదు. కార్పొరేషన్ ఈలోగా నియోజకవర్గ స్థాయిలో కోఆర్డినేటర్లను నియమించడంతో,గతంలో ఫారాలు తీసుకున్న వ్యక్తులు మన కెందుకులే అని వాటిని వదిలేసారు. ప్రకాశంజిల్లా మార్కాపురంకు చెందిన కాళంరాజు శ్యామసుందరరావు అనేవ్యక్తి గిద్దలూరు,యర్రగొండపాలెం, మార్కాపురం ఇన్‌చార్జి(అధికార పార్టీ) మాజీ యం.యల్.ఏల లేఖలను సేకరించి ఈ జనాభా ఫారాలను ఇవ్వమని కార్పొరేషన్ చైర్మన్ ఐ.వై.ఆర్.కృష్ణారావును కలిసి ఆయన ద్వారా ఆయన మూడు నియోజకవర్గాలకు జనాభాసర్వే చేయడానికి నియమితుడైనట్లు లేఖ తీసుకొని ఫారాలు మూడు నియోజకవర్గంలో ఆయనకు సంబంధించిన ఎయిడెడ్ పాఠశాలల వారిచేత (ఆయన ఎయిడెడ్ పాఠశాలల సంఘనాయకుడు)పంపిణీచేశారు. ఇంతవరకు వాటిని కార్పొరేషన్‌వారికి తిరిగి అందజేయలేదు. జిల్లా కోఆర్డినేటర్‌కు అందజేయలేదు.ఇది ఒక ఉదాహరణ మాత్రమే. ఇలా రాష్ట్రంలో అక్కడక్కడా జరిగింది. కొన్నిచోట్ల సర్వే చేసిన బ్రాహ్మణ సంఘాలవారు ప్రత్యర్థులకు సంబంధించిన వివరాలను సేకరించకుండా మమ అనిపించారు.ఇలా అయితే మన సర్వే పూర్తిగా జరిగేదెప్పుడు?

***సరైన జనాభా సర్వే పూర్తిఅయితే . . . .*** మన భవిష్యత్తుకు మార్గం సుగమమౌతుంది. మన జనాభా వివరాలు లేకపోతే మనవంతు జనాభాకు తగినట్లు నిధులను మనం పాలకుల్ని నిలదీసి అడగలేము. ఈ సర్వే వల్ల మన పరిస్థి ,దారిద్రరేఖకు దిగువ ఉండేవారు ఎందరు అనే డేటా కూడా లభిస్తుంది. ఇప్పటి వరకు మన కార్పొరేషన్ ద్వారా లబ్ధి పొందారా? పొందలేదా? కార్పొరేషన్ ద్వారా వారు పొందాలనుకుంటున్న సహాయం వివరాలన్నీ అందులో పొందుపర్చబడ్డాయి. కనుక ఈ జనాభా పూర్తి అయితేగానీ మన భవితవ్యం తెలియదు. దీనిమీద కార్పొరేషన్ కూడా తగు శ్రద్ధ వహించడంలేదనే చెప్పక తప్పదు. టెక్నికల్‌గా డేటాను ఇంటింటికి వెళ్ళిసేకరించేందుకు ప్రయివేట్ సంస్థకు అప్పగించి మూడునెలలలోగా పూర్తిచేయించగలిగితే మనం వచ్చే బడ్జెట్‌లో మన జనాభా దామాషా ప్రకారం నిధులు అడిగేందుకు అవకాశం ఏర్పడుతుంది. అ విషయంలో కార్పొరేషన్ అధికారులు తగు శ్రద్ధ వహించాలని మనవి చేస్తున్నాం.


కార్పొరేషన్ నుండి లబ్ది పొందడానికి అనేకమంది అర్హత ఉన్నవారే కాదు అర్హతలేనివారు కూడా వెంపర్లాడుతున్నారు. మన కనీస బాధ్యత మన డేటా ఇవ్వడం అనేది ఎవరూ శ్రద్ధకనపర్చకపోవడం శోచనీయం. కార్పొరేషన్‌లో అబ్ది పొందుతున్నవారు కశ్యప,భారతి,గాయత్రి,చాణిక్య పథకాలు పొందినవారు కూడా సభ్యత్వం రూ.600/- తీసుకోవడానికి మన సంస్థకు మనం కాపాడుకోవాలని కోరుకోకుండా ఇదేదో తమకు ఇబ్బందిగా బాధపడేవారున్నారు. ఇంతటి దౌర్భాగ్యంలో చాలామందే ఉన్నారు. దీనికి సిగ్గుపడాల్సి వస్తుంది. ఒక సంస్థను నిలబడితే తమబోటివారికి మరికొంతమందికి సహాయపడటానికి ఉపయోగపడుతుందని గుర్తించలేకపోవడం చాలా బాధనిపిస్తుంది. మనం ఎలా ఎదగాలను కుంటామో, మన సంస్థ కూడా ఎదిగితే సంఘంలో సంస్థ గౌరవం లభించడమేకాదు, మనం కూడా గౌరవింపబడతాం అన్నది మనం గుర్తించాలి సోదరా!

**యజ్ఞోపవీతం వివాహబంధం-5 అతిత్వరలో విడుదల కానున్నది.**

మీ అబ్బాయి / అమ్మాయి పేరు ను నమోదు చేసుకోవడానికి కేవలం మార్చి నెలాఖరులోగా కలదు. **ఈ పుస్తకంలోని ఆఖరు పేజీలోని కూపన్ పూర్తిచేసి,రూ.100/-పంపితే ప్రచురించబడుతుంది.** కవర్‌పై యజ్ఞోపవీతం వివాహబంధం-5 కొరకు కేరాఫ్ యజ్ఞోపవీతం,5/51,శివాలయంవీధి,మార్కాపురం-523316కు పంపగలరు



# బ్రాహ్మణౌన్నత్యము

రచన:- శ్రీ మేరికపూడి
సీతాపతిరావు,గుంటూరు

***యజ్ఞోపవీతం పాఠకులకు అభివాదములు!ఇది బ్రాహ్మణులకు సంబంధించిన పత్రిక గనుక మనకు సంబంధించిన విషయాలనే చర్చిద్దాం! మన విధులు,బాధ్యతలు, మన గొప్పదనాన్ని వివరించే విషయాల ప్రస్తావన ధారావాహికంగా "బ్రాహ్మణౌ న్నత్యము"పేరుతో వెలువడుతుంది.నాకీ అవకాశానికి స్ధానం కల్పిస్తున్న శ్రీయుతులు ఓరుగంటి మల్లిక్‌గారికి కృతజ్ఞతాపూర్వక అభినందలు తెలుపుకుంటున్నాను.( బ్రాహ్మణౌన్నత్యము పేరుతో ఒక ధారావాహికాన్ని వ్రాయమని కోరిన తోడనే శ్రీసీతాపతి రావుగారు స్పంధించి మన"యజ్ఞోపవీతం"పత్రికకు ఈ ధారావాహికాన్ని అందజేస్తున్నందుకు ధన్యవాదాలు!-సంపాదకులు)***

ఈశీర్షిక చూచిన వారికి ఎవరికీ లేని ఔన్నత్యము బ్రాహ్మణులకే ఏల? అని అనుమానం వస్తుంది. ఉన్న బాధ్యతలు సరిగా నిర్వహించి సంఘానికి మేలు చేస్తూ మంచి కోసం పాటు పడేవాళ్లకెప్పుడూ ఔన్నత్యం సహజంగానే అభిస్తుంది. ఈ బాధ్యత బ్రాహ్మణులకున్నది గాన, వాళ్ళు వాళ్ల బాధ్యత సక్రమంగా నిర్వహించి తోటివారికి మేలు చేస్తే వాళ్లకు ఔన్నత్యం కలగడం సహజం.

శృతిస్మృతులు బ్రాహ్మణులు ఆరు బాధ్యతలు నిర్వహించవలెనని వివరిస్తున్నది. ***అవి.1.వేదాధ్యయనం-వేదం చదువుట,2. వేదమును ఇతర బ్రాహ్మణులకు నేర్పుట.3.యాగములు చేయుట ,4.అధికారమున్న ఇతరులచేత యగములు చేయుట,5.దానము తీసుకొనుట.6.దానము చేయుట.*** ఇవన్నీ ఈనాటి బ్రాహ్మణులు చేయగలుగుతున్నారా? లేదనే చెప్పాలి. అయినా నియతంగా సంధ్యావందనం చేస్తే ఈ ఆరు పనులు చేసినట్లే.ఈకాలంలో పిల్లలకు వేదం చెప్పించటం సుకరమైన పనిగాదు.అయినా వేద పాఠశాలలు స్ధాపించి వాటిలో కొందరయినా వేదాధ్యయనం చేయ డానికి అవకాశం కల్పించిన వారు అభినందనీయులు.ఇక యజ్ఞ యాగాల సంగతి అంతగా చెప్పనవసరం లేదు. దానాల సంగతి గేడా అటువంటిదేగాని దానాలు తీసుకోవటానికి చాలామంది ఉంటున్నారు. ఇక దానం చేయటానికి, దాని అవసరం అంతగా కనిపించదు. బ్రాహ్మణుల అధికారాలు వాటి నిర్వహణాబాధ్యతలు చూచాము. ఇంక సంధ్యావందనం విషయం చూద్దాం!

***సంధ్యావందనం***

ఒకమాటలో చెప్పాలంటే సంధ్యావందనం చేయని బ్రాహ్మణుడు ఏపని చేయటానికి అర్హుడుకాడు. మొగమొటం లేకుండా చెప్పుకొవాలంటే ఈనాడు సమాజానికి ఆదర్శప్రాయులైన అర్చకులు,పురోహితులు ఎంతమంది సంధ్యావందనం చేస్తున్నారంటే సమాధానం చెప్పగలిగేది గాదు. మరోమాటు సంధ్యావందనం కేవలం ఒక శాఖకే సంబంధించినది.మాకు దానితో పని లేదు అని భావించే శాఖీయులు కొందరున్నారు. ఇది కేవలం అజ్ఞానం. బ్రాహ్మణుడుగా పుట్టి ఉపనయనమైన తరువాత తుదిశ్వాస వదలే వరకు సంధ్యనిత్య కర్మ. పురుడు, సూతకాల్లో కూడా అర్ఘ్యప్రదాన పర్యంతం నియతంగా సంధ్యావందం చేయాలని విధి.దీనిని బట్టి సంధ్యప్రాధాన్యం గ్రహించాలి.

ఉపనయనం,**"గర్భాష్టమేషు ఉపనయీత"** పిల్లవాడు తల్లి కడుపులో పెరిగే తొమ్మిది నెలలు కలుపుకొని ఎనిమిదవ యేడు వచ్చేటప్పటికి అంటే 7సంవత్సరాల 3నెలలు నిండితే ఉపనయనం చేయాలి. ముహుర్తాలు కుదరకనో,పరిస్ధితులు అనకూలించక పోతే10ఏళ్లలోపు,10వ ఏట నయినా ఉపనయనం చేయాలి. ఉపనయనం దగ్గర నుంచి ప్రతిదినం మూడు సంధ్యలు చేయాలి. కాలానుగుణంగా వీలుకాదనుకొంటే ఉదయం,సాయంత్రం నియతంగా సంధ్యవార్చాలి. అనారోగ్యం వచ్చి గాని,పిచ్చి ఎత్తిగాని 14దినాలు సంధ్యావందనం మానితే తిరిగి ఉపనయనం చేసుకొంటేగాని సంధ్యార్హత లేదన్నారంటే సంధ్యప్రాధాన్యం ఎంతో గ్రహించవచ్చు. 15,20నిముషాల్లో సంధ్య ముగించవచ్చు. సమయం లేదు.తీరదు అనటం తప్పించుకొనే మాట. అన్నం తినటం ఎంత ముఖ్యమో సంధ్య అంత ముఖ్యమని భావించాలి.గాయత్రి జపించని, సంధ్య వార్చని బ్రాహ్మణుడు దేనికీ కొరగాడు. వాని శరీరం ప్రాణం లేని కట్టెతో సమానం.

ఉదయ సంధ్య చుక్కలు కనిపిచేటప్పుడు ముఖ్యం. నక్షత్రాలు లేని సమయం మధ్యమం,సూర్యోదయం తరువాత అధమం.సాయం సంధ్య సూర్యుడు ఎర్రబడి అస్తమిస్తున్నప్పుడు ముఖ్యం .సూర్యుడు అస్తమించి నక్షత్రాలు లేనప్పుడు మధ్యమం.నక్షత్రాలు ఉదయించిన తరువాత అధమం. ఏదైనా సంధ్య చేసి తీరాలి. మానరాదు. **"అర్ఘ్యం సంధ్యకిదిప్రాణం"** ఉదయం సూర్యున కెదురుగా తూర్పుకు తిరిగి నిలబడి మంత్రవ చదువుతూ వంగి నీళ్లలో సమర్పించాలి.సాయంకాలం సూర్యుడి కెదురుగా పడమటికి తిరిగి కూర్చొని వదలాలి. మధ్యాహ్నం నిలబడి వదలాలి. అర్ఘ్య ప్రదానం ఏసేటప్పుడు బొటనవ్రేలు మిగిలిన వ్రేళ్ళతో కలవకూడదు.అట్లా కలిస్తే ఆ అర్ఘ్యంలో నీళ్లు నెత్తురుతో సమానమవుతుంది. జపం ఉదయం సూర్యునికి ఎదురుగా నిలబడి జపించాలి. సాయంకాలం కూర్చొని ఉత్తరపు దిక్కుకు తిరిగి జపించాలి. మధ్యాహ్నం కూర్చొని గాని నిలబడి గాని జపించవచ్చు. చంద్రుడిని వెనుక ఉంచుకొని జపించగూడదు.గనుక ఉత్తరం తిరగాలి. సంధ్యలో అర్ఘ్యం జపం- వీటికి సంబంధించిన ముఖ్య విషయాలివి. అర్ఘ్యంలో **"వరేణ్యం"**ని మాత్రమే చెప్పాలి.జపంలో **"వరేణియం"**అని చెప్పాలి.మిగిలిన విషయాలు పెద్దలనడిగి గ్రహించటం మంచిది.**ఇంకా వుంది. ..మిత్రమా!**

# ఇదెక్కడి చోద్యం! భద్రాద్రిలో ఈ రామనారాయణ గోల ఏమిటి?
# అద్వైతం నుండి వైష్ణవం వైపుకు భద్రాద్రిరాముడ్ని మార్చుతున్న వైనం!

మన చాంథసం వల్ల మనం హిందుత్వాన్నే కోల్పోతున్నాం. బ్రాహ్మణ మేథస్సు **"చెట్టుపైకెక్కి చెట్టుకొమ్మపై కూర్చొని,ఆ కొమ్మనే నరుక్కున్న కథ"** అందరికీ తెలిసిందే? ఇలా తగలడింది హిందువుల పరిస్థితి. మనందరికీ ఒక పంచాంగ ప్రమాణంలేదు. ఒకరి పెద్దరికం మీద గౌరవం లేదు. సామాన్యుడు కూడా ఛీ అనుకునేలా మన పండుగలు ఒకరు తిథి మొదలంటారు,మరొకరు తిథి అంతమే ప్రామాణి కం అంటాడు. ఒకడు సూర్య సిద్ధాంతం అంటాడు. మరొకడు చంద్ర సిద్ధాంతం ప్రామాణికం అంటాడు. ఒకరి పంచాంగా న్ని మరొకడు కరెక్టుగా ఉందనే వారు లేరు. అందుకే బ్రాహ్మణులే వ్రాసే పంచాంగం,వారి చేతుల నుండి అన్యుల చేతుల్లోకి పోయింది. దీనివల్ల మనస్థానాన్ని మనమే కోల్పోతున్నాం. అందరూ ఒకచోట చేరి ఒకే విధానం అవలంభించే స్థితి ఎపుడు కలుగుతుందో?

దీనికితోడు .. . భద్రాద్రిలో శ్రీరామచంద్రుడ్ని విష్ణువు అవతారంగా భావిస్తున్నారు. దీనిలో సందేహం లేదు. అయితే అనాదిగా ఉన్న శ్రీరామచంద్రుని నామాన్ని **"నారాయణ"**పదాన్ని చేర్చి వివాదాంశంగా చేస్తున్నారు. ఇపుడు అక్కడ పనిచేస్తున్న అర్చకస్వాములు "శంకర భగవత్పాదులవారు రచించిన **"వామాంకస్థిత జానకీ పరిలసత్ కోదండదండం కరే"** అన్న శ్లోకాన్ని (ఇది భద్రాద్రి రామునకు అనాదిగా ప్రమాణంగా స్వీకరించబడేది. దానిని నేడు **"రామనారాయణుడంటే..."** ఒక శ్లోకం వ్రాసి ప్రచిరం చేయడం ఎంతవరకు సబబు? దేవాలయాన్ని పూర్తిగా వైష్ణవ వ్యవస్థ చేయాలని కొందరు ప్రయత్నాలు చేస్తున్నారు. రామ శబ్దంలోని **"రా"**నారాయణాషాకరితో జీవాక్షరము (రాజీవము-త్యాగరాజకీర్తన),**"మ"** అనేది శివపంచాక్షరిలో జీవాక్షరం(శ్లో॥ నారాయణాష్టాక్షరి శివపంచాక్షరే తథా, సార్ధకార్ణ ద్వయం ప్రాప్య రామ ఇత్యక్షరద్వయం,గృహీత్వా రామనామైవం వసిష్ఠ: దత్తవానితి" తస్మా ద్రామ: హరిహరోభయాత్మక ఇతి స్పష్టమ్) కాన అట్టి శివతత్వాన్ని మరుగుపరచాలంటే ప్రక్కన నారాయణ శబ్ధం ఉంచారు. రాముని దశరథరాముడే కాదనాలని వారు నిశ్చయించారు.

భద్రాద్రికి సీతారామ కల్యాణం జగద్విఖ్యాతం, ముఖ్యం కాబట్టి దానిని మార్చటానికి పూనుకున్నారు. ఆది నుంచి రామునకు వసిష్ఠ గోత్రం,నాభాగ,ఆజ,దశరథ ప్రవర,సీతకు గౌతమ గోత్రం-స్వర్ణరోమ,హ్రస్వరోమ,జనక ప్రవర చెప్పబడేది. దానిని మార్చి రామునకు అచ్యుతగోత్రం-పరబ్రహ్మ వాసుదేవ ప్రవర, సీతకు సౌభాగ్య గోత్రం-చెప్పనింభించారు.అభిషేకంలో రామోపనిషత్తులను తీసేస,పంచసూక్తము చెప్పనారంభియారు. గతంలో శ్రీరామచంద్రస్వామినే వరాయ అని ఉండేదానిని తీసేసి,**"రామ నారాయణ స్వామినే వరాయ"**అనడం ఆరంభించారు.(ఇది ఇటీవల టి.వీలలో చూపించిన శ్రీరామకళ్యాణంలో చాడవచ్చు).

**"ఇయం సీతా మమ సుతా"**అనే శ్లోకం చెప్పటం అనవాయితీ. జనకుని గోత్రప్రవరలు తీసేసారు.**"యస్యావతార దీవసే తస్య కల్యాణ మాచరేత్"**అని పాంచరాత్ర ఆగమం చెప్తోంది. గతంలో మన శుభలేఖల్లో వ్రాసేవారు అది దశరధసుతునిది అవుతోంది.కాన దానిని కూడా తీసేసి,నాలుగ చేతులతో దర్శనమిచ్చుట వలన **"రామనారాయణుడు'** అనాలని వివరణ ఆరంభించారు. అది అసంగతం.వారి ఆగమం ప్రకారమే నారాయణునకు కుడిచేత చక్రం ఉండాలి. కాని భద్రాద్రి రామునకు కుడిచేతిలో శంఖం ఉంటుంది. ఇది రాముని రూపమే. **"శంఖ చక్రధను ర్బాణ సీతాలక్ష్మ సంయుత:। నివస త్వం రఘుశ్రేష్ఠ: మమ మూర్ఙని"**అని భద్రుని కోరిక.రఘుశ్రేష్ఠునిగానే కోరాడు.పాంచరాత్రాగమం శ్రీరామమూర్తి ని నిర్ణయం**"కుఞ్చతే నాఙ్ఞినా స్తోకం శిర శార్ఙ్గధనుర్ధరం। అపరాభ్యాం హస్తాభ్యాం శంఖచక్రం చధారయేత్"** పద్మసంహిత పేర్కొన్నది. రామ పంచాయతనంగా గ్రహించాలి తప్ప దానికి నారాయణ శబ్ధం వాడటం అజ్ఞానమూలకం.అందుకే ఆలయ రామకోటి స్థూపంపై దేవనాగరి లిపిలో ఉన్న **"సీతారామ రమేశ రామ మహిత జ్ఞాన స్వరూప ప్రభో"**అన్నదానిని **"సీతారామ రమేశరామ చిన్మయ హరే శ్రీరామ నారామణ"**అని మార్చి చూపుతున్నారు.గణభంగం అవటం కూడా గుర్తించుట లేదు. కుడ్యచిత్రా లు రామనారాయణ చరిత్రగా మార్చేశారు.ఇటీవల ఆలయం మార్చేయా లనే ఆలోచనకు చిన్నజియ్యర్‌స్వామి తలపెట్టారు. ఇలా అద్వైతమత ద్వేషంతో జరుగుతున్న కుతంత్రో క్షేత్ర నామ రూపాలు పూర్తిగా మారి పోయే లోపలే మనం ఇహనైనా కళ్ళుతెరచి భద్రాద్రిరాముడ్ని భద్రాద్రి రాముడిగానే ఉంచుదాం. అనాది ఆచారాలు,సాంప్రదాయలు,శ్లోకపఠనాలు మార్చకుండా మనం ఉద్యమిద్దాం.

**శైవం,వైష్ణవం అద్వైతద్వేషాలు ఇవన్నీ మనకు అవసరమా?** హిందువు హిందువును గౌరవించుకోలేని స్థితి ఏర్పడ బట్టే అన్యమతాలు వ్యాప్తి చెందుతున్నాయి. ఈ పేరు రామనారాయణ శబ్ధాన్ని ఉచ్చరించుట కంటే అన్యమతం వారు అక్కడ వారి మత ప్రచారాన్ని ఆపగల దమ్ము, ధైర్యం ఏ హిందూమత పెద్దలకుందో తెలపండి. ఏ ప్రజాప్రతినిది గానీ, ఏ దేవాదాయ శాఖ అధికారికి గానీ ఉందా? గుండెమీద చేయి వేసుకొని చెప్పండి. నామాన్ని ఆయన సాంప్రదాలను, ఆచారవ్యవహారా లను మార్చాల్సిన అగత్యమేమిటి? తరతరాలుగా ఉచ్చరిస్తున్న నామాన్ని మన చాంథసంతో ఆ దేవుని ఉనికిని గేలిచేసినట్లుకాదా? ఈ విషయాన్ని ఆథ్యాత్మ పరంగా ప్రఖ్యాతిగాంచినవారు, పీఠాధిపతులు, హిందూసాంప్రదాయలపట్ల గౌరవం కలిగినవారు,భారతీయ జనతాపార్టీ,విశ్వహిందూ పరిషత్ వారు అర్చక స్వాములు వైష్ణవ భాంధసంతో చేస్తున్న దురాచా రాలను అడ్డుకట్టవేయాలి. భారతీయ జనతాపార్టి దేశంలో అధికారం ఉన్న తరుణంలో ఇలా తెలంగాణాలో జరగడం వారికి సముచితం కాదు. వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

*(ఈ వ్యాసంకు సహకారం అందించిన డా॥అన్నదానం చిదం బర శాస్త్రి,సంపాదకులు సనాతనధర్మజ్యోతి వారికి ధన్యవాదాలు- సంపాదకులు)*

మిత్రులు లేకుండా జీవించవచ్చుకానీ,ఇరుగుపొరుగూ లేకుండా ఉండలేము.

# ఉపనిషత్కథలు: అమరుడెవరు?



గత సంచిక తరువాయి . . .

**వీళ్ళల్లో** ఎవరికి వాళ్ళే శరీరాన్ని ధరిస్తున్నారు కనుక తానే గొప్ప అని అహంకారంతో చెప్పుకోవడం మొదలెట్టారు. వీళ్ళ అహంకారాన్ని చూసిన, గొప్పదైన ప్రాణం వాళ్ళతో మీరే శరీరాన్ని ధరిస్తున్నట్లు గొప్పలు చెప్పుకోకండి. నిజం చెప్పాలంటే నేనే నాస్వరూపాన్ని ప్రాణ,అపాన,వ్యాన, ఉదాన,సమాన అనే ఐదు విధాలుగా ఈ శరీరంలో ఉంచి దీన్ని నేనే నడిపిస్తున్నాను అంది.

ప్రాణం చెప్పిన మాటలు మిగిలినవి అంగీకరించలేదు. వాళ్ళకు ఆ విషయం తెలియజేప్పడం కోసం ప్రాణం శరీరాన్ని వదిలి పైకి ఎగిరిపోతున్నట్లు నటించింది. అంతే మిగిలిన వాటికి కూడా ఉన్నవి ఉన్నట్లే పైకి ఎగిరిపోతున్నట్లు అనిపించింది. రాణి ఈగ తేనెపట్టుని వదిలి వెళ్ళిపోయినప్పుడు మిగిలిన ఈగలన్నీ కూడా ఆ తేనె పట్టును వదలి రాణి ఈగను అనుసరించిపోతాయి. అదే విధంగా శరీరమునుంచి ప్రాణము పైకి లేవగనే మిగిలిన శక్తులన్నీ శరీరాన్ని విడిచి ప్రాణం వెంట వెళ్ళిపోతాయి. ప్రాణం మళ్ళీ శరీరంలోకి వచ్చి చేరగానే మిగిలినవన్నీ కూడా చైతన్యాన్ని నింపుకుని శరీరంలోకి ప్రవేశిస్తాయి. శరీరంలో మళ్ళీ చైతన్యం కలుగుతుంది.

ప్రాణం యొక్క విలువ తెలుసుకున్న దేవతలు ప్రాణానికి నమస్కరించి **"ఓ ప్రాణమా! నీవే అగ్నివై తాపాన్ని సూర్యుడివై ప్రకాశాన్ని,వరుణుడివై వర్షాన్ని,ఇంద్రుడువై ప్రజల్ని పాలిస్తున్నావు భూమివై భారాన్ని మోస్తున్నావు. ఇద్రుడువై స్థూల రూపంగాను సూక్ష్మరూపంగానూ ఉన్నావు. దేవతల స్థిరత్వానికి అవసరమైన అమృతాన్ని అందిస్తున్నావు. నువ్వే నాలుగు వేదమంత్రాలు,నువ్వే యజ్ఞం,కర్మ చేయడంలో అధికారివి.**

ఓ ప్రాణమా! నువ్వే ప్రజాపతివి. అందరి హృదయంలోనూ తిరుగుతున్నావు. నీకోసమే ప్రజలు అన్నం మొదలైన వాటిని అందిస్తున్నారు. నువ్వు దేవతలకి అవిసుకసని పితృదేవతలకి స్వధా రూపంలో అన్నాన్ని అందిస్తున్నావు. పరాక్రమంలో రుద్రుడివి. నువ్వు ఎపుడు వర్షాన్ని కురిపిస్తావో అపుడు ప్రజలు అన్నం దొరకుతుందని ఆనందంతో ఉంటున్నారు.

**"ఓ ప్రాణమా! నీవు స్వభావసిద్ధ:గానే పవిత్రుడివి. నీకు వేరే సంస్కాముందా లేదా అని ఆలోచనే అవసరమే లేదు. నువ్వు మాకు తండ్రివి.ప్రపంచమంతా ప్రాణమైన నీ ఆధీనంలోనే నిలిచి ఉంది. కనుక తల్లీ పిల్లల్ని రక్షిస్తున్నట్లు నువ్వుకూడా రక్షించు.మాకు స్పదని,ప్రతిభని, అపారమైన జ్ఞానాన్ని ప్రసాదించు"** అని స్తోత్రం చేశారు.

విప్పలాద మహర్షి భార్గవుడి సందేహాన్ని తీరుస్తూ,ప్రాణమే అన్నిటికంటే గొప్పది అని అన్నారు. తర్వాత అశ్వలాయనుడి కొడుకు కౌసల్యుడు తన సందేహాన్ని అడిగాడు. **"ఓ పూజ్యుడా! ప్రాణం దేని నుంచి పుడుతుంది? ఈ శరీరంలోకి ఎలా ప్రవేశిస్తుంది? దాని స్వరూపమేమి? ఏమి చేయాలని ఈ శరీరం విడిచి వెళ్ళిపోతుంది. భయటి ప్రపంచాన్ని ఎలా భరిస్తుంది? ఆంతరంగికంగా ఎలా ఉంటుంది? అనే విషయాల గురించి తెలియపర్చమని ప్రార్థిస్తున్నాను** అన్నాడు-

అతని సందేహాన్ని విని పిప్పలాద మహర్షి కౌశల్యా! నీవు చాలా కఠినమైన ప్రశ్నలు వేస్తున్నావు.అయినా భగవంతుని తెలుసుకోవాలని కోరుకుంటున్నావు కనుక నీకు అర్థమయ్యేలా చెబుతాను విను. పరమాత్మ నుంచి ప్రాణం పుడుతుంది. ఎలాగైతే ప్రతిబింబం ఉన్నప్పుడు అక్కడ మనిషి ఉంటాడో అలాగే ఈ ప్రాణం పరబ్రహ్మంపై ఆధారపడి ఉంటుంది. ఈ ప్రాణం మనస్సు చేసే పనుల ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తుంది. మహారాజు తన క్రింద కొంతమంది అధికారులను నియమించుకుని తన వాళ్ల ద్వారా తమ పనిని చేయించుకుంటున్నట్లు ఈ ప్రాణం కూడా ప్రాణ, అపాన, వ్యాన, ఉదాన, సమాన అనే ఐదు వాయువులను ఉపయోగించుకుని తన పనులు జరిగేటట్లు చూసుకుంటుంది.


వాటిలో అపానం పాయుపస్థలోను ప్రాణాన్ని ముక్కు రంధ్రాల ద్వారా కన్నూ,చెవి,నోరుల్లోను సమానాన్ని ప్రాణ అపానాల మధ్య నాభిలోనూ ఉంటూంది. ఈ సమానమే మనం తిన్న అన్నాన్ని తగిన నీటిని సమానంగా పంపిణీచేస్తుంది. అందువలన వీటి నుంచి ఏడు జ్వాలలు ఉత్పన్నమవుతున్నాయి.

కౌశల్యా! ఆత్మ హృదయంలో ఉంది. హృదయంలో 101 నాడులు ఉన్నాయి. ఒక్కొక్క నాడికి వంద చొప్పున శాఖలుగా నాడులు ఉన్నాయి. ఒక్కొక్కశాఖకి 72వేల ఉపశాఖానాడులున్నాయి. వ్యానం అనే వాయువు ఈ శాఖలన్నింటిలోనూ సంచరిస్తూ ఉంటుంది. అన్ని నాడుల్లోకి ప్రధానమైన సుషుమ్నానాడి మార్గంలో ఉదానవాయువు సంచరిస్తూ పుణ్యం చేసిన వాళ్లని పుణ్యలోకంలోను,పాపం చేసినవాళ్ళను నరక లోకంలోను పుణ్యపాపాలను బట్టి మనిష్యలోకంలోకి చేర్చుతుంది.

ఈ ప్రాణానికి బయట అధిదేవతాస్వరూపుడైన సూర్యుడు

మిగతా ప్రక్కపేజీలో . . .

## 12వ పేజీ తరువాయి...



గా ఉదయించి,లోపల ఉన్న నేత్ర గోళంలో నేత్రమనే ఇంద్రియానికి తనకు ఉన్న ప్రకాశంతో చైతన్యాన్ని ఇచ్చి అన్నిటినీ చూడగలిగే శక్తిని ఇస్తుంది. శరీరంలో భూదేవత అపానవాయువుని ఆకాశం సమానవాయువుని,వాయువు వ్యానవాయువుని ప్రశరించేట్టు చేస్తున్నాయి. తేజస్సు ఉదాయ వాయువుని ఇవ్వడం వల్ల ఉదాన వాయువు పోగానే శరీరంలో ఉండే తేజస్సు కూడా పోతుంది. అంటే శరీరం చైతన్యాన్ని కోల్పోతుంది. ఈ తేజస్సుస మనసులో ప్రవేశించి, ఇంద్రియాలతో కలిసి మళ్ళీ పుడుతుంది. మరణించే సమయంలో ఏ కోరికతో ప్రాణాన్ని విడుస్తున్నాడో దానికి తగిన లోకాన్ని పొందుతున్నాడు.

కౌశల్యా! ఈ విధంగా ప్రాణం గురించి తెలుసుకున్నవాడు అమృతతత్వాన్నిపొందుతున్నాడు. వివేకవంతుడు ప్రాణం ఎలా పుడుతుందో ప్రాణ,అపాన,వ్యాన,ఉదాన,సమాన్ని సూర్యుడు మొదలైన వాళ్ళని శరీరంలో ఉండే ఇంద్రియాల యొక్క తేడాల్ని తెలుసుకుని మోక్షాన్ని పొందుతున్నాడు అని చెప్పాడు.

కౌశల్యుడు తన సందేహం తీరాక సౌర్యుడి కొడుకు సౌర్యాయణి పిప్పలాదమహర్షి దగ్గరికి వచ్చి **“ఆచార్య! ఒక మనిషి నిద్రపోతున్నప్పుడు అతడిలో నిద్రపోతున్న ఇంద్రియాలు ఏవి? అతడు మేలుకొని ఉన్నప్పుడు మేల్కొని ఉండే ఇంద్రియాలు ఏవి? కలలు కంటున్న ఇంద్రియాలు ఏవి? నిద్రలో సుఖాన్ని అనుభవిస్తున్నవి ఎవరు? నిద్రపోతున్న సమయంలో ఇంద్రియాలన్నీ ఎవరిలో కలిసిపోతున్నాడు?**అని అడిగాడు-

పిప్పలాద మహర్షి అతడివైపు వాత్సల్యంతో చూసి సౌర్యాయని! సూర్యుడు అస్తమించే సమయంలో సూర్యుడు కిరణాలు అన్నీ ఒకటిగా కలిసి సూర్యమండలంలో కలిసిపోతున్నాయి. సూర్యోదయ సమయంలో ఒకచోటికి చేరిన సూర్యకిరణాలు తిరిగి అన్ని వైపులకీ వ్యాపిస్తున్నాయి. అలాగే మనిషిలో ఉండే 10ఇంద్రియాలు అతడు నిద్రపోయే సమయంలో ప్రధాన ఇంద్రియమైన మనసులో కలిసి పోతున్నాయి. ఆ సమయంలో మనిషి వినడు, మాట్లాడడు,చూడడు,కదలడు,నడవడు,వాసన చూడడు,రుచి చూడడు,ముట్టుకోడు,దేన్నీ తీసుకోడు,దేన్నీ వదలడు, ఆనందాన్ని పొందడు కాబట్టే మనిషి నిద్రపోతున్నాడని అన్నారు.

మేల్కొన్న తరువాత మనిషి పది ఇంద్రియాలు మనసులో నుంచి బయటకు వచ్చి, వాటి వాటి పనులు చేయడం ప్రారంభిస్తున్నాయి. అంటే అస్తమించిన సూర్యుడిలో సూర్యకిరణాలు కలిసిపోతున్నాయి. ఉదయించిన సూర్యుని నుండి ఆ కిరణాలన్నీ మళ్ళీ బయటికి వ్యాపించి లోకాన్ని ప్రకాశింపచేస్తున్నాయి. అదే విధంగా నిద్రపోతున్నప్పుడు మనిషి యొక్క పద ఇంద్రియాలు మనిషి మనసులో కలిసిపోయి అతను నిద్రలేచిన తరువాత మళ్ళీ వాటి పనులు అవి చేస్తున్నాయి.

సౌర్యాయణీ! తొమ్మిది ద్వారాలు కలిగిన శరీరం అనబడే ఈ పట్టణంలో నిద్రపోతున్న సమయంలో ప్రాణం అని చెప్పబడే అగ్నులు మాత్రమే మేలుకుని ఉంటాయి. శరీరంలో ఉండే అపానవాయువే గార్హపత్యాగ్ని,వ్యాన వాయువు అన్వాహార్యపచనాగ్ని. గార్హ్యపత్యాన్ని నుంచి పొందినదే. అహవనీయాగ్ని. దీన్నే ప్రాణం అంటారు. మనిషి నిద్రపోయేటప్పుడు ఇంద్రియాలు కూడా విశ్రాంతి తీసుకుంటాయి. కాని ప్రాణ శక్తులు మాత్రం విశ్రాంతి లేకుండా పనిచేస్తూనే ఉంటాయి.

వ్యానవాయువే దక్షిణాగ్ని,ఉచ్ఛ్వాశ నిశ్వాసాలు అనబడే రెండు ఆహుతుల్ని సమానంగా జరిపిస్తూ ఉన్న ప్రాణశక్తిని సమాన వాయువు అంటారు.దానికి మనస్సే యజమాని,యాగం చేస్తున్న సమయంలో ఏ కోరికని కోరతామో అదే ఉదానం అంటారు. ఈ వాయువే యజమానిని ప్రతిరోజూ బ్రహ్మం దగ్గరికి చేరుస్తుంది. స్వర్గలోకం చేరాలనే కోరికతో యాగం చేసినవాణ్ణి మరణించిన తరువాత స్వర్గంలోకానికి చేర్చినట్టు,ఏ యాగమూ చెయ్యకుండానే సుషుప్తి కాలంలో బ్రహ్మలోకం పొందడానికి ఉదానవాయువు సహకరిస్తోంది.

స్వప్నావస్థలో ఇంద్రియాలన్నీ మనసులో చేరి నిద్రపోతుంటాయి. జాగృతావస్థలో తను చూచిన దాన్నే మళ్ళీచూస్తాడు. విన్నవే మళ్ళీ వింటాడు. వివిధ ప్రదేశాల్లోనూ,వివిధ దిక్కుల్లోనూ అతను అనుభవించిన విషయాలన్నీ మళ్ళీ మళ్ళీ అనుభవిస్తాడు. జాగ్రదావస్థలో చూసినవి,చూడనివి,విన్నవీ,విననివీ,అనుభవించినవీ,అనుభవించనివి నిజమైనవి,నిజం కానివి అన్నింటినీ స్వప్నావస్థగా అనుభవిస్తాడు.

ఎప్పుడైతే చిద్రూప బ్రహ్మం యొక్క తేజస్సుతో మనస్సు శరీరమంతా వ్యాపిస్తుందో అదే సుషుక్తి సమయం. కనుక ఆ సమయంలో స్వప్నాలు కలుగవు. కనుకనే గాఢమైన సుషుక్తి సమయంలో ఆనందాన్ని అనుభవిస్తున్నాడు. ఆహారం కోసం పగలు బయటికెళ్ళిన పక్షులు సాయంత్రానికి చెట్లమీద కట్టుకున్న తమ గూళ్ళకి ఎలా చేరుకుంటాయో,అదే విధంగా భూమి,నీరు,అగ్ని,వాయువు,ఆకాశం అనబడే పంచభూతాలతో చేయబడిన స్థూలశరీరరానికి సంబంధించిన ఇంద్రియాలు వాటి విషయాలు మనస్సు,బుద్ధి,చిత్తం,అహంకారం వాటి పనులు తేజస్సు దానియొక్క ప్రకాశం, ప్రాణం దాని పని అయిన శరీరాన్ని ధరించడం మొదలైనవన్నీ ఆత్మను చేరుతున్నాయి.

*మిగతా వచ్చే సంచికలో ...*

# అయోధ్యలో రామమందిరం కట్టాల్సిందే! రూ.15కోట్లిస్తా-ముస్లీం యం.యల్.సి వెల్లడి వార్తలు

అయోధ్యలో రామమందిరం నిర్మించాల్సిందేనని సమాజ్‌వాదీ పార్టీ ఎమ్మెల్సీ బకల్ఓ నవాబ్ అన్నారు.రామాలయం నిర్మాణానికి రూ. 15కోట్లు విరాళంగా ఇస్తానని సమాజ్‌వాది పార్టీకి చెందిన బుక్కల్ నవాబ్ వెల్లడించారు.ఇదే అంశంపై ఆయన లక్నోలో మీడియాతో మాట్లాడుతూ తాను కోల్పోయిన భూమికి నష్టపరిహారంగా ప్రభుత్వం నుంచి డబ్బు రావాల్సి ఉందని,అందులో నుంచే తాను దేవాలయం నిర్మాణం నిమిత్తం విరాళం ఇస్తానని చెప్పారు.అయోధ్యలో రామమందిరం నిర్మాణానికి ఆయన సంపూర్ణ మద్దతు తెలిపారు.శ్రీరాముడు అయోధ్యలోనే పుట్టాడు.కాబట్టి ఇక్కడి రామమందిరం కట్టాల్సిందేనని నవాబ్ వ్యాఖ్యానించారు.ప్రభుత్వం నుంచి ఆయనకు 30కోట్ల రూపాయల భూ పరిహారం అందుతుందని భావిస్తున్నారు.సమాజ్‌వాదీ పార్టీ అధినేత ములాయం సింగ్ యాదవ్‌కు సన్నిహితుడైన బకల్ నవాబ్ మందిరం నిర్మాణానికి భారీ విరాళం ఇచ్చేందుకు రావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.



## ముస్లింల నోట...హనుమాన్ చాలీసా

ఖురాన్ చదవే పెదవులు హనుమాన్ చాలీసా పఠించాయి.దేవుడు ఒక్కడే అని నమ్మాయి...మా జీవితాలను బాగుచేయమని వీర హనుమాన్‌ను వేడుకున్నారు. ముస్లీం మహిళలు గొంతెత్తుతున్న సంఘటనలు తరుచూ చూస్తూనే ఉన్నాం. తాజాగా వారణాసికి చెందిన కొంత మంది మహిళలు..చాలీసా పఠించారు.మూడు తలాక్‌ల దురాచారం నుంచి కాపాడాలని ప్రధాని మోడీని కోరారు. మోడీ సొంత నియోజకవర్గం అయిన వారణాసిలోనే ఈ ఘటన జరిగింది.తమ కోరిక నెరవేరుతుందన్న నమ్మకంతోనే ,ఆంజనేయునికి ప్రార్ధనలు చేశామని చెబుతున్నారు.

## అందరినీ అలరించేది సంగీతం



శిశువులను,పశువులను,పాములను పైతం అందరినీ అలరింపచేసే శక్తి సంగీతానికి ఉన్నదని ప్రముఖ ఆడిటర్ జి.వి.శివరావు అన్నారు.సంగీత సాగర సేవాసమితి ఆధ్వర్యంలో మే 21వతేదీన అన్నమాచార్య జయంతి ఉత్సవాల సందర్భంగా **సంగీతఝురి -మలయమారుతి** అనే కార్యక్రమాన్ని కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శివరావు అధ్యక్షత వహించారు.ముఖ్యఅతిధిగా డా॥కె.గోపీనాథ్ ప్రసంగిస్తూ శబ్దాన్ని శుబుతిచేత సంస్కరిస్తే సంఈతమవుతుందని అన్నారు. కర్ణాటక సంగీతం అంటే చెవులకు ఇంపుగొలిపేదని అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డా॥యం.శ్రీనివాసరావు,కె.వి.సరోజాదేవి,దేవస్థాన చైర్మన్ సత్యనారాయణ తదితరులు పాల్గొనగా,సంగీత విభావరిలో తి.తి.దేవస్థాన కళాకారులు జిమధుసూధన్ ఆలాపన చేయగా,జి.చక్రపాణి,రమేష్,రఘురామ్,ఎల్.ప్రసాద్,మమతలు వాయిద్య సహకారం అందించారు.

## ఉలవపాడు మండల బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రకాశంజిల్లా ఉలవపాడు మండల బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని మేనెల 4వతేదీన స్థానిక వేణుగోపాలస్వామి దేవస్థానంలో జరిగింది. జిల్లా సంఘ కార్యదర్శి చీమలమర్రి వేంకట సుబ్బా రావు,కోశాధికారి భండరంసాయికృష్ణశర్మ ముఖ్యఅతిధులుగా పాల్గొని నూతన కార్యవర్గాన్ని ఎన్నికచేశారు. అధ్యక్షునిగా కొండూరి శ్రీనివాస రామానుజాచార్యులు,ఉపాధ్యక్షులుగా దుర్భాకుల రాఘవమునీంద్ర, కార్యదర్శిగా కొండకావూరి విజయకుమార్,సంయుక్త కార్యదర్శి చక్రవర్తుల రంగనాథం,కోశాధికారిగా ఆడిదం రామకృష్ణ,కార్యవర్గసభ్యులుగా మూలంరాజు హేమంత్ కుమార్,నందనవనం శ్రీనివాసరావు,స్వయంపాకుల గోపీకృష్ణ,చక్రవర్తుల విజయకుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**కనిగిరి బ్రాహ్మణ కార్పోరేషన్ కోఆర్డినేటర్‌గా సత్యగోపాల్**

కనిగిరి: బ్రాహ్మణ వెల్‌ఫేర్ కార్పొరేషన్ కనిగిరి నియోజకవర్గ కో ఆర్డినేటర్‌గా పరశు సత్యగోపాల్‌ను ఇటీవల నియమించారు.

(లోకారమేష్‌చంద్ర)

'యజ్ఞోపవీతం" జీవితచందా రూ.2000/-మాత్రమే.జీవితచందా చెల్లించిన వారికి యజుర్వేద సంధ్యావందన వి.సి.డి మరియు సంధ్యావంద పుస్తకమును ఉచితంగా పంపబడును.

ప్రకృతి ముందు తలవంచితే,తర్వాత దాన్ని ఆదేశించవచ్చు.

# వ్యక్తిత్వ వికాసం

ధారా వాహికం

# సహనానికి సత్ఫలితం

ఒక ఊరిలో కొత్తగా వినాయకుని గుడి నిర్మించారు. ఆరోజు ఆ ఆలయ కుంభాభిషేకం వైభవంగా జరిగింది. ఆ ఉత్సవంలో ఊరి జనులే కాక బైట ఊళ్ళలో నుంచి కూడా వేలాది మంది వచ్చి పాల్గొన్నారు.దాంతో రోజంతా ఆలయంలో జనం కిటకిటలాడారు.జనం వరుస క్రమంలో గర్భగుడికి వెళ్లి దైవదర్శనం చేసుకుని రాసాగారు. ఆ రాత్రి ఆలయ అర్చకులు పనివారు తలుపులకు తాళం వేసి వెళ్ళిపోయారు. అందరూ వెళ్ళిపోయాక ఆలయంలో పూర్తి ప్రశాంతత నెలకొంది. అపుడు దైవ విగ్రహాన్ని చూస్తూ గర్భగుడికి బయట మండపంలో నేలలో పరచబడి ఉన్న ఒక గచ్చు పలకరాయి పలకనారంభించింది.

గచ్చు పలకరాయి **"మిత్రమా! నువ్వు దైవవిగ్రహంగా ఉన్నావు. నీకు జ్ఞాపకం ఉందా? ఒకప్పుడు నువ్వు నేను ఒకే కొండలో ప్రక్కపక్కనే ఉన్నాము. నీకు ఇపుడు దైవ విగ్రహమనే రూపం కల్పించి,అందరూ భక్తితో పూజిస్తూ ఉన్నారు. ఎన్నోరకాల నైవేద్యాలు ధూపదీపాలు అర్పిస్తున్నారు.కానీ నా స్థితి చూడు వచ్చేపోయేవారు అందరూ నన్ను కాళ్లతో తొక్కిపోతున్నారు. మనం ఇద్దరం కలసి ఒకే చోట ఉన్నాం.కానీ నీకు ఇపుడు మాలలతో మర్యాదలు,ప్రణామాలతో పూజాదికాలు,కానీ నాకో అందరి కాళ్ల చేత తొక్కబడుతున్న దుస్థితి. ఇదేం న్యాయం.మరిద్దరికీ ఇంతటి తారతమ్యం ఎందుకు ఉండాలి. మనల్ని సృష్టించిన ఆ భగవంతుడు నాకు మాత్రం ఎందుకు ఇంత అన్యాయం చేశాడని"** వాపోయింది ఆ గచ్చు పలకరాయి.

గచ్చుపలకరాయి ప్రశ్నకు దైవ విగ్రహం చిన్నగా నవ్వి ఇలా జవాబు ఇవ్వనారంభించింది. **"మిత్రమా! నీవు,నేను ఒకే కొండలో ప్రక్క ప్రక్కనే ఉన్నామన్న సంగతి నాకు బాగా జ్ఞాపకముంది.దాన్ని నేను మర్చిపోలేదు. కానీ నువ్వే అప్పుడు ఒకరోజు జరిగిన మరో సంఘటనను మర్చిపోయి ఇపుడిలా మాట్లాడుతున్నావు.**

**ఒకరోజు స్తపతి ఒకరు మనం ఉన్న కొండ వద్దకు తన నలుగురు సహాయకులతో వచ్చారు.వాళ్ళు నీవు ఉన్నచోటికే ముందుగా వచ్చారు. స్తపతి నిన్ను చూపుతూ తన సహాయకులలో ఒకరితో ఈ బండ శిల దైవ విగ్రహానికి అనువుగా ఉంటుందని అనుకుంటున్నాను కాబట్టి నీవు ఉలితో కొట్టి చూడు అని చెప్పాడు ఆ సహాయకుడు. ఆ సహాయకుడు నీమీద ఉలిపెట్టి ఒక దెబ్బ కొట్టాడు అంతే. వెంటనే నీవు ఎనిమిది ముక్కలుగా చిట్లిపోయావు.**

**అది చూసి స్తపతి ఈ బండశిల ఒకదెబ్బకే అనేక ముక్కలుగా చిట్లిపోయింది. కనుక దైవ విగ్రహానికి పనికి రాదు.సరే! అదుగో కాస్త దూరంలో అక్కడున్న బండశిల వద్దకు మనం వెళదామని నన్ను చూపించాడు. ఆతర్వాత నేను ఉన్న చోటికి వచ్చారు. స్తపతి నన్ను చూపిస్తూ తన మరో సహాయకునితో నువ్వు ఈ బండ శిలను ఉలితో కొట్టిచూడు అని చెప్పాడు.**

**ఆ సహాయకుడు నామీద ఉలితో బలంగా ఒక దెబ్బ కొట్టాడు. అబ్బా ఏమిదెబ్బ ఇది ఈదెబ్బను అపుడు నేను ఎలాగో తమాయించుకోగలిగాను.**

**అది చూసి స్తపతి తక్కిన తన సహాయకులతో మీరు ఈ బండశిల దైవ విగ్రహానికి పనికివస్తుందేమోనని ఉలితో అక్కడక్కడ కొట్టి పరిక్షించి చూడండి అని చెప్పాడు. ఆయన అలా చెప్పగానే ఆ సహాయకులు నామీద అనేక చోట్ల ఉలితో ఫళీర్ ఫళీర్ అని కొట్టారు. వారి కొట్టిన అన్ని దెబ్బలకి కించింత్ కూడా ముఖం చిట్లించ కుండా సహసంతో ఓర్చుకున్నాను. అది చూచి వారంద రూ సంతోషించి ఈ బండశిల దైవవిగ్రహం చెక్కడానికి చాలా అనువుగా ఉంటుంది అంటూ తమలో తాము మాట్లాడుకున్నారు. ఈ తర్వాత నిన్ను చూపిస్తూ ఈ బండశిలను కూడా మంన తీసుకుందాం. ఇది ఆలయంలో దేనికైనా పనికి వస్తుంది అని వారు నిర్ణయించుకున్నారు.**

**నన్ను కొండ నుండి ఖడించి తీసుకువచ్చారు. నాదేహం మీద ఒక్కచోటు వదలకుండా ఉలితో చెక్కడం కొట్టడం చేశారు. ఆవిధంగా వినాయక విగ్రహానికి సముచితంగా ఉండే కాళ్ళు,చేతులు,తల మొదలైనవాటిని నామీద చెక్కి ముగించారు. ఆయాతనలను నేను పెదవి మెదపకుండా సహించాను.**

**అందువలన నేడు వినాయక విగ్రహంగా రూపొందించి ఆరాధనలో ఉంచి పూజిస్తున్నారు.** ఈ విధంగా వందలాది మంది నన్ను ఆరాధించే స్థితి నాకు ప్రాప్తించింది. కానీ నువ్వో వాళ్ళుకొట్టిన ఒకే ఒక దెబ్బను

**మిగతా ప్రక్క పేజిలో . . .**

**వార్తాపత్రిక మనతో ఎంతగా పెనవేసుకపోయిందంటే,అది లేని ప్రపంచాన్ని నేడు ఊహించలేం.**

**15వ తేదీ తరువాత. ..**

**కూడా సహనంతో భరించలేక చిట్లిపోయావు. అందుకే వాళ్ళు ఆలయ గర్భగుడికి ఎదురుగా మండపంలో జనులు వచ్చి నిలబడే గచ్చుమీద నిన్ను గచ్చు పలకరాయిగా అమర్చారు. జరిగింది ఇదే.** ఈనీ స్థితికి కారణమెవరు?

**పై కథలోని అంతరార్థం ఏమిటి?**

లౌకిక జీవితంలో చేసే ప్రయత్నం,కృషి సరైన చింతనా ధోరణి యాతనలను భరించడం సహనం వంటివి మనిషిని ఉన్నత స్థితికి తీసుకపోతాయి. ఈ గుణగణాలను జీవితంలో ఆచరణలో చూపని వ్యక్తులు ఉన్నతస్థితిని పొందరు గాక పొందరు.

ఈసత్యం లౌకిక జీవితానికి మాత్రమే గాక ఆధ్యాత్మిక జీవితానికి వర్తిస్తుంది. అధ్యాత్మిక జీవితంలో జ్ఞానోపలబ్ధికి సముచిత ప్రయత్నాలను చేసినపుడు జ్ఞానం లభించే తీరుతుంది. అటువంటి ప్రయత్నాలను చేయని వారు సగలు మనుషులుగానే చేరిపోతారు.

అధ్యాత్మికతలో పరిపూర్ణతను సిద్ధించుకోవాలి. ఈజన్మలోనే ముక్తిపొందాలని హృదయపూర్వకంగా ఆశించే అధ్యాత్మిక సాధకులు ఉన్నారు. వారు దైవ విగ్రహం కావడానికి బండరాయి స్వీకరించిన యాతనలవలె లౌకిక సుఖాలలో మనసును జారవిడుచోకుండా భగవంతుని పాదపద్మాలలో మనసును లఘ్నం చేసి స్థిరంగా ఉన్నారు.

ఇందుకు మారుగా అధర్మమార్గంలో అత్యాశకారణంగా ఐశ్వర్యాన్ని,పలుకుబడిని పొందేతీరాలి అని జీవిత పర్యం తం పరుగులెత్తేవారు ఉన్నారు. వీరు అధ్యాత్మికతతో ఏ త్యాగాన్ని చేయరు. యాతనలు భరించరు. వీరి అంతం అధ్యాత్మిక రీతిలో గచ్చు పలకరాయి వంటిదని చెప్పవచ్చు.

విద్యార్థులలో కొందరు విద్యపట్ల పూర్తిస్థాయిలో శ్రద్ధ వహించి పాఠాలను క్రమం తప్పక బాగా చదివి తమ విద్యను పూర్తిచేసుకుని సార్ధకత సాధించుకొంటున్నారు.

***వీళ్ళు పడే శ్రమ ఒకవిధంగా దైవ విగ్రహం అనుభవించిన యాతనలవంటిదని చెప్పాలి. ఇంతటి యాతనలను అనుభవించకుండా విద్యనభ్యసించే కాలాన్ని పనికిమాలిన వ్యాపకాల్లో వృధాచేసుకునే విద్యార్థులూ ఉన్నారు. వీరు వచ్చిపోయేవారు కాలితో తొక్కుతున్న గచ్చుపలకరాయి వంటివారు. జీవితంలో యాతనలను,శ్రమలను సహనంతో స్వీకరించడానికి స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నవారే ఉన్నత పథాన్ని అందుకోగలరు.***

**యాతనలను ఓర్చుకోనివారు కర్తవ్యాలను తప్పుకొనే వారు, చిన్న చిన్న పనులు సైతం పూర్తిచేయడానికి ముఖం చిట్లించేవారు జీవితంలో పురోగమిచకుండా దిగువనే పడి ఉండాల్సి వస్తుంది.**

భూమిమీద పడి ఉండడం ఆకాశంలో ఎత్తులో ఎగరడం వారి వారి చేతుల్లోనే,చేతల్లోనే ఉంది. భక్తులకు కొన్ని సమయాల్లో కష్టాలు,అగ్ని పరీక్షలు తప్పవు. ఈ కష్టాలు అగ్ని పరీక్షలు వారిని మరింత ఉన్నతులను చేయడానికే ఎదురవుతాయి. జీవితంలో యాతనలు చవిచూసినవారికే సుఖం అనుభవించే హక్కు ఉంది. ఈ సత్యం మనం విస్మరించరాదు.

భగవంతుడు తన భక్తులను కొన్ని సమయాల్లో పరిక్షిస్తుంటాడు. ఇటువంటి అగ్ని పరీక్షలను ప్రహ్లాదుడు నాయన్మారులైన తిరునావక్కరసర్,మాణిక్యవాసఘర్ వంటి భక్తాగ్రేసరులు చవిచూసిన వారే. అగ్ని పరీక్షానంతరం స్వయంగా భగవందుడే వారి ఘనతను లోకవిదితం చేశాడు. ఇది అధ్యాపకుడు పరీక్షపెట్టి ఉత్తీర్ణులైన విద్యార్థిని పై తరగతికి పంపడం వంటిది. సహనమే సత్ఫలితాన్నిస్తుందది.


అగ్నిలో పుటంపెట్టిన బంగారం మరింత నాణ్యతను సంతరించుకుంటుంది. ఈవిధంగానే యాతనలు పెరిగే కొద్దీ వాటిని ఓర్మితో భరించేవారు కీర్తిమంతులు అవుతారు. ఏపనిని కూడా ప్రారంభించడానికి ముందు ఆ పని ఎంతో కష్టమైనది ఎంచి ఢీలాపడిపోకూడదు. కష్టసాధ్యమైన పనిని కూడా పూనుకొని చేసే ప్రయత్నం సైతం ఘనతను చేకూర్చుతుంది.



**జూన్ 29నుండి జులై1వరకు**
**శ్రీఓరుగంటి వేంకట రమణయ్య**
**శతజయంతిఉత్సవాలు**

ప్రముఖ స్వాతంత్ర్యసమరయోధులు,సీనియర్ జర్నలిస్ట్ ఓరుగంటి వేంకట రమణయ్యగారి శతజయంతి జులై 1వతేదీ అయిన సందర్భంగా మార్కాపురం ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో జూన్ 29వతేఈనుండి జులై 1వతేదీ వరకు స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఈ ఉత్సవ కమిటీ కన్వీనర్ డా॥ అన్నపురెడ్డి వీరారెడ్డి తెలిపారు. జూన్ 29వతేదీన ప్రెస్‌క్లబ్ నుండి ర్యాలీ,అనంతరం సభనిర్వహించబడుతుంది. 30వతేదీన బీదలకు వస్త్రదానం అనంతరం అన్నదానం,తర్వాత సభ నిర్వహించబడునని,జులై 1వ తేదీన సభ నిర్వహించబడును. ప్రతిరోజూ పత్రికా సంపాదకులు వరదాచారి,తెలకపల్లి రవి,సీనియర్ పాత్రికేయులు తుర్లపాటి,పొట్లూరి వంటి వారిని సన్మానించబడుతుందని, స్థానిక యం.యల్.ఏ,మాజీ యం.యల్.ఏలు,యం.పిలు హాజరుకానున్నారని వారు తెలిపారు.

**యజ్ఞోపవీతం లేని గృహం బ్రాహ్మణ గృహమే కాదు.**




వ్యాస ప్రణీతమగు ఆధ్యాత్మ రామాయణం



# ఆధ్యాత్మ రామాయణం





-శ్రీ గోటేటి శ్రీరామారావు,చెన్నై, ప్రముఖాంధ్ర సంపాదకులు.

*గతసంచిక తరువాయి. . .*

## సుందరాకాండము



***సుందరే సుందరో రామ: సుందరే సుందరీకథా***
***సుందరే సుందరీ సీతా సుందరే సుందరం వనం***
***సుందరే సుందరం కావ్యం సుందరే సుందర: కపి:***
***సుందరే సుందరీ మంత్రం సుందరే కిం సుందరం***

**సు**గుణ గుణ సుందరుడు రాముడు. జగదైక సుందరీ సీత. హనుమంతుడు పరమ సుందరుడు. వ్యాకరణ పండితుడు అంటే ఎక్కడ ఎలా సుందరంగా మాట్లాడాలో ఎరిగినవాడు. నూరు యోజనాలు సుందర సౌకుమారంగా జై శ్రీరామ్ అని దిక్కులు పిక్కటిల్లేటంటు అలసట,అలజడి లేకుండా అడ్డుతగిలిన వారిని సహితం సుందర సుకుమారంగా ఎదుర్కొంటూ శతయోజన విస్తీర్ణ సాగరాన్ని ఆకాశమార్గాన అధిరోహజంచి,లంకలో దిగిన వెంటనే అడ్డగించిన లంకిణిని అవలీలగాఆ మదమణిగించి,రంగారు బంగారు రత్న మణి మాణిక్యాలు పొదిగిన సుందర భవనాలను ప్రవేశించి అనేక అందాల రమణులను నగ్న అర్ధనగ్న అందాల భామలను చూచిననూ చెలించక సుందర ఆశోకవనములో శోకవతియైన సుగుణవతి భువనైక సౌందర్యరాశి సీతను చూసి,ఆమెను విశ్వసింపచేసి,ఆమె ముఖచంద్రబింబపు ముసుగులో కలకాల రాత్రుల చీకట్లను తొలగింప బదునట్లు,కుశలములు పలికి రామునికి శుగ్రీశ అంగదాది వానరులను ఆనందింప చేసిన సౌందర్యకాండ.

అంతేనా-

***యో వీర్య బలసంపన్నోన సమాన్యాత్ హనుమాత:***
***భృత్య కార్యం హనుమతా సుగ్రీవస్య కృతం మహత్***
***స్వయం విధాయ స్వబలం సదృశ్యం విక్రమస్యచ***
***యోగి భృత్యో నియుక్త స్సన్ భర్త్రా కర్మణి దుష్కరే***
***కుర్యాత్ తదను రాగేణ తమాహు: పురుషోత్తమమ్***

వాయునందనుకి అప్పగించిన కార్యాన్ని సఫలమొనర్చి పవిత్రాత్ముడై హనుమంతుని తన హృదయానికి హత్తుకుంటూ ఆలింగన సౌభాగ్యం కలిగించడంతో హనుమంతుడెంతగానో ధన్యాత్ముడయ్యాడని భావించాడని వాల్మీకి మహర్షి వర్ణించడంలో ఎంతనో సుందరత ఉన్నది.

సుందర:=అనగా పరమాత్మ,పరమపురుషుడు, క్షేత్రజ్ఞుడు, సుందరి అన ప్రకృతి క్షేత్రం.

సుందరీసుందరుడన బడే ప్రకృతీ పురుషుల సమాగమన గాథ కాబట్టి సుందర కాండము అనడంలో ఎంతనో ఔచిత్యం కలదంటారు వాల్మీకి. ఇహ వ్యాసులవారి సుందర కాండం లోకి ప్రవేశిద్దాం.

***ఏతత్తె భి హితం దేవి***
***శ్రీరామ హృదయం మయా***
***అతిగుహ్య తమం హృద్యం***
***పవిత్రం పాపశోధనం***

***అని పరమేశ్వరుడు అర్ధ*** శరీరియైన పార్వతీ మాతతో ప్రస్తావిస్తూ,శ్రీమద్ దేవీ నీకు నేను అత్యంత గోపనీయము, మనోహరము,పరమ పవిత్రము,పాపనాశకమైన శ్రీరామ హృదయమును వినిపించితిని.ఇది సాక్షాత్ శ్రీరామచంద్రునిచే తెలుపబడిన సమస్త వేదసార సంగ్రహం. ఇద్దానిని భక్తిపూర్వకముగా అనేక జన్మల సంచితమైన బ్రహ్మహత్యాది మహాపాపములు నిస్సందేహముగా తొలగిపోవునని శ్రీరామచంద్రుడు వచించినట్లు మహాదేవుడు పార్వతీమాతకు చెప్పాడు.


వ్యాస మహర్షి రచించిన ద్వాదశ పురాణాల్లోని బ్రహ్మాండ పురాణంలో పార్వతి శ్రీరాముని గురించి సవివరంగా వివరించమని కోరగా-పరమశివుడు సంతోషచిత్తుడై వచించడాన్ని ఆధ్యాత్మరామాయణంగా కీర్తించాడు.

వేదవేద్యుడైన భగవంతుడే అయోధ్యానగరంలో శ్రీరామచంద్రునిగా అవతరించాడు. ఈ దివ్య చరితమైన అధ్యాత్మ రామాయణంలో రాముని చరితముతోపాటు ఘనశీలవతియైన సీత కథ కూడా పాలు,పెరుగులా తోడై ఉన్నది. నూరు కోట్ల శ్లోకాల ఈ రామాయణ సారాంశాన్ని 24వేల శ్లోకాలతో వాల్మీకి రామాయణంగా రచించెను. దేశంలోనే కాకుండా ప్రపంచంలోని 23దేశాల్లో 23 భాషల్లో అనువదింపబడి ఉన్నది. వాల్మీకి కుమీన కుటుంబం ఎలా ఉండాలి? ఎలా జీవించాలి? ఎలా మనసున్న మనిషి ధర్మాన్ని పాటించేవానిగా సహనాన్ని పాటించే మనిషిగా స్నేహాన్ని పాటించువానిగా క్షమగల మనిషిగా సకల జీవుల హితునిగా ఉండాలి.ధర్మం మీరినపుడు శౌర్యం చూపే మనిషిగా చూపించడంలో తన శైలిని నడిపాడు.

బ్రహ్మాండ పురాణాంతర్గత పార్వతీ శివుల సంవాదములో మాత్రం వేదవ్యాస ఋషి సత్తముడు శ్రీరాముడ్ని అడుగడుగునా నారాయణ స్వరూపునిగా చిత్రిస్తూ లౌకిక పర విషయాల యందు మాయనుగొన్న మహితాత్మునిగా విశ్లేషించడం ఓ గొప్ప విషయం. అందుకే పరమ శివుడు అధ్యాత్మరామాయణంలోని

**మిగతా ప్రక్కపేజీలో . . .**

### 17వ పేజీ తరువాయి భాగం . . . . .




బాలకాండలోని ప్రధమ సర్గపు యాభైఆరవ శ్లోకంలో ఈ రీతిన విశ్లేషిస్తారు.

*యోతి బ్రహ్మఘ్ను మాతా పితృవధ నిరతో యోగి వృందతికారి*
*య: సంపూజ్యాభి రామం పఠతిబ హృదయం రామచంద్రస్య భక్త్యా*
*యోగీంద్రై రప్య లభ్యం పదనిహ లభతే సర్వదేవైహి సపూజ్యం*

అధిక భ్రష్టుదు అత్యంత పాపి పరుల ధనం పరస్త్రీయందు సదా ప్రవృత్తుడై ఉన్నవాడు చారుదూ బ్రహ్మోంతకుడు మాతాపితృవేధితుడు,హంతకుడు,సత్సంగ యోగులకు బాధించిన వాడు ఎన్నో ఇట్టి పాపములను పూర్వజన్మలందు చేసిన వాడైననూ పశ్చాతప్తుడై వాటిని వదిలి ధృఢనిశ్చయముతో నిశ్చల భక్తితో శ్రీరామచంద్రుని పూజిస్తూ శ్రీరామ హృదయమైన అధ్యాత్మ రామాయణమును పఠించి ఉన్నట్లైన యోగీశ్వరులకు సహితము దుర్లభమైన దుస్పహమైన సమస్త దేవగణముల అభివంజితుడై సద్గతి నందగలడని పరమేశ్వరుడు పరమపావని పార్వతికి తెలుపుతూ అనేక దృష్టాంతరములతో హృదయమునకు హత్తుకొనేలా ఈ అధ్యాత్మిక రామాయణమును చెప్పడంతో నా మనము ముదమంది నా కలమునకు బలమునిస్తూ రామబాణములా దూసుకొని పోతున్న ఉత్సాహంతోడ కన్పించింది.అందరూ పదిలముగా పరమభక్తితోడ పరమభక్తాగ్రేశకుడు రామాంకిత మూర్తి అయిన వాయుపుత్రుడు సీతావియోగంతో ఉన్న శ్రీరామచంద్రమూర్తికి సీత జాడ తెలుసుకొనుటకై నూరు యోజనముల సాగరమును అవలీలగా దాటి సీత జాడను తెలుసుకుని రామవియోగముతో శోకిస్తున్న సీతకు రాముని కుశల వార్తను తెలపడం రామచంద్రునికి సీతాకుశలమును తెలిపే సుందరకరమైన కాండం సుందరకాండమును సరళమైన శైలిలో వ్యాసమునీంద్రునిసంస్కృత శ్లోకములకు యధాతథమైన అనువాదంతో రాయగలిగినందుకు అంజీపుత్రునికి అంజలిఘటిస్తూ దోషములున్న క్షమించమని ప్రార్థిస్తూ ప్రణతులతో సుందరకాండ అనుసరణ రచన చేయడం జరిగింది.


మిగతా వచ్చే సంచికలో . . .

## ప్రపంచంలో అత్యంత ఎక్కువ సంతోషంగా ఉంటున్నది ఏ మతానికి చెందినవారో తెలుసా?



ప్రపంచంలో ఉన్న దేశాలన్నింటిలోనూ అనేక మతాలకు చెందిన వారున్నారు. వారంతా తమ విశ్వాసాలు,నమ్మకాలు,ఇష్టాలకు అనుగుణంగా తమ తమ దైవాలను ప్రాప్తిస్తారు. అయితే . . ఎవరు దైవాన్ని ప్రార్థించినా వారు కోరుకునేది ఒక్కటే. తమకు అంతా మంచే జరగాలని, అనుకున్నవి అన్నీ నెరవేరాలని వారు కోరుకుంటారు. ఆ క్రమంలో ఏవైనా జరిగితే అందుకు దైవానికి కృతజ్ఞతలు చెప్పుకుంటారు. ఇంతకీ అసలు విషయం ఏమిటంటే...ప్రపంచంలో చాలా మతాలవారు ఉన్నారు కదా. మరి వాటిలో ఏ మతానికి చెందిన వారు ఎక్కువ సంతోషంగా ఉంటున్నారో తెలుసా? అది ఇప్పుడు తెలుసుకుందాం.

యూకేకు చెందిన ఆఫీస్ ఫర్ నేషనల్ స్టాటిస్టిక్స్ (ఓఎస్ఎస్) 2012 నుంచి 2015 మధ్యకాలంలో యూకేలో ఉన్న అనేక మంది మతాలకు చెందిన వారిపై సర్వే చేసింది. వారు పాటిస్తున్న మతం,ఆచార వ్యవహారాలు వంటి విషయలను, వారిని అడిగి తెలుసుకుంది. చివరకు ఆ సమాచారాన్నంతా విశ్లేషించి ప్రపంచంలో ఏ మతానికి చెందిన వారు ఎక్కువ సంతోషంగా ఉంటున్నారు? అనే విషయాన్ని 2016లో తెలియజేసింది. ఈ సర్వే ప్రకారం ప్రపంచంలో అత్యంత సంతోషంగా ఉన్న మతస్తులు ఎవరంటే...హిందువులు అని తేలింది. 11పాయింట్లపై స్కేల్‌పై 7.57 పాయింట్ల సూచీతో హిందువులు మొదటి స్థానంలో నిలిచారు. ప్రపంచంలో అత్యంత ఎక్కువ సంతోషంగా ఉంటున్న మతస్థులు హిందువులేనట.ఒక హిందువుల తరువాత రెండోస్థానంలో 7.47పాయింట్లతో క్రిస్టియన్లు నిలిచారు. వీరి తరువాత స్థానంలో 7.45 పాయింట్లతో సిక్కులు నిలవగా,ఆ తరువాత 7.41 పాయింట్లతో భౌద్ధ మతస్తులు నిలిచారు. చివరగా 7.33 పాయింట్లతో ముస్లింలు నిలవడం గమనార్హం. ఇక యూకేలోఓవరాల్‌గా చూసుకుంటే ప్రతి ఒక్కరి సంతోషం స్థాయిలో సరాసరి 7.38 పాయింట్ల వద్ద నిలిచారు. అయితే ఈ సర్వే కేవలం యూకేలో నివసించే వారితో చసినదే నని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో వారిని ప్రాతిపదికగా తీసుకుని చేసింది కాదు.అలాచేస్తే ఒకవేళ సూచీ పాయింట్లు మారే అవకాశం ఉంటుందేమో? కావచ్చు...అలా కూడా జరగవచ్చు...!




ఏరంగానికి చెందిన సంస్థలో పనిచేసినా,ఎక్కడ ఉద్యోగం చేసినా ఆయా ఆఫీసుల్లో రాజకీయాలు ఉండడం సహజం. తాను ఎదగడం కోసమో, లేదంటే ఇతరులను అణచడం కోసమో, ఇతర కారణాలవల్లో కొంత మంది ఉద్యోగులు ఎక్కడ ఏ ఆఫీసులో పనిచేసినా రాజకీయాలు చేస్తుంటారు. అందుకు అవసరమైన తమ తమ బాస్‌ల వద్ద లాబియింగ్‌కు పాల్పడుతారు. చివరకు ఎలాగైతేనేం... తాము అనుకున్నది సాధించుకోగలుగుతారు. అయితే ఆఫీసుల్లో పనిచేసే ఉద్యోగులందరూ ఈ విధంగా ఉండరు. కొందరు ఇలాంటి రాజకీయలు పట్టించుకోకుండా తమ పని తాము చేసుకుపోతుంటారు. కానీ వారు కూడా ఇలాంటి రాజకీయాల్లో మీరే పైచేయి సాధించేందుకు అవకాం ఉంటుంది.

ప్రతి ఒక వ్యక్తిలో ఏదో ఒక బలహీనత దాగి ఉంటుంది. దాన్ని పసిగట్టి అందుకు అనుగుణంగా ప్రవర్తిస్తే ఆ బలహీనతలు ఉన్న వ్యక్తులు మనకు లొంగి ఉంటారు. ఈ క్రమంలో ఆఫీసులో పనిచేసే ఉద్యోగులు తమ పక్కవారి బలహీనతలను తెలుసుకోవాలి. దీంతో వారిపై ఆధిపత్యం చేసేందుకు అవకాశం లభిస్తుంది. అయితే ఆ బలహీనతనన తెలుకోవాలంటే మాత్రం శత్రువులుగా ఉన్న వారి బలహీనతలను తెలుసుకోవడమే కాదు,సరైన సమయంలో వాటిలో వారిపై అటాక్ చేస్తేనే తగిన ఫలితం ఉంటుంది. అలా కాకుండా ఇతర పరిస్థితుల్లో మనం ఏం చేసినా వాటి వల్ల అంతగా ప్రయోజనం ఉండదు. ఇతరుల పట్ల మనకు తెలిసిన బలహీనతలను మరొకరికి ఎట్టి పరిస్థితుల్లోన చెప్పవద్దు. అలా చేస్తే దాని వల్ల ఇతర వ్యక్తులు మనకన్నా ముందు ఉండి లబ్ది పొందుతారు. శత్రువులుగా ఉన్నవారు ఎప్పుడైనా బలహీనతలను లక్ష్యంగా చేసుకోనే తమ తమ అస్త్రాలను ప్రయోగిస్తారు. ఇలాంటి వాటిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి.

శత్రువులు మనకు పట్టుబడినప్పుడు వారు మనతో స్నేహం చేసేందుకు ముందుకు వచ్చినా వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మకూడదు.

ఎక్కడ ఏ సందర్భంలోనైనా మనం మంచి నడవడిక,ప్రవర్తనతో మెలిగినప్పుడే ఇతరులు మనకు విలువనిస్తారు. అలా కాకుండా ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తే ఇతరుల దృష్టిలో మనం విలువను కోల్పోతాం.

**మూర్ఖులుగా** ఉన్న వారికి ఎలాంటి సలహాలు ఇవ్వకూడదు. పాముకు పాలు పోసి పెంచినా అది విషాన్ని చిమ్ము తుంది. కానీ మనతో మంచిగా ఉండదు. అలాగే చెడు వ్యక్తిని చేరదీసి వారితో స్నేహంగా మెలిగినా వారు మాత్రం మనకు ఎల్లప్పటికీ ఈ చెడే తలపెడతారు. ఎందుకంటే వారికి చెడు చేయడంలోనే తృప్తి లభిస్తుంది.

**యజ్ఞోపవీతం జీవితచందా రూ.2,000/- చెల్లించి, బ్రాహ్మణ అభ్యున్నతికి కృషిచేయండి!**

**జీవితచందాదారునికి సంధ్యావందన వి.సి.డి+సంధ్యావందనం పుస్తకం పంపబడును**


**యజ్ఞోపవీతం పత్రిక ప్రతి బ్రాహ్మణుల హృదయస్పందన.**

**10మంది తో వార్షిక చందా రూ.200/-చొ॥న రూ.2000/- చెల్లించిన మరో కరికి**

**ఉచితంగా పత్రిక పపంబడుతుంది.**

**వివరాలకు: 9966250595.సంప్రదించండి.**

# గోదావవరిలో వేదాలయం



వేద పాఠశాల భవన సముదాయం





విద్యార్థులకు బోధిస్తున్న అధ్యాపకుడు ప్రసాద్ ఘనాపాఠి


ఇష్టంగా చదువుకుంటే ఎంతో కష్టమైన వేదాలను సైతం ఆకళింపు చేసుకోవచ్చును. కృషి,పట్టుదల,దృఢ సంకల్పం ఉంటే ఎంతటి లక్ష్యానైనా నిర్ణీత సమయాని కంటే ముందుగానే చేరుకోవచ్చు. పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని నిరూపిస్తు న్నారు.ఆకివీడు మండల అయి భీమవరంలోని తిరుమల తిరుపతి దేవస్థాన వేద పాఠశాల విద్యార్థులు.

ఈ వేద పాఠశాలను రాష్ట్రపతి ప్రణబ్ముఖర్జీచేతుల మీదుగా ప్రారంభించారు.నాలుగు ఎకరాలసువిశాల స్థలంలో పాఠశాల భవనం, విద్యార్థుల వసతి భవనాలు, పుష్కరిణి, గోశాల, క్రీడా మైదానంతో ఎంతో ఆహ్లాదకరంగా తీర్చిదిద్ద బడింది. ఇక్కడ ఋగ్వేదం,శుక్ల యజుర్వేదం,కృష్ణయజుర్వేదం, సామవేదం,అధర్వణ వేదాన్ని విద్యార్థులకు బోధిస్తున్నారు. ఈ వేదాల్లో అధర్వణవేదం అధ్యయనం సమయం ఏడేళ్ళు కాగా మిగిలిన వేదాలన్నీ 12ఏళ్ళపాటు అభ్యసించాల్సి ఉంటుంది. ఈ విద్యా సంవత్సరంలో 103 మంది విద్యార్థులు అభ్యసిస్తున్నారు.

ఈ అయిభీమవరం వేదపాఠశాల్తులకు వేదాలను అభ్యసించడంలో మంచి ప్రతిభ చూపుతున్నారు. ఫలితంగా పలువురు 12 ఏళ్ళలో పూర్తిచేయాల్సిన కోర్సులను ముందుగానే పూర్తిచేసి గుర్తింపు పొందుతున్నారు.దీనికి నిదర్శనంగా శుక్రయజుర్వేదం శాఖలో 12ఏళ్ళ కోర్సును 6ఏళ్ళలోనే పూర్తి చేసిన గోపరాజు కృష్ణ అనే విద్యార్థి ఇప్పటికే దేశంలోని ప్రముఖ వేదశాస్త్ర సంస్థలు నిర్వహించిన పోటీ పరీక్షలలో ప్రతిభకనబరిచారు. ఈ ఏడాది ఏప్రిల్ 27 నుంచి 30 వరకు కర్ణాటక రాష్ట్రంలోని శృంగేరి మహా సంస్థానం శారదా పీఠం వారు కోయంబత్తూరు నగరంలో నిర్వహించిన పరీక్షల్లో శుక్లయజుర్వేద సంబంధించిన ఘన పరీక్షల్లో ప్రథమస్థానంలో నిలిచారు. దీంతో నిర్వాహకులు యోగ్యతా పత్రం తో పాటు రూ.30వేల నగదును అందజేశారు. అలాగే కూచి దత్త వెంకట ఆంజనేయశర్మ అనే విద్యార్థి శుక్లయజుర్వేదం సలక్షణ ఘనంతం అనే 12 ఏళ్ళ కోర్సును 7ఏళ్ళలో పూర్తిచేశారు. కోయం బత్తూరు నగరంలో ఏప్రిల్లో నిర్వహించిన పోటీ పరీక్షలో శుక్ల యజుర్వేదం క్రమాంతం పరీక్షలో ఉత్తీర్ణుడై గుర్తింపు పత్రాన్ని రూ. 15వేల నగదు బహుమతి పొందారు. ఇదే కోవలో టీయు సాయి ఫణి ,ఏ.సాయికల్యాణ్ ,పి.శాస్త్రి, జి.గోపాల్ ఎం దుర్గాసాయి, ఏ.సాయి రామకృష్ణ అనే విద్యార్థులు కూడా 12ఏళ్ళలో పూర్తిచేయా ల్సిన శుక్లయజుర్వేదం సంరక్షణ ఘనంతం కోర్సును 8,9,10,11 ఏళ్లలోనే పూర్తిచేశారు. వీరు ఇప్పటికే పలు వేద సంస్థల్లో పోటీరీక్షల్లో ప్రతిభను కనబరచారని ప్రిన్సిపల్ లింగాల సత్యనారాయణమూర్తి తెలిపారు. ఈ విద్యార్థుల తదుపరి వేద భాష్యం కోర్సును అభ్యసించడానికి ఆసక్తి చూపుతున్నారని వివరించారు.

**మీ ప్రాంతంలోని వేదపాఠశాల గురించి**
**ఫోటోలతో వ్రాసిపంపండి.**
**ఉచితంగానే ప్రచురిస్తాం.**
**సేకరణకర్తగా మీ పేరును**
**ప్రచురిస్తాం!**
**-సంపాదకులు**

**యజ్ఞోపవీతం పత్రిక ఆత్మీయునిగా మీరు మరో**
**ముగ్గురు ఆత్మీయులను పరిచయం చేయండి!**
**యజ్ఞోపవీతం పత్రిక అభ్యున్నతికి సహకరించండి!!**



# ధర్మసందేహాలకు సమాధానాలు

బ్రహ్మశ్రీ అన్నదానం చిదంబరశాస్త్రి,

**శ్రీమునిగోటి చంద్రశేఖరశర్మ,బెంగళూరు**

ప్రశ్న: *శ్రీశివాష్టోత్తరంలోని -*

***1.అహిర్బుధ్న,2. సేనఘ,3.పూషదంతభిదే***

***3.భగనేత్రభిదే అనే నామాలకు (పదాలకు) అర్థవివరణ ఇవ్వగలరు -***

***జవాబు :-***

**1.అవిర్భుధ్న =** అవి= అంటే పాము.బుధ్న= అంటే మెడ, "అహేరివర్భుధ్న: యస్యస: అవిర్భుధ్న: అనగా పాము వలె మెడ కలిగినవాడు అని అర్థం.పాములో ఏవిధంగా ఉంటుందో అలా శివునకు కూడా కంఠంలో విషం ఉంటుంది.దీనికి మెడలో పాము కలవాడని కూడా చెప్పుకోవచ్చు.

**2.భగనేత్రభిదే=** భగ శబ్ధమునకు ఐశ్వర్యము పూర్తిగా గల కుబేరునిగా భావించాలి. ఒకప్పుడు కుబేరుడు కైలాసానికి వెళ్ళాడు. అక్కడ పార్వతీదేవిని చూచి ఆమె అందానికి ఆశ్చర్య చకితుడై ఒకింత దుష్టదుష్టితో చూచాడు.పార్వతీదేవి గ్రహించి అంతమొందేటట్లు శపించబోగా,శివుడు కుబేరుడు తన భక్తుడని,కాన దుష్టదృష్టిగల కంటిని మాత్రం ఛేదిస్తే చాలని, కుబేరుని కన్నుని పోగొట్టడం జరిగింది. కావున **"భగనేత్ర భేదనునిగా"**శివుడు తెలుపబడినాడు.

**3.పూషదంత భిదే=** అంటే సూర్యుని పన్ను ఊడకొట్టిన వాడని అర్థం. దక్షయజ్ఞం సమయములో సతీదేవి ఆత్మ త్యాగం చేసినపుడు పరమేశ్వరుడు రౌద్రదారుడై తన పరివారముతో ధక్షాద్వర ధ్వంసం చేశారు. ఆదే సమయంలో అక్కడకు చేరిన వారినీ తొక్కేశారు. ఈ విజృంభణలో సూర్యుని పన్ను విరిగి పోయింది.అందుకే **"రవిగాననిచో కవిగాంచునే కదా!"**అనే సమస్యయిస్తే తెనాలి రామకృష్ణుడు **"ఆ రవి వీరభద్ర చరణాహతి దుల్లిన బోసినానోరు..."** అంటూ పూరించెను.

## ధర్మసందేహాలకు సమాధానాలకు కూపన్

పేరు:..........................................................

విలాసం:......................................................

సెల్ నెం:.....................................................

సమస్య.........................................................


..................................................................

..................................................................

..................................................................

పంపేవారి సంతకం.

## వికాస మంత్రాలు



నెప్పి అంటే ..మనల్ని వదిలి వెళుతున్న బలహీనతే!
మన బలం ఎంతగా పెరగాలని అనుకుంటే,ఆ
నెప్పిని మనం అంతగా భరించాలి,మరి !

## నిజమైన బలం

0 మన వల్ల అయ్యేవి చేయడం ద్వారా మనకు శక్తి రాదు.ఒకప్పుడు మనం చేయలేమని అనుకున్న వాటిని అధిగమించినప్పుడే మనకు శక్తి వస్తుంది.

0.పాశ్చాత్య పురాణాల్లోని ధీరులు కండ బలం కలవారు.కానీ భారతీయ పురాణాల్లోని ధీరులు నైతికంగా,ధార్మికంగా బలవంతులు.కండ బలం కంటే మనోబలం నిజానికి శక్తిమంతమైనవి అని స్వామి వివేకానంద చెబుతారు.

0 బుద్ధ భగవానుడు చెప్పినట్లుగా,ఈ లోకంలోని గొప్ప దు:ఖం విడిపోవడంలో ఉంది.మరియు ఈ లోకంలోని నిజమైన గొప్ప శక్తి కరుణలో ఉంది.నిస్వార్ధమే నిజమైన బలం.

0 ఓ దేవా! నేను ఇతరులను బాదిస్తే,వారి క్షమను అర్థించేంత శక్తిని ఇవ్వు!ఎవరైనా నన్ను బాధిస్తే,వారిని క్షమించేంత శక్తిని ఇవ్వు!

**ప్రపంచంలో స్థిరమైనది తప్పనిసరిగా జరిగేవి రెండే రెండు.ఒకటి చావు,రెండు పన్నులు.**

# లక్ష్మీగవ్వల గురించి తెలుసా?



గవ్వలు ఆడుకునేందుకు వినియోగిస్తారు. ఇది పూర్వకాలం ఆట. ఆ గవ్వల్లోనే లక్ష్మీదేవి గవ్వలు కూడా ఉన్నాయట. వాటిని దగ్గర పెట్టుకుంటే సిరిసంపదలు బాగా కలుగుతాయట. అవునా అని ఆశ్చర్యపోకండి. వాటి గురించి తెలుసుకోండి!

!.ఒకప్పుడు దేవుళ్ళకు,రాక్షసులకు మధ్య వైరం వచ్చి ఇద్దరూ కలిసి అమృతం కోసం క్షీరసాగర మథనం చేశారు. గుర్తుందా? అవును ఆ సమయంలోనే ఈ గవ్వలు ఉద్భవించాయట. అప్పటి నుంచి వాటిని ఉపయోగించి అందరూ పూజలు చేస్తున్నారు. దీంతో లక్ష్మీకటాక్షం లభిస్తుందని వారు నమ్ముతున్నారు.

!.డబ్బులేని వారు మా దగ్గర చిల్లిగవ్వ లేదు అని చెబుతుంటే విన్నారు కదా!అవును,అది కరెక్టే,ఎందుకంటే ఒకప్పుడు ఈ లక్ష్మీగవ్వలను డబ్బుకు బదులుగా ఉపయోగించేవారట.కానీ అవి కాలక్రమేణ తక్కువైపోయాయి. అయితే ఆ లక్ష్మీ గవ్వలను పూజమందిరంలో ఉంచి పూజిస్తే నిజంగానే లక్ష్మీ కటాక్షం లభిస్తుందట.అంతేకాదు,ఆ గవ్వలతోపాటు శంఖును ఉంచితే ఇంకా మంచిదట.

!.లక్ష్మీగవ్వలు ఎక్కడ ఉంటే అక్కడ సిరి సంపదలు,సుఖ సంతోషాలు దండిగా ఉంటాయట. వీటిని ఇంట్లోని బీరువాల్లో షెల్ఫ్‌లలో,లాకర్లలో

!.పెట్టుకుంటే చాలా మంచిదట.

!.దీపావళి రోజున ఈ గవ్వలతో ఆటలు ఆడితే చాలా మంచిదట. లక్ష్మీదేవి తనంతట తానుగా వచ్చి సిరిసంపదలను ఇస్తుందట.

!.శివుని జటాజూటంలో నందీశ్వరుడి మెడలో కూడా ఈ గవ్వలు ఉంటాయట. కొన్ని ప్రాంతాల్లో ఈ గవ్వలను ఆడుతూ లక్ష్మీదేవిని ఆహ్వానించి ఆచారం కూడా ఉందట.

!.చిన్న పిల్లలకు మెడలో లేదా మొలలో ఈ గవ్వలను కడితే దృష్టి దోషం లేకుండాఉండాలంటే వాహహనాలకు కూడా ఈ గవ్వలు కట్టవచ్చుట. భవన నిర్మాణ సమయంలో ఏదో ఒక ప్రదేశంలో ఈ గవ్వలు కడితే దృష్టి దోషం రాదట. అదేవిధంగా ఇంటి నిర్మాణం అయిన తరువాత గృహప్రవేశం చేసే సమయములో ఒక గుడ్డలో లక్ష్మీ గవ్వలను వేసి కట్టి గుమ్మానికి కడితే లక్ష్మీదేవిని ఆ కొత్తఇంట్లోకి ఆహ్వానించినట్టు అవుతుందట.

!.పసుపు రంగు వస్త్రంలో ఈ గవ్వలను కట్టి పూజామందిరంలో ఉంచి లలితా సహస్ర నామాలతో కుంకుమార్చన చేస్తే లక్ష్మీదేవి కటాక్షం కలిగి ధనం ఆకర్షింపబడుతుందట.

!.వ్యాపారస్తులు డబ్బులు పెట్టే క్యాష్ కౌంటర్లలో డబ్బులకు తగిలేలా ఈ గవ్వను ఉంచుకుంటే ధనం మిక్కిలిగా వస్తుందట.

!.పెళ్లి కాని వారు ఈ గవ్వలను దగ్గర ఉంచుకుంటే త్వరగా పెళ్లి అవుతుందట. అదే విధంగా వివాహం చేసుకునేటప్పుడు వధూవరుల చేతికి గవ్వలను కడితే నరదృష్టిందదట. కాపురం కూడా సజావుగా సాగుతుందట.ఈ గవ్వలు గల గల లాడుతూ ఉన్న చోట లక్ష్మీదేవి ఎల్లప్పుడూ ఉంటుందట.

## రచయితలకు విజ్ఞప్తి

బ్రాహ్మణులను చైతన్యపరిచే వ్యాసాలు,బ్రాహ్మణ ఔన్నత్యం చాటే వ్యాసాలు,కవితలు,బ్రాహ్మణుల ప్రముఖుల పరిచయాలు(వారిఫోటోతో) మాకు పంపిన మీ పేరుతో ప్రచురించగలం. -సంపాదకులు.


## సంపాదకునితో ముఖాముఖి

ఈ శీర్షికను అతి త్వరలో ప్రారంభిస్తున్నాము. ఏ విషయాలపై అయినా మీరు క్లుప్తంగా, గుండ్రటి అక్షరాలతో వ్రాసి పంపండి. ప్రశ్న అర్ధవంతంగా ఉండాలి.

ఒక పోస్టుకార్డు మీద మాత్రమే వ్రాసి పంపాలి.

**సంపాదకులనితో ముఖాముఖి,కేరాఫ్ యజ్ఞోపవీతం,శివాలయం వాధి,మార్కాపురం-523313,ప్రకాశంజిల్లా,ఏ.పి,కు పంపండి.**

# పూజల్లో పుష్పాలు ఎందుకు వినియోగిస్తారు?



ఏ దేవునికైనా సరి,పూజ చేసే సమయంలో పుష్పాలు వినియోగించడం ప్రాచీనకాలం నుంచి ఆచారంగా మారిపోయింది. అయితే ఈ పుష్పాలు కచ్చితంగా ఎందుకు వినియోగించుకోవాలి ? వాటివల్ల కలిగే ప్రయోజనాలు ఏంటి ? అనే విషయాలు చాలా మందికి తెలిసి ఉండదు. భక్తి పూర్వకంగా, పరిశుద్ధమైన మనస్సుతో ఎవరైతే పుష్పాన్నిగాని,పండును గాని, కొంచెం జలాన్ని గాని సమర్పిస్తారో అలాంటివారి భక్తి నైవేద్యాన్ని తృప్తిగా విందారగి స్తానని శ్రీకృష్ణ భగవానుడు ''గీత''లో చెప్పాడు. ఎవరైతే దైవాన్ని పరిశుద్ధమైన,ఏకాగ్రతగల మనస్సుతో పూజించి తరిస్తారో అలాంటి వారిని ఆ దైవం వెన్నంటి ఉండి కాపాడుతుంది. సాక్షాత్తు శ్రీకృష్ణభగవానుడే తన అర్చనా విధానంలో పుష్పాలను చేర్చాడంటే భగవదరాధనలో పుష్పాల పాత్ర ఎంత అమోఘమైనదో అర్థం సుకోవచ్చు. అందువల్ల పూజా విధానంలో పుష్పాలు తప్పనిసరి అయిన వస్తువులుగా మారాయి.

అయితే దేవునికి సమర్పించే పుష్పం ఏదైనా శుచి,శుభ్రతతో కూడుకున్నదై ఉండాలి. పురిటివారు, మైలవారు,బహిష్టులైన స్త్రీలు పుష్పాలను తాకరాదు.అలాంటివి పూజకు పనికిరావు. అలాగే భూమిపై పడ్డ పుష్పాలు వాసన చూసిన పుష్పాలు,కడిగిన పుష్పాలను పూజకు వినియోగించరాదని శాస్త్రం చెబుతొంది. వాడిపోయినవి,ముళ్ళుతో కూడుకున్నవి,అపరిశుభ్రమైనవి, దుర్గంధ భరితమయిన పుష్పాల వినియోగం శ్రేయస్కరంకాదని శాస్త్రాలు చెబుతున్నాయి. తామర పువ్వులు,కలువ పువ్వులు, జాజులు,చామంతి,నందివర్ధనములు,మందారము, నీలాంబరాలు, కనకాంబరాలు, మాలతి,పారిజాతాలు, పద్మాలు,మంకెన, మునిగోరింట,ఎర్రగన్నేరు,గరుడవర్ధనము,నిత్యమల్లి పుష్పాలు పూజలకు పవిత్రమైనవిగా చెబుతారు.అలాగే కంఠాన గంధాన్ని,చెవిలో పుష్పాన్ని ధరించాలట. జుట్టు ముడిలో తులసీదళాన్ని ధరించరాదట.

సూర్యభగవానుడ్ని,విఘ్నేశ్వరుని తెల్లజిల్లేడు పుష్పాలతో పూజించాలి. విష్ణుభగవానుడిని తులసీదళాలతో ,శ్రీమహాలక్ష్మిని తామర పువ్వులతో,గాయత్రీదేవిని మల్లిక,పొగడ,కుశమంజరి,మందార,మాధవి,జిల్లేడు కదంబ,పున్నాగ,చంపక,గరిక పుష్పాలతో పూజించాలట. అలాగే శ్రీచక్రాన్ని తామరపువ్వులు,తులసీదళాలు,కలవపూలు,జాజి,మల్లె,ఎర్రగన్నేరు,ఎర్ర కలువపూల,గురువింద పుష్పాలతో పూజించాలి. అలాగే మహాశివుని మారేడు దళాలతో పూజిస్తే మంచి కోర్కెలు,మంచి ఆలోచనలు ఉద్భవిస్తాయట.ఎర్ర పుష్పాలు శ్రీమహాలక్ష్మికి ప్రీతికరమైన ఈ పుష్పాలతో పూజవల్ల శ్రీమహాలక్ష్మి సంతుష్టురాలై,అభీష్టసిద్దినిస్తుంది.



# కదంబవనవాసినీ అంటే ఎవరు?

కదంబ వన వాసిని శ్రీ బాల త్రిపుర సుందరీ దేవి. ఈమాత ఉండే క్షేత్రమే త్రిపురాంతక క్షేత్రం. కదంబవనమందు ఉండునది అని అర్థం.కదంబ మనగ వెలుగునీడలకు అతీతమైన చోటు.ద్వంద్వాతీత స్థితి,అచట సుఖ దు:ఖములు లేవు.జయాపజయయులు లేవు.రాగద్వేషాది ద్వందంవ భావములకు చోటు లేదు.సురాసుర విభజన లేదు. ప్రజ్ఞ పదార్థ విభజన లేదు. రజస్తమున్నులు లేవు. మంచి చెడులు,ధర్మాధర్మములు లేవు.కేవలం ముండుటయే ఉండును.ఉండుటయే గాని ఉన్నానను భావన లేదు. అట్టిది కదంబము అని నిర్వికారస్థితి. అట్టి వన మొకటి మనయుందును. సృష్టియందును కలదు.మనయందది సుషుమ్నయందలి హృదయ పద్మమునుండి ఆజ్ఞాపద్మము వరకు వ్యాపించియున్నది. సృష్టియందలి బంగారము,వెండి ప్రాకారముల మధ్య భూమిగ ఏడు యోజనముల విస్తారము కలిగియున్నది.పై విషయము భైరవ తంత్రమున తెలుపబడినది. ఈ వనమందు ఓంకారనాధము అనుశ్యుతముగ నాదించు చుండును.తపస్విజనులగు సిద్ధులు ఈ వనమునందు ఉందురని ప్రతీతి.బహిరంగమున భూమిపై కూడ కడిమిచెట్ల వనమందు నాదోపాసన చేయు ఆచార మొకటి యున్నది.




# రామాయణంలో వివిధ రకాల పాత్రలు-వాటి విశిష్టత

- శ్రీలక్కరాజు శ్రీనివాసరావు,అద్దంకి.సెల్:9847166751.

## శూర్పణక

శ్రీరాముడు వనవాసమునకు సీతాలక్ష్మణులతో బయలు దేరెను. గంగానదీ తీరందాటి దక్షిణాపథములో ప్రవేశిం చెను. శరభంగ,సుతీక్షణ మహామునుల దర్శనము చేసుకొని అగస్త్యుని ఆశ్రమమును సందర్శించెను. ఆగస్త్యుడు రాముని అవతార విశేషము.భవిష్య దర్శనం తెలిసినవాడనుటచే రాముని నివాసయోగ్యముల స్థానము.పవిత్ర గోదావరి నదీ తీరముగల 'పంచవటి' మేలగు స్థలాముగా నిర్ణయించి ఆదేశించెను. మహర్షుల ఆశీస్సులతో పదమూడు సంవత్సరాలు తమ్ముడు లక్ష్మణుడు,సేవలలో భార్య అనురాగములతో ఎలాంటి ,ఇకాకు లు లేకుండా ప్రశాంతముగా గడిచెను.ఒక ఏడాదిలో గడువు ముగుస్తుందనగా పంచవటిని చేరిరి.

శ్రీరాముడిని ప్రశాంతతను, సీతాదేవి భద్రతతను లక్ష్మణుడిపై విశ్వాసమునకు మొదలు వేటలో శూర్పణక పాత్ర ప్రవేశం కావడం అయ్యింది.బహుశా శూర్పణక రాముని నివాసమునకు రాకున్నట్లయితే దండకారణ్యములో ఉన్న రామ లక్ష్మణులను చూడకున్నట్లయితే ఆమె అందాలరాశి సీతాదేవిని చూసి ఉండేదికాదు. ఆమెకు ముక్కుచెవులు ఖండనవే శిక్ష పడి ఉండేది కాదు. రామాయణ కథా గమనానికి ప్రధాన కష్టమైన,క్లిష్టమైన సంఘటన శూర్పణక ఇక్కడికి రావడం రామ లక్ష్మణులను మోహించడం,వారిని వివాహ మాడమని కోరటం, ఆమెతో అన్నదమ్ములు పరిహాసమాడడం.సరసము విరసమై సీతాదేవిని ఆ రాక్షసి మింగబ్రోయి,శిక్షపాలై పోయెను. ఈ సంఘటనల సమాహారమే సీతాపహరణకు నాంధి. రావణ సంహారానికి లంకానగర విధ్వంసానికి ప్రస్థానన అయ్యెను.

శూర్పణక రావణుని చెల్లెలు. కైకశి,విశ్రావసువుల సంతానం.రావణుడు తనతొలి యవ్వన కాలంలో వరబల గర్వితుడై దేవతలపై దాడిచేసినపుడు పొరబాటుగా తమ సోదరి భర్తను సంహరించెను. తర్వాతి జరిగిన పొరపాటుని తెలుసుకొని ఆమెకు దండకారణ్యమును అరణంగా ఇచ్చెను. లంక వీడి శూర్పణక పంచవటి ప్రాంతములో నివసించుచుండెను. ఆమెకు కరదూషణాదులు అండదండగా ఉండేవారు. వారందరూ మానవులను,సాధువులను,ఋషులను తమ హింసాప్రవృత్తితో బాధించుచూ జీవించేవారు.

శూర్పణక తనకు జరిగిన అవమానము తనవారైన కరదూషణలకు చెప్పి రాముడిపై యుద్ధానికి పురిగొల్పెను. 14వేలమంది రాక్షసులను ఒక్క రాముని బాణములతో అంతమై పోయిరి.

కోపం తీరనిదై కామం కప్పిబుచ్చి రాముడిపై కన్నా సీత అందచందాలను రావణునికి వివరించి, ఆమె నీకు తగిన ఇల్లాలు. అందగత్తె అని చేపట్టవలెనని దుర్భోధ చేసెను. రావణుడు చెల్లెలు మాట విని సీతాపహరణకై పూనుకొనెను. శ్రీరాముడు లేనపుడు మోసముతో మారీచుని సాయంతో జానకీమాతను దొంగవలె అపహరించెను.దక్షిణ సముద్రములోగల శత్రుదురుద్దేశ్యమును తన లంకానగరమున అశోక వనములో ఏడాదిపాటు నిర్భంధించెను. నిప్పును ఒడిలో కట్టుకున్నట్లు లోకమాత పావని అగు సీతనునిర్భంధించి చూటిపోటి మాటలతో,పరు ష వాక్యాలతో భయపెట్టి నయానా భయానతో లొంగతీసుకోబోయి విఫలు డయ్యెను. పరస్త్రీ వ్యామోహం రావణుని కీర్తికి,లంకానగర వైభవానికి, అతని బంధుమిత్ర జనులకు,సంపదలకు విధ్వంసకారణ మయ్యెను. శూర్పణకయే ఇన్ని అనర్థాలకు మూలమయ్యెను.

## పాఠకులపేజీ

**ఈ పేజీ పూర్తిగా పాఠకులకే కేటాయించబడింది. యజ్ఞోపవీతం పత్రికలో ప్రచురింపబడిన వ్యాసాలపై,శీర్షికలపై,మీ అభిప్రాయాలు వ్రాయవచ్చు.**

పాఠకులపేజి,కేరాఫ్ యజ్ఞోపవీతం,
5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316




పాఠకుల సేవలో మాకిది 9 సంవత్సరము.

**సాయి సన్నిధి**

సంపాదకులు : ఓరుగంటి మల్లిక్ బాబా భక్తుల ఆత్మీయ మాస పత్రిక

షిర్డీ సాయిబాబాకే అంకితమైన వ్యాసాలు, కథలు, సీరియల్స్ కలిగిన మాస పత్రిక. ప్రతినెల షిర్డీ వార్తలు చూడవచ్చును.

| | |
|---|---|
| వార్షిక చందా | : రూ. 200/- |
| 3 సం॥రాలకు | : రూ. 580/- |
| 5 సం॥రాలకు | : రూ. 950/- |
| జీవిత చందా (14 సం॥) | రూ. 2000/- |

సాయిసన్నిధి ప్రతుల కోసం : సాయిసన్నిధి, శివాలయం వీధి, మార్కాపురం- 523 316. ప్రకాశం జిల్లా. సెల్ : 99662 50595, 99124 17906


## పాఠకులకు విజ్ఞప్తి:-

బ్రాహ్మణ ప్రముఖులు, బ్రాహ్మణ సత్రాలు (నిత్యాన్నదాన) వివ రాలు, వేదపాఠశాలల వివరాలు పంపండి ఉచి తంగా ప్రచురిస్తాం . అలాగే బ్రాహ్మణ ట్రస్టులు గురించి పం పండి వాటిని మీపేరుతో ప్రచురిస్తాం. -సంపాదకులు.

## ధర్మసందేహాల ప్రశ్నలు పంపుటకు కూపన్

పేరు:..........................................................................

ఊరు:..........................................................................

మీప్రశ్న:......................................................................

..................................................................................

..................................................................................

పంపినవారి సంతకము.

# రోజూ ఉదయాన్నే ఈ నాలుగు పనులు చేస్తే విజయం మీవెంటే!

అల్లర్లు,గొడవలతో రోజును ఎవరైనా ప్రారంభిస్తే వారికి ఇక ఆరోజంతా చికాకుగా ఉంటుంది. ఏ పనీ చేయబుద్ధి కాదు. ఇక ఉద్యోగులైతే దాని ప్రభావం వారి పనిపై పడుతుంది. ఈ క్రమంలో ఉన్నతాధికారుల నుంచి మొట్టికాయలు కూడా పడవచ్చు. అయితే ఇలా మాత్రం రోజును ఎవరూ ప్రారంభిం చాలని కోరుకోరు. మనస్సు చాలా ప్రశాంతంగా ఉంచుకుని రోజును ప్రారంభించేందుకు ప్రయత్నిస్తారు. అయితే..ఇది కాదు. ఇప్పుడు మేం చెప్పబోయే కింది సూచనలను రోజూ ప్రారంభం లో పాటిస్తే దాంతో లక్ కలసి వస్తుంది. అంతా శుభమే జరుగు తుంది. ఉద్యోగస్తులైతే కేడర్‌లో ముందుకు సాగుతారు. ఆ సూచనలు ఏమిటో ఇపుడు తెలుసుకుందామా మరి!

**బెల్లం:-**

ఉదయాన్నే ఇంటి నుంచి బయటకు వెళ్ళేటప్పుడు కొద్దిగా బెల్లం తిని నీటిని తాగాలి.అనంతరం బయటికి వెళ్లాలి. ఇలా చేయడం వల్ల శరీరానికి శక్తి అందడమే కాదు,రోజంతా ఉత్సాహంగా ఉంటారు. దాంతోపాటు పాజిటివ్ ఎనర్జీ వెన్నంటి ఉంటుంది.అప్పుడు ఏపని చేసినా విజయం సిద్దిస్తుంది.

**ఆశీస్సులు:-**

ఇంటి నుంచి బయటికి వెళ్లేటప్పుడు పెద్దల ఆశీస్సులు తీసుకోవాలి. అలా తీసుకునే క్రమంలో వంగుతారు. ఆ స్థితిలో రక్తసరఫరా మెదడుకు ఎక్కువగా జరిగి ఆ భాగం అంతా చాలా చురుకుగా అవుతుంది. దీంతో ఆలోచనా శక్తి పెరుగుతుంది. అంతేకాదు ఇలా చేయడం వల్ల పితృ దోషం పోతుందట. దీంతో అదృష్టం కలసి వస్తుందట. పెద్దవాళ్ళ ఆశీస్సులు తీసుకుని ఇంటి నుంచి వెళితే అంతా మంచే జరుగుతుందట.నెగటివ్ ఎనర్జీ నుంచి బయట పడవచ్చునట.

**అరచేతులను చూడడం:-**

ఉదయం నిద్రలేవగానే ఉవరి అరచేతులను వారు చూసుకోవాలి. రెండు అరచేతులను దగ్గరగా పెట్టి చూడాలి. ఇలా చేయడం వల్ల యేతి వేళ్ల చివర్లో ఉండే లక్ష్మీదేవి,మధ్యలో ఉండే సరస్వతీ దేవి,మణికట్టు వద్ద ఉండే బ్రహ్మ,ఈ ముగ్గురి ఆశీస్సులు మనకు లభిస్తాయట. దీంతో విద్య,జ్ఞానం,ధనం అన్నీ సమకూరుతాయట.

**అద్దం :-**

దంపతులు తమ తమ బెడ్ రూంలలో అద్దాలను అస్సలు పెట్టుకోరాదు. అలా చేయడం వల్ల వారి వైవాహిక జీవితం దెబ్బ తింటుందట. లన్నీ సమస్యలే కలుగుతాయట. అలా అద్దం పెట్టుకుని ఉదయాన్నే చూస్తే ఇక అంతా అశుభమే జరుగుతుందట. ఏదీ కలసి రాదట.

చందాదారులకు గమనిక: ప్రతినెలా 20వతేదీలోగా మీకు "యజ్ఞోపవీతం"పత్రిక అందనట్లయితే 20-30లోగా మీరు మీచందానెంబరు తెలుపుతూ, సెల్:9966250595కు యస్.యం.యస్.తెలపండి!

యజ్ఞోపవీతం పత్రిక
ఉన్న ఇంట
సకల సౌభాగ్యాలే !

యజ్ఞోపవీతం చేతపట్టి బ్రాహ్మణుడిగా
గర్వపడండి!
బ్రాహ్మణ కార్పోరేషన్ సేవలను
వినియోగించుకొని
తలెత్తుకు జీవించండి!
తోటి బ్రాహ్మణునికి సహాయపడండి !!

# ప్రతి పెట్రోల్ బంకులో ఈ ఏడు సదుపాయాలు ఉండాలి?

**వినియోగదారుడా! మేలుకో!**




**టూ**విల్లర్,త్రీవిల్లర్,ఫోర్ విల్లర్ ...ఇలా వాహనం ఏదైనా ఇంధనం అయిపోతుంటే చాలు చాలా మంది పెట్రోల్ పంప్‌లకు వెళ్ళడం ఇంధనం నింపుకోవడం ఇదే చేస్తారు. అయితే మీకు తెలుసా? ఏ కంపెనీకి చెందిన పెట్రోల్ పంప్‌లో అయినా వినియోగదారుల సౌకర్యార్థం పలు సదుపాయాలను ఏర్పాటు చేయాలి. అవి అప్పనిసరి. అలా చేయలేకపోతే ఆ కంపెనీకి చెందిన ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయవచ్చు. వారు కూడా స్పందించకపోతే రెవిన్యూ అధికారులకు (లోకల్ తహశీల్దార్, జాయింట్ కలెక్టర్)కు ఫిర్యాదు చేయవచ్చు. ఈ క్రమంలో అసలు పెట్రోల్ పంప్‌లలో వినియోగదారులకు లభ్యమయ్యే సదుపాయాలు ఏమిటో తెలుసుకుందాం! ఏకంపెనీకి చెందిన పెట్రోలు పంపుల్లో అయినా ఈ క్రింది సదుపాయాలు ఖచ్చితంగా కల్పించాలి.అవి ఏమిటంటే-

**1.**వాహనాల్లో ఖచ్చితంగా గాలి నింపాలి.తాగునీటిని అందించాలి. వినియోగదారులకు ఏవైనా గాయాలు అయితే ప్రథమ చికిత్స చేసేందుకు గాను ఫస్ట్ ఎయిడ్ బాక్స్‌ను అందుబాటులో ఉంచాలి.

**2.**వినియోగదారులకు ఏవైనా ఫిర్యాదులు ఉంటేవాటిని పరిష్కరించుకునేందుకు కంప్లెయింట్ బాక్స్‌లను ఏర్పాటు చేయాలి. ఖచ్చితంగా మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలి.

**3.**అగ్ని ప్రమాదాలు ఏర్పడితే వాటినుంచి రక్షణ పొందేందుకు గాను ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు,ఇసుకతో నిండిన బక్కెట్లను ఏర్పాటు చేయాలి.

**4.**ఇంధన ధరలను ఆ పంప్ పనిచేసే సమయ వేళలను తెలిపే చార్ట్‌లను ఏర్పాటు చేయాలి.

**5.**సదరు పెట్రోలు పంపు యజమాని పేరు,ఫోన్/సెల్ నంబరు,ఇతర వివరాలతోపాటుఆ పంపుకు ఉన్న లైసెన్సు వివరాలను తెలిపే బోర్డులను ఏర్పాటు చేయాలి.

**6.**ఇంధన నాణ్యతను పరిక్షించేందుకుగాను ఏ పెట్రోలు పంపులోనైనా ఫిల్టర్ పేపర్ టెస్ట్,డెన్సిటీచెక్‌లను విధిగా ఏర్పాటు చేయాలి. ఫిల్టర్ పేపర్ టెస్ట్ ఎలా చేయాలంటే ఒక ఫిల్టర్ పేపర్‌ను తీసుకొని,దానిపై కొన్ని చుక్కల పెట్రోలు వేయాలి.అది రెండు నిముషాలలో ఆవిరి అవుతుంది. దాంతోపాటు పెట్రోలు చుక్కలు పడిన ప్రాంతంలో పింక్ కలర్‌గా పేపర్ మారుతుంది. ఒకవేళ ఆ కలర్ కాకుండా వేరే ఏ కలర్ వచ్చినా ఆ పెట్రోలు నాణ్యమైంది కాదని గుర్తించాలి. వెంటనే అప్రమత్తమై ఫిర్యాదు చేయాలి.

**7.**డెన్సిటీచెక్ చేసేందుకు రూ.500 యం.యల్ కెపాసిటీకలిగిన జార్ హైడ్రోమీటర్,థర్మామీటర్ వంటివి అవసరమౌతాయి. వాటిని పెట్రోలు బంకు వారు ఏర్పాటు చేయాలి.వినియోగదారులు ఆయా పరికరాలను తీసుకొని జార్‌లో 2/4వంతు ఇంధనం నింపాలి.అనంతరం హైడ్రోమీటర్,థర్మామీటర్లతో డెన్సిటీ ఉష్ణోగ్రత వంటి వాటిని రాకార్డుచేయాలి.ఆతర్వాత పెట్రోలు బంఉలో ఉండే డెన్సిటీచార్టుతో ఆవివరాలకు పోల్చి చూడాలి. ఏవైనా అనుమానస్పధంగా వివరాలు రికార్డు అయితే అపుడు ఫిర్యాదు చేయాలి.

**పెట్రోలు బంకుల్లో మోసం చేస్తే ఈనెంబర్లకు ఫోన్ చేయండి:**

పెట్రోలు బంకుల్లో మోసం జరిగితే పెట్రోలు/డీజిల్ కొలతల్లో ఎటువంటి తేడా గమనించినా వెంటనే 1800233555, 1800224344అనే టోల్‌ఫ్రీ నంబర్లకు కాల్ చేయాలని తూనికల కొలతల శాఖ అధికారులు పేర్కొన్నారు.అక్రమాలకు పాల్పడిన పెట్రోలు బంకులపై తూనికల కొలతల యాక్ట్ 2009,2011ప్రకారం కేసులు నమోదు చేస్తారు. ఫోన్ ద్వారా కాకుండా డైరెక్టు వెబ్‌సైటు ద్వారా కూడా ఫిర్యాదులు చేయవచ్చు. ఏ కంపెనీ పెట్రోలు బంకులో మోసం జరుగుతుందో డైరెక్టు ఆ కంపెనీ అఫిషియల్ వెబ్‌సైట్‌కి వెళ్ళి సదరు పెట్రోలు బంకు వివరాలు నమోదు చేసి దానిపై ఫిర్యాదు చేయవచ్చు.

# జపం అంటే ఏమిటి? జపంలో ఎన్నిరకాలు తెలుసుకుందాం!



**భ**గవంతుడిని ఆరాధించే పలు విధానాల్లో చాలా ముఖ్యమైనది, అందరూ సులభంగా చేయగలిగినది జపం. ఏదో మొక్కుబడిగా కాకుండా కాల క్షేపానికి కాకుండా ఓ నియమం ప్రకారం జపం చేస్తే అద్భుతమైన ఫలితాలు పొందవచ్చు. శాస్త్రాలు సైతం పేర్కొన్నాయి. కానీ రోజుకు ఎన్ని సార్లు జపం చేయాలి? ఏ విధంగా చేయాలి? అనే నియమాలు చాలా ఉన్నాయి. అవేమిటో ఇపుడు మనం తెలుసుకుందాం!

**వాచికశ్చ ఉపాంశుశ్చ మానసస్త్రీవిధ: స్మృత:**
**త్రయాణాం జపయజ్ఞానాం శ్రేయాస్ స్యాదుత్తరోత్తరమ్**

వాచికము,ఉపాంశువు,మానసికము అనే మూడు విధానాల్లో జపం చేయవచ్చు. బయటకు వినిపించే విధ:గా భగవంతుడిని స్మరిస్తే దాన్ని వాచికము అని,శబ్దాలేవీ బయటకు రాకుండా కేవలం పెదవులు కదుపుతూ,నాలకతో చేసే జపాన్ని ఉపాంశువు అని అంటారు. నాలిక,పెదవులు రెండూ కదపకుండా,నిశ్చలంగా మౌనంగా మనస్సు లోపలే చేసే జపాన్ని మానసికము అంటారు.

**హస్తౌ నాభిసమౌ కృత్వా ప్రాతస్సంధ్యా జపం చరేత్**
**హృత్సమౌ తు కరౌ మధ్యే సాయం ముఖ సమౌ కరౌ**

ప్రాత:కాలంలో జపం చేసేటప్పుడు చేతులను నాభి వద్ద పెట్టుకుని,మధ్యాహ్నం వేళ జపం చేసేటప్పుడు హృదయము నకు పెట్టుకొని చేయాలి. సాయత్రం జపం చేసేటప్పుడు చేతులను ముఖానికి సమాంతరంగా ఉంచుకోవాలి. అలాగే చందనపూసలు, అక్షతలు, పువ్వులు,ధాన్యం,మట్టిపూసలతో చేసిన జపమాలను ఉపయోగించరాదు. సింధూరపూసలు,దర్భ,ఎండిన ఆవుపేడ పూసలు,రుద్రాక్షలు,తులసి పూసలు లేదా స్పటిక సూసలతో చేసిన జపమాలలు శ్రేష్టం అని పురాణాలు తెలుపుతునానయి. జపమాలలోని పూసలు ఖచ్చితంగా 108 ఉండేలా చూసుకోవాలి. జపమాల యొక్క రెండు కొసలను కలిపి పూసను **"సుమేరు పూస"**అంటారు. జపము చేసేటప్పుడు జపమాల కనిపించకుండా పైన ఒక పొడి వస్త్రాన్ని కప్పాలి. జపమాలను ఉంగరపు వ్రేలు పై నుండి చూపుడు వ్రేలిని ఉపయోగించకుండా బొటన వ్రేలితో పూసలను లెక్కించాలి. సుమేరు పూసను దాటి ముందుకు పోకుండా మాలను వెనుకకు త్రిప్పి జపము చేయాలి.

## షడ్రుచులలో ఒకటి అయిన ఉప్పు చేసే ఉపకారాలేంటో తెలుసుకుందాం!

ఉప్పు భూమిమీద జంతువులన్నింటి మనుగడకు కావలసిన లవణం. ఇది షడ్రుచులలో ఒకటి. ఉప్పులో అత్యధికశాతం ఉండే రసాయనం సోడియం క్లోరైడ్.ఉప్పు ఆహార పదార్ధములకు రుచిన ఇస్తుంది. ముఖ్యంగా మన భారతీయ వంటకాలలో ఉప్పుది ఒక ప్రధాన స్ధానం.ఉప్పుని మనం తక్కువగా అంచనా వేయలేం. అది మన ఆరోగ్యానికి ఎంతో అవసరం. అలాగే మితిమీరి వాడితే అనారోగ్యాలను తెచ్చి పెడుతుంది. ఉప్పుతో కలిగే ఆశ్చర్యకరమైన ప్రయోజనాల గురించి చెప్పుకొందాం!

**1.**స్నానం చేశాక మెత్తని ఉప్పుతో గరుకుగా ఉండే శరీరభాగాలు మోచేతులు,మోకాళ్ళ వంటి భాగాల్లో రుద్దడం వలన చర్మంపైన మృత కణాలు పోయి చర్మం మృదువుగా మారుతుంది.

**2.**నల్లబడిన వెండి సామాగ్రిని ఉప్పుతో తోమి కడిగి,తుడిచి ఆరనిస్తే కళగామారతాయి.

**3.**ఐరన్ బాక్సు అడుగున క్లాత్‌ను అంటుకొని ఏర్పడిన మరకలు ఉంటే వాటిని ఉప్పుతో పోగొట్టవచ్చు.బ్రౌన్ పేపర్‌మీద మెత్తని ఉప్పును వేసి,వేడిగా ఉన్న ఐరన్ బాక్సుతో దాన్ని ఇస్త్రీ చేసినట్లుగా తోమాలి. బాక్సు చల్లారాక గుడ్డతో తుడిచి వేయాలి.

**4.**ఒకవందు మెత్తని ఉప్పును,రెండు వంతులు బేకింగ్ షోడాను కలుపుకొని పళ్ళుతోముకుంటే పళ్ళు తెల్లగా మెరుస్తాయి. అలాగే ఈ మిశ్రమం పళ్ళపై గారను తొలగించి,చిగుళ్ళ ఆరోగ్యాన్ని పెంచుతుంది.

**5.**ఒకసారి కోసాక యాపిల్,బంగాళదుంపలు నల్లబడిపోతాయి. ఉప్పు కలిపిన చల్లటినీటిలో ఈ ముక్కలను వేసి ఉంచితే అవి నల్లబడకుండా ఉంటాయి.

**6.**ఫ్రిజ్‌ని తుడిచేటప్పుడు ఉప్పు,వంటషోడా కలిపిన నీటిని వాడండి. మచ్చ,జిడ్డు,వాసనలు పోతాయి.

**7.**దోమ కుట్టుడువలన మంటగా ఉంటే తడిచేసిన ఉప్పును ఆప్రాంతంలో రాసితోమాలి.

**పనిచేయకుండా కేవలం దేవుడిమీద విశ్వాసం కలిగి ఉండమంటే చావుతో సమానమే.**



# పురాణ మీమాంస

శ్రీ కప్పగంతుల సుబ్బరామ సోమయాజులు సిద్ధాంతి,
సెల్ : 9848520336.

గత సంచిక తరువాయి . ..

***ప్రశ్న: దేవతా సంబంధమైన దీక్షలు,యజ్ఞములు,యాగములు మధ్యలో ఆపవచ్చా?***

**జవాబు:** ప్రారంభించిన కార్యము పూర్తిచేయడమే లక్ష్యంగా చేయుటకు దీక్ష అంటారు. సానుకూలంగా కార్యాంతం చూస్తే అది కార్యసిద్ధి ఇచ్చున దీక్ష అవుతుంది.**"దీక్షా అస్యసంయాత దీక్షిత:"**అలాగ దీక్షగా ఉన్నవాడు దీక్షితుడు అవుతాడు. భగవద్గీతలో **"కర్మణ్యేవాధి కారస్యే,మాఫలేషు కదాచన"** వంటి శ్లోకాలతో చెప్పినదంతా దీక్ష యొక్క గొప్పతనమే. లక్ష్యం లేని జీవితం వృథా అని మన శాస్త్రజ్ఞుల అభిప్రాయం. అందుకే లక్ష్యం సాధించడం కొరకు ఒక దీక్ష అనే నియమం ఏర్పరిచారు. కర్తవ్యం మధ్యలో వదిలివేయడం వలన దీక్షాలోపం జరుగుతుంది. తద్వారా లక్ష్యం చెడుతుంది. అది అభివృద్ధి హేతువుకాదు. దీక్ష అంటే అర్థం కాలము,నియమములు పాటిస్తూ చేయు వ్రతములు కాలము,నియమములు పాటించి చేయు ప్రతి పనికీ దీక్షఅని పేరు. భవానీ దీక్ష,అయ్యప్ప దీక్ష అనేవి 41రోజుల కాలం ఉంటాయి కదా! పురుడు,మైలా వంటివి సంభవించినపుడు అవి భంగం అవుతాయి. ఆ సందర్భంలో మరలా దీక్ష సంకల్పించి దీక్ష మరలా 41రోజులు పూర్తి చేయవలసిందే. భగం కలిగినది కదా అని దీక్ష విరమిస్తే,అది చెడు ఫలితాలను ఇస్తుంది. ఇక యజ్ఞములు,యాగములు మధ్యలో ఆపరాదు. యజ్ఞయాగములు పూర్తి చేయుట వలననే లోకం సుభిక్షంగా ఉంటుంది. యజ్ఞం, యాగం సత్పురుషులు లోకంలో ఉన్నంతవరకే. లోకంలో మంచి జరుగును. అనివార్యకారణాలు యజ్ఞం మధ్యలో వచ్చినా,యజ్ఞం పూర్తి చేయవలసినదే. **దీనికి ఉదాహరణ:** దక్ష యజ్ఞం. దక్షుడు చేసిన పనికి సతీదేవి ఆత్మార్పణం చేయడం. వెంటనే శివుఉడ వీరభద్ర గణములు పంపడం,వారు దక్షయజ్ఞం ధ్వసం చేశారు కదా! పరమేశ్వరుడు శాంతించగనే మొదటి చేసిన పని దక్షునికి మేక తల పెట్టి ప్రాణం పోసి,యజ్ఞం పూర్తి చేయించారు. సాక్షాత్ శివుడు అనుగ్రహం ఉన్నప్పుడు దక్షయజ్ఞం పూర్తి అయినట్లే అని ఆపకుండా యజ్ఞ: పూర్తి చేయించారు. పూర్ణాహుతి కానిదే యజ్ఞం అవ్వదు. యజ్ఞం మధ్యలో ఆపడం జరికాదనే పరమేశ్వరుడు దక్షుని చేత యజ్ఞం పూర్తిచేయించాడు.

**మరొక ఉదాహరణ:** బలిచక్రవర్తిని వామనుడు దానం అడిగాడు. ఆయన ఇచ్చాడు. అయితే బలిని సుతలమునకు పంపు విషయం యజ్ఞం పూర్తిచేసిన తర్వాతనే జరిగినది. శ్రీమద్ భాగవతములో అష్టమ స్కంధం 23వ అధ్యాయంలో శ్రీహరి వామనావతాఆరములో రెండు పాదములతో భూమి, ఆకాశమును ఆక్రమించాక బలిఇచక్రవర్తి స్వామీ! మీ మూడవ పాదం నా శిరమున ఉంచుము అన్నాడు. బ్రహ్మ శ్రీహరితో బలిని శిక్షింప వలదు అని ప్రార్ధించాడు. సరే! శ్రీహరి బలిని సుతలమునకు పొమ్ము! అని సుతములలో ప్రహ్లాదునితో కలిశి ఉరదుము. నీకు నేనే రక్ష. అని తెలిపి శుక్రాచార్యుని పిలిచి బ్రాహ్మణ శ్రేష్ఠుడా! యజ్ఞము చేయువాడు నీకు శిష్యుడగు బలి. యజ్ఞమున ఏ దోషములు న్యూనత ఉన్నదో వానిని పూర్తిచేయుము. బ్రాహ్మణుల ద్రష్టిచే ప్రవవర్తకుడవు.యజ్ఞముల ప్రదాతవు. యజ్ఞపురుషుడవు. నిన్ను పూజించిన ఈ బలిచక్రవర్తి యజ్ఞములో కర్మ వైషమ్యము ఎట్లు కలుగును? అయిననూ నీ ఆదేశములు పాటించెదను. అని యజ్ఞం పూర్తి చేసినాడు. సాక్షాత్ యజ్ఞఫల ప్రధాతలు పరమేశ్వరుడు దక్షయజ్ఞం లోనూ,శ్రీహరి బలిచక్రవర్తి యజ్ఞంలోను ఈ ఆదేశము చేశారంటే యజ్ఞం మధ్యలో అపరాధమే కదా. శాస్త్రం.

***ప్రశ్న: పౌర్ణమినాడు అక్షరాభ్యాసం చేయవచ్చా?***

**జవాబు:** పౌర్ణమి అనధ్యయన దినము. అనధ్యయనము అనగా చదువుటకు పనికిరానిది. అధ్యయనం చేయకూడని తిథిని అనధ్యయనంగా పిలుస్తారు.పాడ్యమి,చతుర్దశి,అష్టమి,పౌర్ణమి,అమావాస్యలను అనుధ్యయనంగా పరిగణిస్తారు. వీటిలో అధ్యయనమే పనికిరాదు. కనుక అక్షరాభ్యాసం కూడా పనికి రాదని,ఉపనయనం చేయరాదని జ్యోతిష శాస్త్రరీత్యా నిర్ధారించారు.

***ప్రశ్న: అప్పుచేసి,ఇతరత్రా సంపాదించిన సొమ్ముతో క్షేత్ర దర్శనం చేయవచ్చా?***

**జవాబు:** అప్పుచేసి,దొంగతనం చేసి,మోసం చేసిన సొమ్ముతో ఏ విధమైన పూజాదికములు చేయరాదని శాస్త్రం చెబుతుంది. సంపాదించిన సొమ్ముతో మాత్రమే చేయాలి. మోసం,దొంగతనం వంటిది ఉంటే మీరు చేసిన పూజలు ఆ మోసపోయినవారికి కూడా ఫలితాన్నిస్తాయి. అలాగే మరలా త్వరగా తీర్చగల శక్తి ఉన్నప్పుడు తాత్కాలికంగా అప్పుతీర్చుకొని,పూజలు,క్షేత్రదర్శనం వంటివి చేయవచ్చు.అయితే అప్పు తీర్చకపోతే పూజలు,క్షేత్రదర్శనం వంటివి ఫలితాన్నివ్వవు.ఇంకి యాచనం చేసి సంపాదించిన సొమ్ముతో ఆర్భాటాలకు పోకుండా చేయుపూజలు క్షేత్రదర్శనం మంచి ఫలితాఆన్నిస్తాయి.మనం వ్రతకథలు పరిశీలించినపుడు ఈ విశేషములు అక్కడక్కడా నిక్షిప్తమై మనకు దర్శనమిస్తాయి. మనవారు చెప్పే వ్రత కథలలో సువర్ణ ప్రతిమ దేవుని విగ్రహాల నుండి మట్టి విగ్రహాల వరకు ఆరాధనకు ప్రాధాన్యత నిచ్చారు.శక్తానుసారంగానే పూజాదికాలు చేయమన్నారు. తనకు గానీ,ఇతరులకు గానీ ఇబ్బంది కలిగించే రీతిగా ద్రవ్యం సంపాదించి పితృదేవతా కార్యములు చేయరాదు.

మహిళా పేజి

# మహిళలందరూ తెలుసుకోవలసిన నిర్భయ చట్టం



గత నాలుగున్నరేళ్ల కిందట దశ రాజధాని నగరం ఢిల్లీలో జరిగిన దారుణ సంఘటన గురించి అందరికీ తెలిసిందే. ఢిల్లీ నడివీధుల్లో కొందరు మృగాళ్లు రెచ్చిపోయి ఓ యువతిని అత్యంత దారుణంగా హింసుస్తూ అత్యానారం చేశారు. దీంతో ఆ సంఘటన అప్పట్లో సంచలనం సృష్టించింది. దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజలు స్వచ్ఛందంగా రోడ్లపైకి వచ్చి ఆ బాధిత యువతి పేరిట కొత్తగా నిర్భయ ఘటన తరువాత కేవలం 4నెలల్లోనే కొత్త చట్టానికి రూపకల్పన చేసే అమలులోకి తెచ్చారు. దీంతో 2013 ఏప్రిల్ 3 నుంచి మన దేశంలో నిర్భయ చట్టం అమలులోకి వచ్చింది. అయితే ఆ చట్టం వల్లే ఆ బాధితురాలు నిర్భయ కుటుంబ సభ్యులకు న్యాయం జరిగింది. ఆ ఘటనకు పాల్పడిన దోషువలే సుప్రీంకోర్టు మరణశిక్ష విధించింది. నిందుతులను అప్పలు క్షమించరాదని కోర్టు చెప్పింది. దీంతో వారికి త్వరలో ఉరిశిక్ష అమలు చేయనున్నారు. ఈ క్రమంలోని దేశవ్యాప్తంగా ఉన్న మహిళలకు నిర్భయ చట్టం భరోసాను ఇస్తుంది.

నిర్భయ చట్టంలో ఉన్న పలు అంశాలివి:–

1.మహిళలపై లైంగిక దాడులకు పాల్పడేవారు,లైంగికంగా వేధించేవారు మాత్రమే కాదు.వారిని అసభ్యంగా చూసినా,వారిని తాకినా,సైగలు చేసినా,అసభ్యంగా ప్రవర్తించినా ఎవరూ కూడా నిర్భయ చట్టం తప్పించుకోలేరు. గతంలో ఇలాంటి నేరాలకు సాధారణ జైలు శిక్ష ఉండేది. గరిష్టంగా 3ఏళ్ల వరకు మాత్రమే శిక్షలు వేసేవారు. కానీ ఇప్పుడు అలా కాదు,నేరం తీవ్రంగా ఉంటే చివరికి మరణశిక్ష కూడా విధిస్తారు.

2.ప్రస్తుతం మృగాళ్లు మహిళల వైపు కన్నెత్తి చూబాలన్నా భయపడాల్సిందే.వెంటపడి వేధిస్తున్నాడని పురుషుడిపై రెండోసారి కేసు పెడితే అతడికి నాన్ బెయిలబుల్ వారెంట్ ఇష్యూ అవుతుంది.

3.పదే పదలైంగిక దాడికి పాల్పడేవారికి,మహిళలను గాయ పరచి,అవయవాలు పనిచేయకుండా చేసే వారికి మరణ శిక్ష పడుతుంది.

4.యాసిడ్ దాడులకు ఇప్పుడు 10ఏళ్ల వరకు జైలు శిక్ష పడుతుంది. లైంగిక వేదింపులకు గరిష్టంగా 3ఏళ్ల వరకు చెడు ఉద్దేశ్యంతో తాకితే 7ఏళ్ల వరకు,సైగలు చేస్తే 3ఏళ్ల వరకు కఠిన శిక్ష వేస్తారు.

5.నిర్భయ ఉదంతంలో ఓ మైనర్ కూడా ఉన్న నేపథ్యంలో మైనర్ల వయస్సు పరిమితిని 18 నుంచి 16సంవత్సరాలకు కుదించారు,

6.మహిళలను బలవంతంగా వ్యభిచార వృత్తిలోకి దించిన వారికి కూడా గరిష్టంగా 10ఏళ్ల జైలు శిక్షను విధించేలా చట్టంలొ మార్పు చేశారు.

7.యాసిడ్‌దాడి చేసిన వారికి 326ఏ సెక్షన్ ప్రకారం పదేళ్లకు తక్కువ కాకుండా శిక్ష వేస్తారు, తీవ్రతను బట్టి యావజ్జీవ శిక్ష కూడా విధించేందుకు అవకాశం ఉంది, బాధితురాలికి హాస్పటల్ ఖర్చులు చెల్లించాలి.

8.యాసిడ్ దాడికి యత్నిస్తే 326బి సెక్షన్ ప్రకారం పదేళ్ల నుంచి ఏడేళ్ల వరకూ కఠిన కారాగార శిక్ష పడుతుంది.

9.లైంగిక వేదింపులకు గురి చేస్తే సెక్షన్ 354ఏ ప్రకారం 3ఏళ్ల వరకు శిక్ష వేస్తారు.లేదా నష్టపరిహారం విధిస్తారు. ఒక్కోసారి ఇవి,రెండూ విధించే అవకాశం ఉంటుంది.

10.చెడుఉద్దేశంతో తాకితే 354బి సెక్షన్ ప్రకారం 3ఏళ్ల నుంచి 7ఏళ్ల వరకూ శిక్ష పడుతుంది.

11.నగ్నంగా ఉన్న స్త్రీని చూస్తే సెక్షన్ 354సి ప్రకారం 3ఏళ్ల వరకు శిక్ష విధిస్తారు.

12.వెక్కిరించడం,కనుబొమ్మలు ఎగరేయడం,తప్పుడు సంకేతాలు ఇవ్వడం పనులు చేస్తే సెక్షన్ 354డి ప్రకారం ఒక సంవత్సరం నుంచి 3ఏళ్ల వరకు శిక్ష విధిస్తారు.

ఆరోగ్య యజ్ఞం

# ఈ టిప్స్ పాటిస్తే పసుపురంగులో ఉన్న దంతాలు వెంటనే తెలుపురంగులోకి మారతాయి.



దంతాలు పచ్చగా గారపట్టి ఉంటే ఎవరికీ నచ్చదు. తెల్లగా ఉండాలనే ఎవరైనా కోరుకుంటారు. లేదంటే నలుగురిలోకి వెళ్ళినపుడు ఇబ్బంది కలుగుతుంది కదా! అయితే దంతాఆలను తెల్లగా మార్చుకునేందుకు ఇప్పటికే చాలామంది అనేక టూత్‌పేస్ట్‌లు,పౌడర్లు,బ్రెష్‌లు మార్చి ఉంటారు. అయినా సరైన ఫలితం రాక నిరిశచెంది ఉంటారు. కానీ ఇప్పుడు అందుకు చింతించాల్సిన పనిలేదు. ఎందుకంటే కింద ఇచ్చిన పలు టిప్స్ పాటిస్తే దంతాలను చాలా త్వరగా తెల్లగా మార్చుకోవచ్చు. ఆటిప్స్ ఏమిటో ఇపుడు తెలుసుకుందాం.

**1.స్ట్రాబెర్రీల పేస్ట్ :** రెండు,మూడు స్ట్రాబెర్రీలను తీసుకొని బాగా నలపాలి.ఆ మిశ్రమంలో కొద్దిగా సముద్ర ఉప్పును కలపాలి. దీనితో పేస్ట్‌లా తయారవుతుంది. దాంతో బ్రెష్ చేసుకోవాలి.ఆ తర్వాత కడిగేయాలి.ఇలా 15రోజులకొకసారి చేసినా చాలు. దంతాలు తెల్లగా మారుతాయి. దంతాఆలపై ఎనామిల్ పోకుండా ఉంటుంది.

**2.అరటిపండు తొక్క:** అరటిపండు తొక్కను తీసుకొని దానిలోపలివైపు భాగముతో దంతాలను తోముకోవాలి. ఆతర్వాత 5నిముషాలు ఆగి యధావిధిగా బ్రెష్ చేసుకోవాలి.దీంతో పసుపురంగులో ఉన్న దంతాలు తెల్లగా మారతాయి.అంతేకాదు చిగుళ్ళు,వంతాలు దృఢంగా మారతాయి.

**3.కొబ్బరినూనె:** కొద్దిగా కొబ్బరినూనె తీసుకొని దంతాలకు రాయాలి. పదహైదు నిముషాలు ఆగాక బ్రెష్ చేసుకోవాలి.ఇలా వారంలో కనీసం రెండు,మూడు సార్లుచేసినా చాలు దంతాలు తెల్లగా మారతాయి.

**4.పసుపు:** కొద్దిఆ పసుపు,కొబ్బరినూనె తీసుకొని అందులో రెండు,మూడు చుక్కల నింట్ ఆయిల్ వేయాలి. ఈమిశ్రమాన్ని బాగా కలిపితే పేస్ట్‌గా మారుతుంది. దీంతో బ్రెష్ చేసుకోవాలి.ఇలా చేయడంవల్ల దంతాలు తెల్లగా మారుతాయి. నోటి దుర్వాసన పోతుంది.

**5.అలోవిర:** బ్రెష్ చేసుకున్నాక దంతాలపై అలోవిరా జెల్‌ను రాసి మళ్ళీ బ్రెష్‌తో తోమాలి. అనంతరం కడిగేయాలి. ఇలా చేస్తే పసుపురంగులో ఉన్న దంతాలు తెల్లగా మారతాయి.

**6.లెమన్ వాటర్:** కొద్దిగా నిమ్మరసం తీసుకొని దాంట్లో నీరు కలపాలి. ఆ మిశ్రమంలో ఉప్పు వేసి కలపాలి. తద్వారా వచ్చే నీటిని బ్రెష్ చేశాక నోట్లో వేసుకొని పుక్కిలించాలి. ఇలా వారంలో రెండు,మూడు సార్లు చేస్తే ఫలితం ఉంటుంది.

**7.తులసి ఆకులు:** తులసిఆకులను మెత్తగా నూరి పేస్ట్‌లా చేసి పళ్ళు తోముకోవాలి. ఇలా చేయడంవల్ల దంతాలు తెల్లగా మారడమే కాదు. దృఢంగా కూడా ఉంటాయి. నోటి దుర్వాసన పోతుంది. చిగుళ్ళ సమస్యలు ఉండవు.

**8.టిట్రీ ఆయిల్:** రోజూ బ్రెష్ చేసుకున్న తర్వాత 5చుక్కల టిట్రీ ఆయిల్‌ని కొంత నీటితో వేసుకొని పుక్కిలించాలి. ఇలా ఒక నెలపాటు చేస్తే ఎంతటి పసుపు దంతాలైనా తెల్లగా మారతాయి.నోటి దుర్వాసన పోతుంది.

చదవండి! **సాయిసన్నిధి**

**బాబా ఆత్మీయుల మాసపత్రిక**

వార్షిచందా రూ. 200/-, విడిప్రతి రూ. 15/-

**చిరునామా:-**

సాయిసన్నిధి,5/51,శివాలయం వీధి, మార్కాపురం-523316.
ప్రకాశంజిల్లా,ఆంధ్రప్రదేశ్. సెల్: 9966250595.

**చందాదారులకు విజ్ఞప్తి:**

పోస్టల్‌వారు చందా నెంబరు,
చందా ముగింపు వివరాలు అడ్రసుపై
ప్రింట్‌చేయ కూడదని
తెలిపినందున,మీచందా నెంబరు,ఇతర
వివరాలు తెలుపలేకపోతున్నాం.
-సంపాదకులు.

## తెలంగాణాలో. ....

# విద్యా,ఉద్యోగ సమాచారం

తెలంగాణా విద్యుత్ సంస్థల్లో త్వరలో నోటిఫికేషన్లు
తెలంగాణా రాష్ట్రంలో ప్రభుత్వ విద్యుత్ సంస్థల్లో దాదాపు 3000పోస్టులకు త్వరలో నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. ట్రాన్స్‌కో,జెన్‌కో,నార్తర్న్,పవర్ ఇస్కం కంపెనీ లిమిటెడ్,సెంట్రల్ పవర్ డిస్కం కంపెనీ లిమిటెడ్‌ల్లో,అసిస్టెంట్ ఇంజనీర్లు,సబ్ ఇంజనీర్లు,జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్లు వంటి వివిధ కేటగిరి ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ కానున్నది.
పంచాయితీ సెక్రటరీలు,జె.ఎల్,డి.ఎల్,డైట్ లెక్చరర్స్,డిఎస్సీ,టి.యస్.పిఎస్.సి,గురుకుల జే.ఎల్,డీ.ఎల్ నోటిఫికేషన్లకు కసరత్తు జరుగుతున్నది.
తెలంగాణా పశుసంవర్ధక శాఖలో 101పోస్టులకు నోటిఫికేషన్ విడుదల.
వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు-101.అర్హత: గుర్తింపు పొందిన యూనివర్శిటి నుంచి వెటర్నరీ సైన్స్,యానిమల్ హస్బెండరీలో బ్యాచిలర్ డిగ్రీ లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణత.వయస్సు: 2015 జులై నాటికి 18నుండి 44ఏళ్ళ మధ్య వయసు ఉండాలి.దరకాస్తుకు ఆఖరు తేది: 15-5-2017
జూన్‌లో టి.ఎస్.పీ.ఎస్.సీ ద్వారా డిఎస్సీ 8792 టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్
పి.హెచ్‌సీల్లో 540 పోస్టుల భర్తీకి త్వరలో నోటిఫికేషన్.

## ఆంధ్రప్రదేశ్‌లో. . ... ..

ఏ.పి.పియస్.సి నుండి రాబేయే నోటఫికేషన్లు
1.అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్-15-10-2017 పరీక్ష: 2018 ఫిబ్రవరి 3,4తేదీలలో
2.అసిస్టెంట్ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్-జులై/ఆగష్టులో నోటిఫికేషన్ -పరీక్ష-29-10-2017.
3.డ్రగ్ ఇన్‌స్పెక్టర్,వైద్యఆరోగ్యశాఖ-జులై/ఆగష్టు-22-10-2017.
4.అసిస్టెంట్ హైడ్రోలాజిస్ట్ భూగర్భచనీటిపారుదల శాఖ-జులై/ఆగష్టు-19-10-2017.
5.లెజిస్లేయర్ ఆఫీసర్,శాసనసభ సచివాలయం-జులై/ఆగష్టు-29-10-2017.
6.టౌన్‌ప్లానింగ్ అండ్ బిల్డింగ్ ఓవర్‌సీయర్స్-జులై/ఆగష్టు-12-11-2017న నోటిఫికేషన్-పరీక్ష-17-03-2018.
7.అసిస్టెంట్ ఆర్టిఎకంచర్ డ్రాఫ్టమెన్,సర్వేయర్స్ ఇన్ అండ్ కంట్రీ ప్లానింగ్-జులై/ఆగష్టు-పరీక్ష: 18-11-2017.
8.గ్రూపు-4 సర్వీసెస్-ఆగష్టు/సెప్టెంబరులో నోటిఫికేషన్-(10-12-2017) పరీక్ష-25-4-2018
9.ప్రభుత్వ పాలిటెక్నిక్ అధ్యాపకులు-ఆగష్టు/సెప్టెంబరు-10-11-2017లో పరీక్ష.
10.అసిస్టెంట్ పబ్లిక్ రిలేషన్సు ఆఫీసర్-ఆగష్టు/సెప్టెంబరు-15-12-2017లో పరీక్ష జరుగును.

## కేంద్రప్రభుత్వ ఉద్యోగాలు:-

యస్.యస్.సి -సిజియల్ పరీక్ష-టైర్-1కు పరీక్ష:9-6-2017 నుంచి 2-7-2017 వరకు.
ఎస్ఎస్‌సి -సిజియల్-(10+2)ఎగ్జామ్-టైర్-2-పరీక్ష-4-6-2017.
ఎస్.ఎస్.సి కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్-19-6-2017నుంచి 2-7-2017వరకు.ఎస్.ఎస్.సి ఇన్ ఎస్.ఎస్.సి స్టెనోగ్రాఫర్ పరీక్ష-27-8-2017.
ఎస్ఎస్‌సి కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవెల్ పరీక్ష-5వతేదీ నుంచి 8-9-2017వరకు-

**యు.పి.యస్.సి-**

కంబైన్డ్ మెడికల్ సర్వీసెస్-13-8-2017,
సివిల్ సర్వీసు మెయిన్ ఎగ్జామ్-28-10-2017.
యు.పి.యస్.సి. ఇండియన్ ఫారెస్ట్ సర్వీసెస్- మెయిన్ ఎగ్జామ్-3-12-2017.

రెగ్యులర్ చిన్నారుల పేజి

# శివస్వామి పుణ్యగాధ

**-శ్రీస్కాంధపురాణములోని కథ**



**పూ**ర్వం చిత్రకేతుడనే ధర్మాత్ముడైన మహారాజు ఉండేవాడు. అతడొకనాడు ధర్మజిజ్ఞాసతో మహానుభావుడైన శౌకనమహర్షిని ఇలా ప్రార్ధించాడు.**"స్వామి! నాయందు దయవుంచి సర్వలోక హితావహమైన ధర్మము యొక్క మహాత్మ్యమును తేటపరచి వివరింపుడు"**. చక్రవర్తి యొక్క కుతూహలమునకు సంతోషించి ఆ మహర్షి శివస్వామి పుణ్యగాధను వినిపించినాడు.

**"అవంతీదేశములో శివస్వామి అనే ధర్మస్వాంతుడైన విప్రోత్తముడు ఉండేవాడు.అతడు కౌండిన్య గోత్రోద్భవుడు ధర్మస్వామి కుమారుడు,శివస్వామి మిక్కిలి పితృభక్తి పరాయణుడు.మాతాపితరుల సేవే అన్న భక్తిని నమ్మినవాడు.** ఇలా ఉండగా కొంతకాలానికి ధర్మస్వామి కాలధర్మం చెందినాడు.యధావిధిగా శ్రద్ధతో పితృదేవునికి శ్రాద్ధకర్మలు చేసి సంవత్సరీకముల తరువాత శివస్వామి తీర్ధయాత్రలకు బయలుదేరినాడు. తల్లిదండ్రులు బ్రతికి ఉన్నంతకాలమే కాక చనిపోయిన తరువాత కూడా వారిని మరిచిపోకుండా పూజించుట భారతీయుల సాంప్రదాయము కదా !

హిమాద్రి మందరాచలములోని సర్వతీర్ధములను గంగాది సదులను సేవించుకొని గంగాద్వారములోని నరనారాయణుల ఆశ్రమానికి చేరి అక్కడ తపోనిష్ఠలో ఉన్న ఋషులను సందర్శించుకొన్నాడు. ఇలా ఉత్తరభారతములోని పుణ్యతీర్థాలు సేవించి దక్షిణాది పుణ్యక్షేత్రాలను దర్శించడానికి ఉత్సుకుడై అతి ఘోరమైన వింధ్యాటడవిలోనికి ప్రవేశించినారు.అతిభయంకనమైన సింహాలతో ,పెద్దపులులతో భూత బేతాళ రాక్షసులతో ముళ్ళచెట్లతో కరాళ జాంవలలతో భీకరముగా ఉంది. ఆ కాంతారము. ధీరుడైన శివస్వామి తీర్ధయాత్రలు చేయాలనే దృఢసంకల్పముతో ముందుకు సాగినాడు.ఒకచోట మానవుల ఎముకల గుట్టలు చూచి కలవరపడి వెనుతిరుగుట ఇష్టంలేక ముందుకు పదువసాగినాడు.ఇంతలో భయకారులైన అయిదు ప్రేతాలు శివ
శివస్వామి ముందు నిలిచాయి. శివస్వామి నిశ్చేష్టుడైనాడు.

కొంతసేపటికి తేరుకొని ధీరత్వం తెచ్చుకొని కమండలములోని జలముతో ఆచమనం చేసి శుచి అయ్యి,మనోసంకల్పంతో ఆ పరమేశ్వరుణ్ణి ధ్యానించినాడు. ప్రేతలను **"మీరెవరు? ఈ నిర్జన వనములో ఏమి చేస్తున్నారు?"** అని ప్రశ్నించినాడే.**"మేమెవరమైతేమి? నిన్ను భక్షించుటకు వచ్చినాము"** అన్న సమాధానము విని **"జరామరణ దు:ఖాలను తొలగించే మహేశ్వరుణ్ణి స్మరిస్తున్నాను. ఈ భూతపతి తప్ప నాకు వేరు దిక్కులేదు. ఎవని పాదపద్మములను ఆశ్రయించి మార్కెండేయాది మహర్షులు మృత్యువును జయించినారో అట్టి మృత్యుంజయుని ధ్యానిస్తున్నాను"** అని అన్నాడు శివస్వామి. ఎవరైతే నిజమైన భక్తిశ్రద్ధలతో శైలపాణిని స్మరిస్తారో అట్టివారిని ఆ కాలకాలుడు కాలుని పాశమునుంచి కూడా రక్షిస్తాడు కదా!

శివశర్మ ఉమానాధ ధ్యానం చేశాడో లేదో అగ్ని వలె తేజోమయుడై వెలిగిపోయాడు. ఆ అగ్నితో తమ ముఖములు కాలుతున్నాయా? అనిపించి గడగడ వణుకుతూ ప్రేతలు ఏకకంఠముతో "విప్రోత్తమా! మా అవజ్ఞతను మన్నింపుము,నీవు నిజమైన విప్రుడవు. కావున అగ్నివలె వెలుగుతున్నావు. నీకు హానికలిగించే శక్తి మాకు లేదు. పుణ్యమూర్తివైన నీవు నిజమైన విప్రుడవు. కావున అగ్నివలె వెలుగుతున్నావు.నీకు హానికలిగించు శక్తి మాకు లేదు. పుణ్యమైర్తులైన నీవు ఎవరు? అని ప్రార్ధించినారు. శివస్వామి తన గురించి చెప్పి **"మీరెవరు?ఠ పాపచిత్తముతో నన్ను భక్షించడానికి ఏల వచ్చినారు"? మీ వికృతాకారాలకు కారణఠములేమి?"** అని అడిగినాడు.


**మొదటావాడు:** ఆర్యా! నేను స్థూలదేహుడను. నేను పూర్వజన్మలో విప్రధనమును అపహరించినాను.ఆడువారు పసివారు, వృద్ధులు అన్న విషయం ఆలోచించక వారి ధనాన్ని దొంగిలించినాను. ఆ హెూర పాప ఫలితముగా నాకీ వికృతాకారము వచ్చినది. ఈ స్థూలదేహముతో నరకయాతనలు అనుభవించుచున్నాను.కానీ ఏమి చేయగలను? చేసిన కర్మ చెడని పదార్ధము కదా!

**రెంవవాడు:** స్వామి! నేను పరస్త్రీలనెందరినో కామించినాను. నా ఘోరపాపకర్మ కారణముగా పినమేద్రుడను అయినాను. నా శరీరమంతా ఎల్లప్పుడూ కాలిపోతున్నట్టుగా మండుతూ ఉంటుంది. చేసిన పాపమునకు ఫలితము అనుభవించవలసినదే కదా!

**మూడవవాడు:** ద్విజోత్తమా! నేను గతజన్మలో అసత్యవాదిని. ఎప్పుడూ పరులను నిందించువాడిని,ఆ పాపప్రభావముచే ఇప్పుడు పూతివక్త్రుడిని అయినాను. నా నోరు చీమునెత్తురులతో దుర్గంధభూయిష్టమై ఉంటుంది.నలుక పురుగులు పట్టి ఉంటుంది. అహెూరాత్రాలు నా ముఖము అగ్నిగుండము వలె మండిపోతూ ఉంటుంది. కర్మానుభవము తప్పదు కదా!

మిగతా ప్రక్క పేజీలో . ..

32వ పేజీ తరువాయి. . .



**నాల్గవవాడు:** భూసురేంద్రా! పోయిన జన్మలో నేను పిసినారిని. ఎంతో ధనము ఉండికూడా నా కుటుంబ పోషనార్థమైన ధనవ్యయము చేయలదు. ఎపుడూ స్వాహా స్వరాలు దేవపితృకార్యాలు చేయలేదు. ఎవరికీ ఆంత పెట్టలేదు. నేనూ తినలేదు. దేవ పితృకార్యలు చేయక కుటుంబాన్ని కృశింపచేశాను. కావున ఇప్పుడు కృశశరీరుడైనాను. అనుభవం అనే అగ్నిచే కానీ పాపరాశులు దహించబడవుకదా!

**ఐదవవాడు:** ఓ పుణ్యనిది! ఏమి చెప్పను? నేను గడిచిన జన్మలో నాస్తికుణ్ణి. మర్యాద,కృతజ్ఞత లేకుండే వ్యవహరించేవాడిని. నిత్యము వేదనింద,దేవనింద,పూజ్య సాధుసజ్జన నింద చేసెడివాడిని. నా వాదాలు ఇలా ఉండేవి. ధర్మం,సత్మం,మోక్షం అనేవి కల్పితాలు. బ్రతికినంత కాలం సుఖంగా ఉండాలి. చచ్చిన తర్వాత ఏమౌతుందో ఎవరు చూచారు? ఆత్మ అంటే దేహమే. ఇంద్రియ భోగమే ఆనందము. చచ్చినవాడికి శ్రాద్ధం పెట్టడం అవివేకము. తిలోదకాలు పరలోక గతిని కలిగిస్తాయన్న మాటలు మూఢనమ్మకాలు.

ఏలైన శ్రాద్ధములు ఎక్కడో పరలోకములో ఉన్నవాడికి తృప్తి కలిగిస్తాయని అనడమే నిజమైతే గ్రామాంతరంలో ఉన్నవానికి కూడా తృప్తి కలగాలి. కానీ అట్లు కలుగుటలేదు. ఈ విధముగా హేతువాదం చేసి శాస్త్రాలలో అంతకంటే గొప్ప విషయాలు ఉన్నాయని తెలుసుకోక మిడి మిడి జ్ఞానంతో నేనెంత తెలివైన వాడినని తలచి నన్ను నేనే కాక,నాతోటి వారిని నమ్మించి పాడుచేసినాను.చేసిన దుష్టవాదానికి ఫలితముగా దీర్ఘజిహ్వుడిని అయినాను. ఎవరూ అనుభవించని దుర్భర క్లేశాలను అనుభవించుచున్నాను. నాది స్వయం కృతాపరాధము. చేసిన తప్పుకు నేనే కదా ఫలం అనుభవించాలి.

ప్రేతలు చెప్పిన దారుణ వృత్తాంతాలు విని స్వాభావిక దయార్ద్రుడైన శివస్వామి అయ్యోపాపం! దుష్టకర్ములు పాపాలకి ఫలితము ఈ లోకంలోనే కాక,తర్వాత కూడా అనుభవిస్తాడు. పుణ్యపాప వలయములో చిక్కుకున్న వీరిని ఆ భగవంతుడే కాపాడాలి అని అనుకొని మీ అనుజ్ఞ అయితే వెళతాను.కాదు నన్ను భక్షించాలని ఉంటే నేను అందుకు సిద్ధముగా ఉన్నాను. నా వల్ల మీ ఆకలి తీరుతుందంటే అంతకన్నా కావవలసినదేమి అన్నాడు.అప్పుడు ప్రేతలు మహానుభావా! అగ్ని హోత్రమును భక్షించుట ఎవరితరము. నీవంటి తేజశ్విని మేమేమి చేయము. సుఖముగా వెళ్ళు. నీకు సుఖమగుగాక!

ఎంతో పుణ్యంచేసుకుంటే కానీ సత్సాంగత్యము కలుగదంటారు. మళ్ళీ మీవంటి పుణ్యాత్ముల సాంగత్యభాగ్యము కలుగునంత పుణ్యము మాకడ ఉన్నదో లేదో? కావున ఆపన్నులమైన మేము ఉద్దరింపుమని ప్రార్ధన. అపకారిక సైతం ఉపకారం చేయుట సాధు లక్షణం కాబట్టి మేము చేసిన కీడు తలచక మమ్ము ఈ ఘోరయాతనల నుండి రక్షించు.మాకర్మ ప్రభావము వలన మాకు తర్పణాలు ఇచ్చేవారు లేరు. కావున అతి పవిత్రమైన విరజ తీర్ధములో మాకు తర్పణాలు ఇవ్వు. నీవంటి మహనీయుడు మాకు తర్పణాలు ఇస్తే మాకు తప్పక దురిత నివారణ జరుగుతుంది అని శివస్వామిని కోరినాయి. వెంటనే ప్రయాణమయి సరిగ్గా శివరాత్రి రోజు విరజ క్షేత్రము చేరినాడు. సంకల్ప సహితముగా తీర్ధస్నానం చేసి,యధావిధిగా శివరాత్రి వ్రతం చేసి శివభజనతో జాగరణ చేసి సూర్యోదయంలోని ఆహ్నికాలు తీర్చుకొని విధివిధానముగా తీర్థక్రమము నిర్వహించి,శ్రర్ధతో పితరులకు తర్పణాలు ఇచ్చి పిండప్రధానము చేసినాడు. తర్వాత పంచప్రేతలకు కూడా శ్రాద్ధాదిక్రియలు చేసి,ఆ పాపాత్ములను ఉద్దరించినాడు.


కాబట్టి మానవుడు ఎల్లప్పుడూ ధర్మమార్గములోనే నడవాలి. ధర్మవంతుడైన సజ్జనుడు తను తరించుటయే కాక,శివస్వామి వలె అందరినీ తరింపచేయగలడు అని చిత్రకేతునికి ధర్మబోధచేసినాడు శౌనక మహర్షి.

**పిల్లలూ ఈ కథలోని నీతిని మరొక్కమారు చూద్దాము!-**

**1.** శౌర్యము,పరకాంత వ్యామోహము,అసత్యము.పరనింద,కృపణత్వము,నాస్తికత్వము,వేద దైవనింద,కృతఘ్నత,మహాపాపాలని మనకు ప్రేతల వాక్కుల ద్వారా తెలిసినది. కావున మనమెప్పుడూ ఇట్టి పాపకార్యములను చేయరాదు.

**2.** కృతజ్ఞతాపూర్వకంగా శ్రద్ధతో చేసే శ్రాద్ధాది కార్యముల ఔన్నత్యము మహాత్మ్యము ఈ కథలో తెలిసినవి.ఆర్థులు,దు:ఖితులు పాపాత్ములైనా సరే వారికి తర్పణాలు ఇచ్చి ఉద్దరించిన వానికి అశ్వమేధ యాగములు చేసిన పుణ్యము కంటే అధికము లభించునని శాస్త్రాలు ఘోషిస్తున్నాయి. ఒక మనిషి యొక్క జీవనము కేవలం తనవలనే కాదు. అందుకు పరోక్షముగా సహకరించేవారు దైవము,తల్లితండ్రులు,సాటి మనుష్యులు,పశుపక్ష్యాదులు,జ్ఞానబోధకులైన మహర్షులని భారతీయుల సిద్ధాంతము.బ్రతికి ఉన్నవారినే కాక చనిపోయినవారిని కూడా విధి విధాన పూర్వకముగా కలుసుకొని వారికి కృతజ్ఞతలు తెలుపుకునే భారతీయుల కృతజ్ఞతా వైభవము ఊహాతీతము.

జీవితంలో రెండు విషాదాలు ఉన్నాయి. ఒకటి ఆశించింది దొరక్కపోవడం.రెండోది.ఆశించింది లభించేయడం.



# జూన్ నెల రాశి ఫలాలు

## పంచాంగకర్త : డా॥ శంకరమంచి రామకృష్ణశాస్త్రి (దైవమ్ సౌజన్యంతో)

**మేషం :**



భవిష్యత్తుకు సంబంధించిన విషయాలలో స్పష్టత వస్తుంది. సమాజంలో కీర్తిప్రతిష్టలు సంపాదిస్తారు. అనుకున్న పనులు నెరవేరుతాయి. అవగాహనాలోపం లేకుండా చూచుకోవాలి. ఆరోగ్యం నిలకడగా ఉంటుంది. తోటివారితో సంతోషాన్ని పంచుకుంటారు. ధన,వస్త్రలాభాలు కలవు. ఆలోచించి ఖర్చుపెట్టాలి. కలహసూచన.సూర్యనారాయణమూర్తి ఆరాధన చేయడం వల్ల మంచి జరుగుతుంది.

**వృషభం:**




మిశ్రమకాలం. చేపట్టే పనుల్లో ఆటంకాలు ఎదురవుతాయి. వ్యాపారంలో జాగ్రత్తలు అవసరం. ఆర్థికపరంగా జాగ్రత్తలు తీసుకోవాలి. విదేశీయానం సూచితం. కొందరి ప్రవర్తన ఇబ్బంది అనిపిస్తుంది. చేయని పొరపాటుకు నింద వహించాల్సి వస్తుంది. బంధువులతో జాగ్రత్తగా వ్యవహరించాలి. పద్మావతి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం చేస్తే మంచి జరుగుతుంది.

**మిథునం:**




మీకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా పూర్తిచేస్తారు. మౌనంగా మీపని మీరు చేసుకుపోతే ఇబ్బందులు దరి చేరవు. కుటుంబసభ్యుల సలహాలతో విజయాలు సాధిస్తారు. స్వల్ప ధనలాభం. మనోసంతోషం కలుగుతాయి. శారీరక శ్రమ కలుగుతుంది. ఆరోగ్యంపట్ల శ్రద్ధ అవసరం. వివాదాలకు దూరంగా ఉండాలి. ఈశ్వర సందర్శనం, సాయిబాబా సత్‌చరిత్ర పారాయణం శుభాన్నిస్తాయి.

**కర్కాటకం:**



ఎన్ని ఇబ్బందులు ఎదురయినా పోరాడి విజయం సాధిస్తారు. తోటివారి సహకారం అందుతుంది. ఆర్థికపరంగా అప్పులు కాకుండా చూచుకోవాలి. స్వధర్మం మిమ్ములను కాపాడుతుంది. ఆరోగ్యం బాగుంటుంది. మానసిక ఆనందం కలిగిఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. బంధువుల సహకారం లభిస్తుంది. ప్రతి విషయాన్ని కుటుంబంతో చర్చించి మొదలు పెట్టాలి. లక్ష్మీసహస్రనామం చదివితే మంచి జరుగుతుంది.

**సింహం :**




రెట్టించిన ఉత్సాహంతో పనులను పూర్తిచేస్తారు. దైవబలం రక్షిస్తుంది. ఇంట్లో శుభకార్యాలు జరుగుతాయి. కుటుంబంలో ఆనందం నెలకొంటుంది. సంతోషకరమైన వార్తలు వింటారు. శ్రమతో కూడిన విజయాలను అందుకుంటారు. కీర్తి పెరుగుతుంది. లక్ష్మీకటాక్షం ఉంది. విందు వినోదకార్యక్రమాల్లో పాల్గొంటారు.చెడుసహవాసాలు చేయకండి. విరోధులు తప్పుడ్రోవ పట్టిస్తారు జాగ్రత్త. మానసిక బత్తిడి పెరుగుతుంది. అకాల భోజనంవల్ల అనారోగ్య సమస్యలు ఇబ్బంది పెడతాయి. ఆదిత్యహృదయపారాయణ శ్రేయస్సునిస్తుంది.

**కన్య :**



చేపట్టే పనుల్లో సమర్ధతను పెంచాల్సిన సమయమిది. శ్రమకు తెలివితేటలను జోడించి విజయాలను సాధిస్తారు.ధన లాభం. మనోసంతోషం కలదు.బంధువులతో గొడవలకు పోరాదు. అనవసర ఖర్చులుపెరుగుతాయి. ఒక సంఘటన తర్వాత అయినవారెవరో,కానివారెవరో గుర్తిస్తారు. చెడు సాహవాసాలవల్ల ఇబ్బందులు ఎదురవుతాయి. స్థానచలనం సూచితం.మానసిక చికాకులు పెరగకుండా జాగ్రత్త నడాలి. దత్తాత్రేయస్వామి ఆరాధన శ్రేయస్సునిస్తుంది.

**తుల :**



అప్రమత్తంగా ఉండాల్సిన సమయం.మీ మీ రంగాల్లో సంపూర్ణ ఆత్మబలంతో ముందుకు సాగాలి. పై అధికారులతో నమ్రతగా వ్యవహరించాలి. చక్కటి ఆర్థిక ప్రణాళికలతో శుభం చేకూరుతుంది.చేయని తప్పుకు నింద పడాల్సివస్తుంది. కలహ సూచన. ఒక వార్త మనస్తాపానికి గురి చేస్తుంది. శత్రువుతో జాగ్రత్త. అనవసర ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. నవగ్రహ సందర్శన శుభాన్నిస్తుంది.

**వృశ్చికం:**



వృత్తి ఉద్యోగాల్లో శ్రద్ధతో పనిచేయాలి. వ్యాపారంలో అనుభవజ్ఞుల సలహాలతో శుభఫలితాలున్నాయి. బంధుమిత్రులను కలుస్తారు. ఒక ముఖ్యమైన విషయంమై పై అధికారులను కలుస్తారు. ఫలితం అనుకూలంగా వస్తుంది. ఆర్థిక పరంగా అనుకూలం ఉంటుంది. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. కొందరిప్రవర్తన మీకు ఇబ్బంది కలిగిస్తుంది.సమయం వృథాచేయకండి. ప్రయాణంలో జాగ్రత్త అవసరం. శివారాధన శుభప్రదం.

మిగతా ప్రక్క పేజీలో...

34వ పేజీ తరువాయి. . .

**ధనుస్సు:**



గత మాసం కంటే మెరుగైన ఫలితాలు ఉన్నాయి. ప్రోత్సాహకరమైన వాతావరణం ఉంటుంది. పెద్దల అండదండలు ఉంటాయి. అనుకున్న పనిని తోటివారి సహకారంతో విజయవంతంగా పూర్తిచేస్తారు. ఖర్చులు పెరుగు తాయి. బంధుమిత్రలను కలుస్తారు. ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు. శత్రువులతో జాగ్రత్తగా వ్యవహరించండి. ఆవేశానికి పోకూడదు.ప్రయాణాల్లో అప్రమత్తంగా ఉండాలి. శ్రీకృష్ణ సందర్శన మంచి ఫలితాన్నిస్తుంది.

**మకరం :**



అనుకూలమైన కాలం. మనోధైర్యంతో ముందుకు వెళతారు.మీర పనిచేసే రంగంలో విశేషంగా రాణిస్తారు. వ్యాపారంలో క్రమంగా అభివృద్ధిని సాధిస్తారు. స్థిరాస్థి కొనుగోలు చేస్తారు. మీ బుద్ధి బలంతో కీలక సమస్యలను పరిష్కరిస్తారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. ఆరోగ్యం అన్నివిధాలా సహకరిస్తుంది. ప్రయాణాలు అనుకూలిస్తాయి. సూర్యభగవానుని ఆరాధిస్తే మంచిది.

**కుంభం :**



ఉద్యోగులకు శుభకాలం. ప్రయత్నాలు ఫలిస్తాయి. కుటుంబ సభ్యుల ప్రమేయంతో పనులను పూర్తిచేస్తారు. అందర్నీ కలుపుకోవాలి. కొన్ని సందర్భాలలో సర్దుకుపోయే మనస్తత్వం గొప్ప ఫలితాలను తెచ్చి పెడుతుంది. మొహమాటంతో ఇబ్బందులు ఎదురవుతాయి.అప్పులవల్ల మనశ్శాంతి తగ్గుతుంది.వాదోపవాదాలు చేయరాదు. గురుధ్యాన శ్లోకం చదవాలి. దత్తాత్రేయ సందర్శనం శుభాన్నిస్తుంది.

**మీనం :**



అదృష్టం,గౌరవం లభిస్తాయి. కాలాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా సత్‌ఫలితాలను పొందుతారు. గతంలో పూర్తికాని పనులు తిరిగి మొదలవుతాయి. కుటుంబ వృద్ధి ఉంటుంది. ఆరోగ్యపరంగా సమస్యలు ఉండవు. అధికార పరిధి పెరుగుతుంది. ఆనందోత్సాహాలతో ముందుకు వెళతారు. ఖర్చులు అదుపు తప్పే సూచన.అనవసర ప్రయాణాలవల్ల సమయం వృధాకాకుండా జాగ్రత్త పడాలి. సుబ్రహ్మణ్యస్వామి ఆరాధన శుభప్రదం.


### యజ్ఞోపవీతం వారి వివాహబంధం-4

వెయ్యిమందికి పైగా వధువుల జాబితా వుంటుంది. అన్ని శాఖల వారికి,అన్ని వయస్సుగల వారికి ఉపయోగపడుతుంది. **కొద్ది కాపీలే ఉన్నాయి.**

వెల రూ.300/-,కావలసిన వారు సంప్రదించగలరు-

*యజ్ఞోపవీతం: సెల్: 9966250595/ 9440458966/9912417906.*


## జ్యోతిర్మార్గదర్శిని కూపన్

పేరు..........................................................................

పుట్టిన తేది...................................

పుట్టిన సమయం.............................ఉదయం/రాత్రి

పుట్టిన స్థలం...................... (దగ్గరిపట్టణంపేరు)............

వృత్తి..............................

ఫోన్/సెల్ నెం..................................................

మీప్రశ్న(సమస్యక్లుప్తంగా,ఒక్కటివ్రాయాలి)..............................

..........................................................................

..........................................................................

<u>గమనిక:</u>

కూపన్ యజ్ఞోపవీతం చిరునామాకు పంపండి. పంపిన వారి సంతకము


## ఇంటర్‌నెట్‌లో
## మీ అబ్బాయి/అమ్మాయి వివరాలు

యజ్ఞోపవీతం ఇన్‌నెట్‌లో "యజ్ఞోపవీతంవివాహబంధం"లో మీ అబ్బాయి/అమ్మాయి ఫోటోతో వివరాలు ఉంచడమేగాక,3నెలల పాటు యజ్ఞోపవీతం పత్రికలో ఫోటోతో ఉచితంగా ప్రచురిస్తూ,3నెలలు పత్రికను ఉచితంగా మీకు పంపబడుతుంది.

కేవలం **రూ.1050/-** మాత్రమే.

**వివరాలకు:**

సెల్:9966250595

## యజ్ఞోపవీతం వివాహబంధం

**వరుడు కావలెను:-** **1.**ఆరువేల నియోగి,వాకిచెర్ల కాంతిసుధ **(డైవర్సీ),**8-12-1980, ఆత్రేయస, మూలా నక్షత్రం-2వపాదం,డిప్లొమా (ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యునికేషన్స్),5",తెలుపు,టాటా ఇన్సూరెన్సు నెలకు రూ.9,500/-, **కా.వి:** మంచి ఉద్యోగం,నెలకు.రూ.50వేలు పైబడి ఉండాలి, వైదీకి/నందవైదీకులైనా ఫర్వాలేదు.**కాంటాక్టు:**వి.వెంకట సుబ్బయ్య,అడ్వకేట్, న్యూ బద్వేల్ రోడ్డు,గిద్దలూరు,ప్రకాశంజిల్లా,సెల్: 9989372426.(3-2)

**2.**ఆరువేల నియోగులు,కౌండిన్యస,రావుల బిందు,20-8-91,రాత్రి.11.05లకు,ఖమ్మం, మూల-4వ పాదం,ఎరుపు, 5.4",బి.టెక్,**కా.వి:** ప్రభుత్వ ఉద్యోగం,**కాంటాక్టు:** ఆర్.ముకుందరావు,ఇం.నెం.3-4-15, హరిప్రసాదనగర్, పేరాల, ప్రకాశంజిల్లా,సెల్: 9989528844.

**3.**ఆరువేల నియోగులు,ఆదిపూడి భార్గవి,శాండిల్యస,16-2-93,గం॥9.45,బాపట్ల,మూల-4వ పాదం,5.2",బి.ఏ.ప్రైవేట్ స్కూలు టీచర్,నెలకు రూ.7వేలు,**కా.వి:** ప్రభుత్వ ఉద్యోగం,మాశాఖవారే కావలెను. **కాంటాక్టు:** ఏ.హరినారాయణ,సన్ఆఫ్ రామసుబ్బారావు,పోస్టుమాన్,కాటకమ్మవారి వీధి,చీరాల,ప్రకాశంజిల్లా,సెల్:9951929126.

**4.**వైదీకి,తెలగాణ్యులు,శెనగల రాధానాగప్రవీణ,7-5-90,తెల్లా॥ 3.38, చిలుకలూరిపేట,హస్తా-3వ పాదం,చామన ఛాయ,5.3",బి.కామ్.ఐ.సి.డబ్ల్యు.ఏ.,సి.ఏ.సీనియర్ ఫైనాన్షియల్ ఆనలిస్టు,సం॥కి 9లక్షలు,**కా.వి:** సి.ఏ.,/ మంచి ప్రభుత్వ ఉద్యోగం,**కాంటాక్టు:** యస్.వి.సుబ్బారావు,వాణికిరణ్ టవర్స్,6వ ఫ్లోరు,ప్లాట్ నెం.ఏ1,గాంధీనగర్,ముంగమూరు రోడ్, 6వ లైన్,ఒంగోలు,సెల్: 9490742611.9030861772.

**5.**వైదికి,తెలగాణ్యులు,జొన్నాభట్ల శ్రీలక్ష్మి,కాశ్యపస,14-4-94,రాత్రి.8గంటలకు,గుంటూరు,తెలుపు.5.5",బి.టెక్,సాఫ్టువేర్ ఇంజనీర్,నెలకు రూ.50వేలు,**కా.వి:** వైదీకి,తెలగాణ్యులే కావలెను. **కాంటాక్టు:** రామకంతశాస్త్రి,కేరాఫ్ సుబ్బరత్నం ,ఇంనెం.29-939,తల్లిపిల్లల వైద్యశాల వెనుక,3వ లైన్,కొత్తపేట,వినుకొండ,గుంటూరుజిల్లా,సెల్: 9000025578.

## వధువు కావలెను

**1.ప్రథమశాఖ,**వేలూరు వేంకట ఫణికృష్ణ,10-4-1981,కౌండిన్యస,ఆరుద్ర-4వ పాదం,బి.యస్.సి. యం.బి.ఏ., 5.10",సాఫ్టువేర్ ఇంజనీర్,యల్ అండ్ టి ఇన్ఫోటెక్,బెంగళూరు,నెలకు రూ.65వేలు,**కా.వి:** ఏదైనా డిగ్రీ,యం.బి.ఏ/ యం.సి.ఏ/యం.యస్.సి,చదవిన అమ్మాయి,శాఖపట్టింపులేదు,**కాంటాక్టు:** వి.వి.మధుసూధన్ (టీచర్),ఆక్స్ఫర్డ్ స్కూలు ప్రక్కన, ఇ.నెం.9-231(3), నీలకంఠం వారి వీధి, కనిగిరి-523230, ప్రకాశంజిల్లా, సెల్:986651 4532, 9014741177.(6-4)

**2.వైదీకి,తెలగాణ్యులు,**కందర్ప శ్రీధర్,8-11-1975,హరితస,పూర్వాషాడ-2వ పాదం,బి.యల్.,5.5",లాయర్గా ప్రాక్టీసు,**కా.వి:** పది చదివినా గృహిణిగా ఉంటేచాలు,సంతానం లేని ద్వితీయ వివాహం చేసుకొనే అమ్మాయి అయినా ఫర్వాలేదు.**కాంటాక్టు:** కె.సూర్యభాస్కర్,17-31-8,టీచర్స్ కాలని,లలితానగర్, రాజమండ్రి,సెల్: 7382287199.(6-3)

**బ్రాహ్మణుడిగా జన్మించినందుకు గర్వపడు !**
**బ్రాహ్మణునిగా మనం ఆచరించాల్సిన**
**సంప్రదాయాలను ఆచరించు !**
**ఆదర్శవంతునిగా ప్రవర్తించు ! .**
**ఇదే మన పూర్వీకులు ఇచ్చిన ఆస్థి !!**

### చందాదారులకు గమనిక:-

మీకు "యజ్ఞోపవీతం"పత్రిక ప్రతినెలా **20**వ తేదీలోగా అందకపోతే దయచేసి ఫోన్లు చేయకుండా,మీ అడ్రసు తెలుపుతూ.మీకు ఏ నెల పత్రిక రాలేదో తెలియజేసి మాసెల్: **9966250595**కు యస్.యం.యస్ పంపండి.మేము తిరిగి **30**వతేదీలోగా పత్రిక మరోకాపి పంపుతాం లేదా కొత్త సంచికతోపాటు మీకు అందలేదన్న ఆ పత్రికను కలిపి పంపుతాం. *పుస్తకం అందనివారు దయచేసి ఫోన్లు చేయక, యస్.యం.స మాత్రమే పంపండి.*
ఈ విషయం చందాదారులు గమనించ ప్రార్థన. -సంపాదకులు



# కల్యాణవాణి, గుంటూరు

5-1-32,1/3 బ్రాడీపేట,గుంటూరు-522002.
ఫోన్: 0863-2325619.



## వరులు:

**1.**వైదీకి,వెలనాడు,సాధువెంకట సత్యసాయి ప్రకాష్,హరితస, 17-6-88 , సాయంత్ర:4.15, తిరువూరు, పుష్యమి-2పా, తెలుపు, 6", యం.యస్.సి. బయోటెక్నాలజి,ఆస్ట్రేలియాలో ఇండియన్ బ్యాంకులో ఉద్యోగం,నెలకు రూ.2లక్షలు,కా.వి: 5.4",2-4సం॥ల తేడా,డిగ్రీ చదివి ఉండవలెను.మాశాఖవారే కావలెను.కాంటాక్టు: యస్.శ్రీరామచంద్రమూర్తి, జి.యల్.నిర్మలా అపార్టుమెంటు, మొగల్రాజుపురం,విజయవాడ,కృష్ణాజిల్లా, సెల్:0866 -2490142.

**2.**ఆరువేలనియోగులు,యస్.వి.వి.బి.ప్రసన్నకుమార్,శాండిల్య,21-8-84, మధ్యా.1.20లకు,కొత్తగూడెం,రోహిణి-3వ,ఎరుపు,5.8, యం.బి.ఏ, ఫెర్టిలైజర్ వ్యాపారం,వార్షికంగా రూ.5లక్షలు,**కా.వి.**ఏదైనా ఉద్యోగం ఫరవాలేదు. ఆరువేల నియోగులు మాత్రమే.**కాంటాక్టు:** యస్.వి.రామారావు, ఈతముక్కల,కొత్తపట్నం,ఫోన్: 9010066849.

**3.**వైష్ణవులు,(వైఖానసులు) భరద్వాజస,అయోధ్యవెంకట నాగ అయ్యప్ప రాఘవేంద్ర,28-3-91,ఉద॥.22లకు,చీరాల,పుబ్బా,5.5",ఎరుపు,10వ తరగతి,అర్చకత్వం,నెలకు జీతం రూ.16వేలు (ప్రభుత్వ ఉద్యోగం) **కా.వి:** గృహిణి,అన్నిశాఖలు,ఉపశాఖలు ఆమోదమే.**కాంటాక్టు:** ఏ.రాజ్యలక్ష్మి,డోరు నెం.71-5-511,కిదంబీ తిరుమలాచార్యులు,కాలనీ మొదటిది,సంగాడిగుంట,గుంటూరు-1,సెల్:9985432873,903215086.

**4.**తెలగాణ్యులు,గోలి మల్లికార్జునశాస్త్రి,కాశ్యపస,04-3-83,ఉద॥ 9.05, గుంటూరు,విశాఖ -3వ పాదం,ఎరుపు,5.8",బి.యస్.సి.మల్టీమీడియా, ఫిలిం ఎడిటర్,జీతం నెలకు రూ.50వేలు,**కా.వి:** అన్ని శాఖలు ఆమోదమే. **కాంటాక్టు:** జి.మల్లికార్జునశాస్త్రి,ఇం.నెం.16-25-11,నియర్ సిటీ పబ్లిక్ స్కూలు,ఓల్డు గుంటూరు,గుంటూరు,సెల్:9642399099.

**5.**ఆరువేల నియోగులు,తాడేపల్లి శరణ్ నాగదీప్,శ్రీవత్సస,11-10-89 సాయం॥ 3.54లకు,గుంటూరు,శతభిష-1వపాదం,బి.యస్.సి.సాఫ్టువేర్ వార్షికంగా రూ.5.50లక్షలు.**కా.వి:** డిగ్రీ చాలు,ఫెయిర్‌గా ఉంటే చాలు,సాంప్రదాయంగా ఉండాలి,అన్ని శాఖలు ఆమోదమే.**కాంటాక్టు:** టి.విజయకృష్ణ కేరాఫ్ కె.సత్యమేశ్వరరావు,ఇం.నెం.5-21-137,2/13 బ్రాడీపేట,గుంటూరు,సెల్: 8985299411.8885278088.

**6.**ఆరువేల నియోగులు,దుగ్గరాజు ఫణికుమార్,భారద్వాజస,31-12-86, సాయం॥ 5.30లకు,గుంటూరు,పూర్వాషాడ-3వ పాదం,5.7",యం.టెక్ సాఫ్టువేర్ ఇంజనీర్,ఇన్ఫోటెక్,బెంగళూరు,నెలకు రూ.85వేలు,**కా.వి:** బి.టెక్/యం.టెక్/యం.సిఏ/యం.బి.ఏ,అన్నిశాఖలు ఆమోదమే,**కాంటాక్టు:** డి.మత్తుపల్లిరావు,కేశన్‌పల్లి పోస్టు,దాచేపల్లి మండలం,గుంటూరు జిల్లా -522414,సెల్:9440613982.

## వధువులు:

**1.**ఆరువేల నియోగులు,అక్కిరాజు సుష్మ,శాలంకాయనస, 6-6-92,ఉద॥ 5.27లకు,గుంటూరు,ఆశ్లేష-3వ పాదం,తెలుపు,5.3",బి.యస్.సి,యం.సి.ఏ,ప్రిపేర్ కాంపిటీటివ్ ఎగ్జామ్స్,**కా.వి:** సాఫ్టువేర్/బ్యాంకు/ప్రభుత్వ ఉద్యోగం,అన్ని శాఖలు ఆమోదమే.**కాంటాక్టు:** ఏ.శ్రీధర్, 5-10-14,ఫ్లాట్ నెం.5,సత్య అపార్టుమెంట్,2/9,బ్రాడీపేట,గుంటూరు,సెల్: 9866042932,9492692849

**2.**ఆరువేల నియోగులు,భీమరాజు సాయి శ్రీలక్ష్మీ రమ్యరేఖ,కౌండిణ్యస,10-12-92,సాయం॥ 6.15లకు,హనుమాన్ జంక్షన్,మృగశిర-3వ పాదం,తెలుపు,5.4",బి.టెక్, **కా.వి:** సాఫ్టువేర్,మా శాఖవారే కావలెను,**కాంటాక్టు:** బి.వెంకటేశ్వర శర్మ,ఫ్లాట్‌నెం.102,శ్రీపాదం అపార్టుమెంటు ఇంనెం.13,అలకాపురి కాలని,నియర్ యస్.బి.హెచ్, హైదరాబాద్,సెల్:9866064693.

**3.**వైదికి,తెలగాణ్యులు,అవ్వారి వెంకట శారద,భారద్వాజస 7-2-93,ఉద॥4.లకు,ఆశ్లేష-3వ పాదం,తెలుపు,5.3" యం.యస్.సి.లెక్చరర్ మ్యాథ్స్,**కా.వి:** ఏ.వి.శాస్త్రి, శ్రీశారదా పరమేశ్వరి,ఇం.నెం.25-18--90/బి,మెయిన్‌రోడ్,సంపత్‌నగర్,గుంటూరు-4,సెల్:9963234568.

**4.**ఆరువేల నియోగులు,మార్టూరు ఫణి అనూష,శవనకస, 19-6-91,మధ్యా॥ 12లకు,ఒంగోలు,ఉత్తర 3వ పాదం, ఫెయిర్,5.2",**కా.వి:** 2-3సం॥ల వయసు తేడా,ప్రభుత్వ ఉద్యోగం,ప్రవేట్ కంపెని,**కాంటాక్టు:** యం.వి.యస్. నాగేశ్వర రావు,ఇం.నెం.36-071-341,నియర్ వి.ఐ.పి.రోడ్,ఒంగోలు,సెల్: 9848437873.

**5.**వైదికి,తెలగాణ్యులు,దీపాల వెంకటనాగ శ్రీవిద్యాపావని, ద్వితీయ వివాహం,కాశ్యపస,20-12-89,ఉద॥ 10.30 లకుచతెనాలి, ఉత్తర 3వ పాదం, చామనఛాయ,5.6", బి.యస్.సి,కంప్యూటర్స్,**కా.వి:** ఏ ఉద్యోగమైనా ఫర్వాలేదు.ఏశాఖయైనా ఫర్వాలేదు. ఒక కుమార్తె ఉంది. ఆపిల్లను మా తల్లితండ్రులు చూసుకుంటారు.**కాంటాక్టు:** వి.సుబ్రహ్మణ్యం, ఇం.నెం.7-564/1,నియర్ యం.ఆర్.ఓ. ఆఫీసు, గుంటూరు జిల్లా,సెల్: 9966159512.9703239442.

# వివాహ పరిచయ వేదికల వారికి శుభవార్త!

**మీ**కు సంబంధించిన వివాహ పరిచయవేదికల గురించి అంటే వేదిక ఎపుడు ఎక్కడ నిర్వహిస్తున్న విషయం ముందుగా మాకు లెట్‌ప్యాడ్ మీద వ్రాసి లేదా కరపత్రం పంపితే "యజ్ఞోపవీతం" మాసపత్రికలో ఉచితంగా ప్రచురిస్తాం. దీనివల్ల మీ వేదికకు ఎక్కువ సంఖ్యలో వధూవరులు హాజరు కావడానికి అవకాశం ఉంటుంది. పరిచయవేదిక అయిపోయిన తర్వాత మళ్ళీ మాకు న్యూస్ వ్రాసి ఒక ఫోటో(వేదికకు వచ్చిన వి.ఐ.పి మాట్లాడుతున్న ఫోటో) పంపితే ఆ విషయం కూడా ప్రచురిస్తాం. మీరు ప్రచురించిన వివాహ సమాచారం (మీవద్ద రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారి వివరాలగల సమాచారం) పంపితే మీ చిరునామాతో మేము ప్రచురిస్తాం. ఇందులో ఏ ప్రతిఫలాపేక్ష లేకుండా మేము సహాయం చేయగలం. ఎందుకంటే చాలామంది పెళ్ళి కావలసిన వరులు ఉన్నారు. మన పత్రిక ద్వారా మీసహకాంతో వారు ఒక ఇంటి వారు అవుతారు. కనుక తమరు ఆ సమాచారం పంపగలరు. మీరు **"యజ్ఞోపవీతం"**కు చేయగల సహాయం డైరెక్టుగా ఏమిటంటే – మీరు **"యజ్ఞపవీతం"** పత్రిక చందాదారుని చేరివుంటే సరి. అలా చందాదారునిగా చేరకపోతే వెంటనే కేవలం వార్షికచందా రూ.200/– చెల్లించి చందాదారునిగా చేరగలరు. మీకు మరో విషయం..అది ఏమిటంటే... మీరు **"యజ్ఞోపవీతం"** చందాదారులుగా చేర్పగలిగితే మీకు ఒక్కో చందాకు రూ.20/– కమీషన్ లభిస్తుంది. మరో విషయం–మీరు **"యజ్ఞోపవీతం–వివాహబంధం"** శీర్షికన ప్రచురించబడటానికి రూ.100/–నెలకు.(ఫోటో లేకుండా) ఫోటోతో అయితే నెలకు రూ.200/– దీనిలో మీకు 10శాతం కమీషన్ వస్తుంది ఇక త్వరపడండి! వివరాలకు: 9966250595ను సంప్రదించవచ్చు.

**గమనిక:** ఈ పేజీలో ఒకనెల ప్రచురించడానికి వధూ/వరులు రూ.100/–,ఫోటోతో రూ.200/– పంపిన ప్రచురించ గలం.3నెలలు రెగ్యులర్‌గా ప్రచురించుటకురూ.250/–,ఫోటోతో ప్రచురణకు–రూ.500/–చెల్లించవచ్చు . –సం॥

**ఈకూపన్ పంపుతూ మీ అబ్బాయి లేదా అమ్మాయి వివరాలు మాత్రమే ప్రచురించుటకు రూ.100/- (నెలకు) ఫోటోతో అయితే రూ.200/- పంపితే ప్రచురిస్తాము.వరుసగా 6నెలలకు రూ.500/-, ఫోటోతో 6నెలలకు రూ.1000/- చెల్లించాలి.**

ఇంటిపేరుతోసహాపూర్తిపేరు:..............................................................................................

పుట్టిన తేది:..........................

నెల:..............................సంవత్సరం:..................................

శాఖ.................................. గోత్రం:..............................

నక్షత్రం:..................................

చదువు:........................................

ఎత్తు:..................................రంగు:...........................

ఉద్యోగ వివరాలు:........................................................జీతం వివరాలు (నెలకు)రూ..................

కావలసిన వధువు/వరునికి ఉండాల్సిన లక్షణాలు:.........................................................................

.........................................................................................................................

పూర్తి చిరునామా::–.....................................................................................................

.........................................................................................................................

ఫోన్:..............................సెల్:..................................

సంబంధిత వ్యక్తి సంతకం

Edited,Printed,Published & Owned by Oruganti Mallik,5/51,Sivalayam Street, Markapur- 523316,Prakasam Dt,A.P.Cell:9966250595,
Printed at Sri Saisannidhi Offset,5/51,Sivalayam Street, Markapur- 523316,Ph:08596-222325,Editor:Oruganti Mallik

# పాఠకులకు అద్భుత అవకాశం!

## సాయి సన్నిధి

బాబా భక్తుల ఆత్మీయ మాస పత్రిక

5 మంది చందా దారులను చేర్పిన వారికి ఒకరికి వార్షిక చందా ఉచితంగా ఇవ్వబడును.
వార్షిక చందా రూ. 200/-
వివరములకు : సాయిసన్నిధి, 5/52, శివాలయం వీధి, మార్కాపురం,
ప్రకాశం జిల్లా, సెల్ : 9966250595
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆన్‌లైన్ అకౌంట్ నెం. 30760713875 ఇంటర్ నెట్ బ్యాంకింగ్
వారి కొరకు IFS Code : SBIN0012918,
సిండికేట్ బ్యాంక్ అకౌంట్ నెం. 36672200102293 సాయిసన్నిధి లో చేయవచ్చు.

# మీకు సంపూర్ణ జాతకం కావాలా ?

అయితే దీని కొరకు రూ. **400/-** మీరు యం. ఓ. పంపుతూ మీ పూర్తిపేరు, పుట్టిన తేది, పుట్టిన సమయం (ఉదయం / రాత్రి) పుట్టిన పేరు (ఏ జిల్లాలో, ఏ గ్రామంలో) తెలిపిన వారంలోగా మీకు సంపూర్ణ జాతకం కొరియర్‌లో అందుతుంది.

వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా,
సెల్ : 99662 50595 , 94404 58966

# యజుర్వేద సంధ్యా వందన వి.సి.డి. లు లభించును.



\+



= 150/-

సంధ్యావందనం ఎలా చేయాలి ? ఉచ్ఛరణ, ముద్రలు, ఆచరణ పద్ధతులు మీకు వీడియోగా చూపిస్తూ సంధ్యావందనం (యజుర్వేదం) ఆచరించబడింది. వెల రూ. 130/- ఈ వి.సి.డి. తోపాటు సంధ్యావందన పుస్తకం కూడా యివ్వబడును. ఇతర రాష్ట్రాలవారు, రిజిష్టర్ పోస్ట్‌లో కోరువారు రూ. 150/- లు చెల్లించవలెను.

వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966

Licenced to Post Without Prepayment No. PMGK/RNP/Yagnopaveetham-2016-2018 Despatch Date : every Month 4th
June 2017 YAGNOPAVEETAM R.N.I. No. : APTEL 20595/2007, Postal Licence No. L/RNP/YV/NDL-2/1-1-2017 to 31-12-2019

Website : www.tripuranthakambrahmanasatram.com
E-Mail : abnas.tripuranthakam@gmail.com
Cell : 9966250595
9912417906





# అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం

రి.నెం. 49/11

## శ్రీ బాలత్రిపుర సుందరీదేవి దేవస్థానం దగ్గర,
## త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.

అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం : 5/51, శివాలయం వీధి, మార్కాపురం, ప్రకాశం జిల్లా.

శ్లో॥ వారణాశ్యామ్ ఏకలక్షంతు । గయాయాం ద్విలక్షకం ॥ ప్రయాగే సప్త లక్షంతు ।
గోసమేతంతు శ్రీ గిరౌ ॥ పశ్చిమోత్తం పూర్వంచ । దక్షిణ ద్వారమేవచ ॥

భావం : కాశిలో లక్ష మందికి, గయలో 2 లక్షల మందికి, ప్రయాగలో 7 లక్షల మందికి భోజనం పెట్టిన ఎంత పుణ్యమో, శ్రీశైల ప్రాగ్ద్వారమగు ఈ త్రిపురాంతక క్షేత్రమునందు ' ఒక ముద్ద ' పెట్టినను అంతటి పుణ్యం లభించును.

మీ పెళ్లి రోజు, పుట్టిన రోజు లేదా మీ పితరుల జ్ఞాపకార్థం మీరు కోరిన తిథి లేదా తేదిన
**శాశ్వత అన్నదానము** ఒక రోజు అన్నదానం జరుగుటకు రూ. 2,116/- లు.



**మన సత్రంలో గోశాల వున్నది.**
**గోశాలకు విరాళము ఇవ్వదలచినవారు**
ఒక నెల పశు గ్రాసమునకు : రూ. 5,116/- లు.
గో పూజకు : రూ. 216/- లు. చెల్లించవలయును.

మన సత్రములోని కళ్యాణ సదన్‌లో కార్యక్రమాలు నిర్వహించుటకు కేవలం రూ. 2,116/-లు చెల్లించి ఒక్కరోజు కార్యక్రమాలు నిర్వహించవచ్చు. ఈ కళ్యాణ మండపంలో ఒక ఏ.సి. రూము, ఒక నాన్ ఏ.సి. రూము కూడా కళ్యాణ మండపం తీసుకున్న వారికి ఉచితంగా ఇవ్వబడుతుంది. (కరెంటు చార్జీలు + క్లీనింగ్ చార్జీలు అదనం)

**అపర కర్మ కార్యక్రమాలు :** తద్దినం / ఏడాది కార్యక్రమములు ఈ సత్రంలో నిర్వహించుకునే వసతి కలదు. ముందుగా మాకు తెలిపిన ఆ తేదీల యందు రిజర్వేషన్ చేసి అన్ని వసతులు కల్పించబడును.

అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం **SBI Markapur Online SB A/c. No. 32192389779 / IFS Code SBIN0012918** లో జమచేసి మాకు తెలిపిన మీకు రిజిష్టర్ పోస్ట్‌లో శాశ్వత అన్నదాన బాండును, రశీదును పంపబడును. SBI Online Tripuranthakam Current A/c No. 34626606882, IFS Code SBIN0003728 కు నేరుగా జమ చేయవచ్చు.

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ : 5/51, శివాలయం వద్ద, మార్కాపురం-523 316. ప్రకాశం జిల్లా. సెల్ :9966250595, 9912417906

ఇట్లు : **అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం, త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.**

Edited, Printed, Published & Owned by Oruganti Mallik, 5/51, Sivalayam Street, Markapur-523316, Prakasam Dt., Cell : 9440458966
Printed at Sai sannidhi offset, 5/51, Sivalayam Street, Markapur. Ph 08596-222325. Editor : ORUGANTI MALLIK

Cover Page Designed & Printed at : Sri Gopikrishna Offset, Markapur